

'ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి శాశ్వత వనరులతో రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలన్నదే నా స్వప్నం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00

సంపుటి: 16 | సంచిక: 294

ఆదివారం 14-1-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సాక్షి
ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం
14-1-2024



పండగ వైరల్

ఇంటింటా ముగ్గుల పాఠశాల



ఒకప్పుడంటే ముగ్గులు వేయడం అనే కళను అమ్మ నుంచో నానమ్మ, అమ్మమ్మ, ఇరుగింటి, పొరిగింటి అత్తయ్యల నుంచో నేర్చుకునేవారు అమ్మాయిలు. ఇప్పుడు వారికి ఆ అవసరం లేదు. ఇంటర్‌నెట్టేవారికి పాఠశాల. సంక్రాంతి రోజుల్లో ముగ్గుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని యూట్యూబ్‌లో ఆన్‌లైన్ ముగ్గుల ట్యుటోరియల్స్ హల్‌చల్ చేస్తున్నాయి. 'బ్యూటీఫుల్ ఫ్రీ హ్యాండ్ స్క్వేర్ రంగోలి డిజైన్ ట్యుటోరియల్' 'సింపుల్ రంగోలి డిజైన్ 9 డాట్స్ చుక్కల ముగ్గులు' 'స్టెప్ బై స్టెప్ రంగోలి ట్యుటోరియల్ ఫర్ బిగినర్స్ విత్ 5 డాట్స్' 'క్రియేటివిటీ 3 x 3 డాట్స్ ముగ్గులు'... మొదలైనవి వాటిలో కొన్ని. ఇక ఇన్‌స్టాగ్రామ్‌లో 'మై రంగోలి వరల్డ్' పేరుతో వీడియోలు కనిపిస్తున్నాయి.




శాంతి సర్వా
సరూర్ నగర్
హైదరాబాద్



24 చుక్కలు, 6 వరుసలు
ఇటు అటు వదిలి 2 వరకు
(రథం ఆకారంలో పెట్టుకోవాలి)

పందెం కోడి రెండున్నర లక్షలు



'ఎత్తర కోడి తిప్పర మీసం' అని సంక్రాంతి వస్తే బరిలోకి దిగుతారు పందెం రాయుళ్లు. తూ.గో, ప.గో జిల్లాల్లో సంక్రాంతికి కోళ్ల పందేలు జరపడం ఆనవాయితీ. అయితే పోటీలో గెలిచేందుకు కోళ్లను సాకే తీరు అంతే వినూత్నం. ఈ సంవత్సరం సంక్రాంతి పుంజు ఒక్కోటి రెండున్నర లక్షలు పలుకుతోంది. పందెం కోళ్ల కబుర్లకోసం నెటిజన్లు చెవి కోసుకుంటున్నారు కూడా.

మగకోళ్లు మాత్రమే ఎందుకు కొట్టుకుంటాయి? ఆడకోళ్లు సమర్థమైన కోడి పుంజునే ఎంచుకుంటాయి కాబట్టి. ఇతర మగకోళ్లను తరిమికొట్టి ఆడకోళ్లకు చేరువ కావాలి కాబట్టి. ఆడకోళ్లను, వాటి గుడ్లను రక్షించడానికి శక్తి కావాలి కాబట్టి. క్రీస్తు పూర్వం నుంచే కోడి పందాలు ప్రపంచదేశాల్లో ఉన్నాయి. మన దేశంలో కూడా ఉన్నాయి. కుమారస్వామి పతాకంపై కూడా కోడిపుంజు ఉంటుంది.

కోడి పుంజులకు వాటి ఈకల రంగును బట్టి, జాతిని బట్టి రకరకాల పేర్లు ఉంటాయి. కాకి, డేగ, నెమలి, పింగళి, పూల, మైల, కొజు, సేతు, కాకి, సేవల, నల్లబోర, ఎర్ర పొడ... ఇలా. కోడి పందేల పండితులు, పెంచే ఆసాములు దూరం నుంచి చూసి కూడా ఏ పుంజు ఏ జాతికి చెందిందో చెప్పేయగలరు. పందేల వేళ దేని మీద దేన్ని వదలాలో ఒక లెక్క ఉంటుంది. కోడి పుంజుల పంచాంగం, జాతకాలు ఉంటాయంటే నమ్ముతారా మీరు? ఉన్నాయి. కుక్కుట శాస్త్రమే ఉంది. పల్నాటి యుద్ధం కోడి పందేల ఆనవాయితీని మరవనీకుండా చేస్తూనే ఉంది.

కోడి పందేల కోసం సంవత్సరం మొత్తం ఎదురు చూసే వారు... కోడి పందేల సమయంలోనే సంవత్సరానికి సరిపడా ఆదాయం గడించేవారు గోదావరి జిల్లాల్లో ఉన్నారు. పందెం కోళ్లను పెంచి అమ్ముతారు. ప్రస్తుతం ఒక్కో కోడి రెండున్నర లక్షల ధర పలుకుతోంది. ఇవి బాగా పోరాడటానికి గతంలో ఏం చేసేవారోగాని ఇప్పుడు వయాగ్రా, శిలాజిత్ వంటివి కూడా పెడుతున్నారని తాజా వార్తలు. లోకల్ బ్రీడ్స్‌లో మోసాలు ఉంటాయని థాయ్‌లాండ్, ఫిలిప్పైన్స్ నుంచి కూడా పుంజులను తెప్పించుకుంటున్నారు. అయితే అదంత సులువు కాదు.

కోడి పందేలకు తర్ఫీదు ఇచ్చే గురువులు వేరే ఉంటారు. వీరు అక్టోబర్ నుంచి పుంజులకు శిక్షణ మొదలెట్టి జనవరికి పూర్తి చేస్తారు. వీటికి తినిపించే తిండి అమోఘం కాబట్టి వీటి రుచి అమోఘమని ఓడిన వాటిని ఎగరేసుకుపోయేవారూ ఉన్నారు.

థాయ్‌లాండ్‌లో ఇలాంటి పోటీల్లో ఓడిన కోడిని 20 లక్షలకు కూడా కొన్న సందర్భాలున్నాయి.

ఈసారి మనవాళ్లు ఎంతకు కొంటారో చూడాలి.

క్యూఆర్ కోడ్ హరిదాసులు

తలపై అక్షయపాత్ర, చేతిలో చిడతలు, భుజంపై తంబుర, కాళ్లకు గజ్జెలు, రామదాసు కీర్తనలతో వీధుల వెంట నడిచొచ్చే హరిదాసులను చూస్తుంటే భక్తి భావం పొంగిపొర్లుతుంది. అయితే కాలంతో పాటు హరిదాసులు కూడా మారుతున్నారు అని చెప్పడానికి బైక్‌లపై వీధుల్లో తిరుగుతున్న హరిదాసులే నిదర్శనం. 'మోడ్రన్ హరిదాసులు' 'హైటెక్ హరిదాసులు' పేరుతో ఈ వీడియోలు నెటిజనులను ఆకట్టుకుంటున్నాయి. కొందరు హరిదాసుల తంబూరలపై పేటీయం క్యూఆర్ కోడ్‌లు కనిపించడం విశేషం.





మకర సంక్రాంతి పంచదార నగలు

మహారాష్ట్రలో నూతన వధూవరులు తొలి మకర సంక్రాంతిని పంచదార నగలు ధరించి ఆహ్వానిస్తారు. దీని తాలూకు వీడియో నెటిజనులను ఆకట్టుకుంటోంది. 'హల్వియాచే దాగినే' అని పిలిచే ఈ నగలను పంచదార, నువ్వులు, సగ్గు బియ్యం ఉపయోగించి తయారు చేస్తారు. హల్వా అంటే తీపిదనం, దాగినే అంటే నగలు అని అర్థం. ఒక తరం నుంచి మరో తరానికి పరంపరగా ఈ ఆచారం వస్తోంది. ఈ నగలు ధరిస్తే కొత్త సంవత్సరంలో తీపిదనం, ఆనందం చేకూరుతాయని నమ్మకం. ఒకప్పుడు ఇండ్లలోనే వీటినే తయారు చేసుకునేవారు. ఇప్పుడు షాప్‌లలో కూడా వీటిని అమ్ముతున్నారు.

కైట్ మానియా





సంక్రాంతి రోజుల్లో ఆకాశంలో తేలియాడే గాలిపటాలు 'దిగిరాను దిగిరాను దివి నుండి భువికి' అంటాయి. వాటి సంబరం మాట ఎలా ఉన్నా గాలిపటాల దారాలు పక్షుల పాలిట మృత్యు ద్వారాలు అవుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆగ్మెంట్ రియాలిటీ (ఏఆర్) బేస్డ్ కైట్ గేమ్‌ల వైపు మొగ్గుచూపుతున్నారు కొందరు పక్షి ప్రేమికులు. అమెరికన్ మల్టీ మీడియా ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ 'స్నాప్‌చాట్' గత సంవత్సరం 'కైట్ మానియా' పేరుతో లాంచ్ చేసిన ఏఆర్ బేస్డ్ కైట్ గేమ్‌కు మంచి స్పందన లభించింది. దీనిలో యూజర్‌లు తమ సొంత కైట్‌ను క్రియేట్ చేసి ఎగరేయవచ్చు.

హెల్త్

గ్రౌండ్ లెవల్ ఓజోన్ ఎఫెక్ట్
ఈ సీజన్‌లో ఊపిరితిత్తులు జాగ్రత్త!

చలిగా ఉండే ఈ సీజన్‌లో ఎంత వ్యాయామం చేసినా వెంటనే చెమట పట్టనందున ఎంతసేపైనా ఎక్సర్‌సైజులు చేసుకోవచ్చు అనేది ఫిట్‌నెస్ ఫ్రీక్‌ల ఆసక్తి. అయితే ఈ సీజన్‌లో 'గ్రౌండ్ లెవల్ ఓజోన్' తాలూకు ప్రభావం ఉంటుంది. అంతేకాదు... చలికాలంలో 'ఇన్వర్షన్'తో పాటు ఈ 'గ్రౌండ్ లెవల్ ఓజోన్'ల ప్రభావంతో ఊపిరితిత్తుల మీదా, ఆ అంశం ఆరోగ్యంపై దుష్ప్రభావాలు చూపే అవకాశాలుంటాయి. అందుకే చలిలో చెమట పట్టదనీ, అలసట రాదనీ వ్యాయామాలు చేసేవాళ్లూ, అలాగే చల్లటి వాతావరణంలో హాయిగా ఆరుబయట తిరగాలనుకునే వాళ్లు ఊపిరితిత్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఈ 'ఇన్వర్షన్', 'గ్రౌండ్‌లెవల్ ఓజోన్' ప్రభావమేమిటో, అది ఊపిరితిత్తులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో, దాని నుంచి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపే కథనమిది.

రోడ్డు మీద పొగలు చాలా ఎక్కువగా వెలువరుస్తూ వాహనాలు వెళ్లాక... చాలాసేపటివరకు ఆ పొగ చెదిరిపోదనే విషయం అందరికీ తెలిసిందే. అంతేకాదు.. ఆ పొగనుంచి పయనించే వాహనదారులంతా కాసేపు ఉక్కిరిబిక్కిరి అవుతుండటం కూడా సహజమే. మామూలుగానే ఉండే ఈ పరిస్థితికి తోడు.. శీతకాలంలోని చలివాతావరణంలో ఈ పొగ మరింత ఎక్కువ సేపు అలముకుని ఉంటుంది. ఇందులో పొగమంచూ, కాలుష్యం కలిసిపోయి ఉండటం వల్ల 'స్మాగ్' అనే కాలుష్య మేఘం చాలాసేపు కొనసాగుతూ... ఊపిరితిత్తుల మీద ప్రభావం చూపుతుంది. 'ఇన్వర్షన్', 'గ్రౌండ్ లెవల్ ఓజోన్'లనే వాతావరణ అంశాలు ఈ 'స్మాగ్'ను, దాంతో సమస్యలనూ మరింత తీవ్రతరం చేస్తాయి.

ఇన్వర్షన్ అంటే...

మామూలుగా ఎత్తుకుపోయిన కొద్దీ క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుతాయన్నది తెలిసిందే. ఎత్తులకు వెళ్లినకొద్దీ నిర్ణీతమైన రీతిలో ఉష్ణోగ్రతలు తగ్గడాన్ని 'ల్యాప్స్ రేట్' అని కూడా అంటారు. ఇది వాతావరణ సహజ నియమం. కానీ కొన్నిసార్లు దీనికి వ్యతిరేకమైన ప్రభావం చోటు చేసుకుంటుంది. అంటే... నేలమీదనే బాగా చల్లగా ఉండి, పైభాగంలో వేడిమి ఎక్కువగా ఉంటుంది. సహజ వాతావరణ నియమానికి భిన్నంగా ఉండటం వల్లనే... ఈ ప్రక్రియకు 'ఇన్వర్షన్' అని పేరు.


గ్రౌండ్ లెవల్ ఓజోన్ అంటే...

వాతావరణం పైపొరల్లో ఓజోన్ లేయర్ ఉంటుందనీ, అది ప్రమాదకరమైన రేడియేషన్‌నుంచి సమస్త జీవజాలాన్ని రక్షిస్తుందన్న విషయం తెలిసిందే. అయితే... భూమి మీదా ఓజోన్ ఉంటుంది. దీన్ని 'స్మాగ్ ఓజోన్' లేదా 'గ్రౌండ్ లెవల్ ఓజోన్' అంటారు. ఇది వాతావరణంలోని కొన్ని వాయువులతో పాటు మరికొన్ని రసాయనాల చర్యల వల్ల ఆవిర్భవిస్తుంది. కొంతమేర సూర్యరశ్మి కూడా ఈ కాలుష్యమేఘం ఆవరించేందుకు దోహదపడుతుంది. ఫలితంగా... పొగ, మంచు (ఫాగ్ ప్లస్ స్మోక్) కలిసి ఉండే స్మాగ్‌తో పాటు ఈ గ్రౌండ్ లెవల్ ఓజోన్ కూడా కలిసిపోతుంది. దీనికి తోడు వాతావరణంలోని నల్లటి నుసి, ధూళి కణాలు (సస్పెండెడ్ ఎయిర్ పార్టికిల్స్), పుప్పొడీ... ఇవన్నీ కలగలసి దట్టమైన కాలుష్య మేఘం ఏర్పడుతుంది. వాతావరణంలోని ఇన్వర్షన్‌తో ఏర్పడ్డ చల్లదనం కారణంగా ఈ కాలుష్యమేఘం చాలాసేపు అక్కడే స్థిరంగా ఉండిపోతుంది. ఈ కాలుష్యంలోంచి ప్రయాణాలు చేసేవారిలో... తొలుత అక్కడి కాలుష్య రసాయనాలో ముక్కులో ఇరిటేషన్, ఆ తర్వాత ఊపిరితిత్తులూ దుష్ప్రభావానికి లోనవుతాయి. ముక్కు, శ్వాసమార్గంలో మంట, ఊపిరి తేలిగ్గా అందకపోవడం, శ్వాసకోశ వ్యవస్థలో ఇన్‌ఫ్లమేషన్ వచ్చే అవకాశం ఉంది. ఫలితంగా ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతులో మంట, ఛాతీ పట్టేసినట్లుగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రత ఎక్కువగా ఉన్న సమయాల్లో చిన్నపిల్లలూ, వృద్ధుల్లో కొంతమేర ప్రాణాపాయం కలిగే అవకాశాలూ లేకపోలేదు. మరికొన్ని సందర్భాల్లో క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మునరీ డిసీజ్ (సీవోపీడీ) వంటి ప్రమాదకరమైన జబ్బులకు దారితీయడం లేదా ఆస్తమా ఉన్నవారిలో ఇది అటాక్‌ను ట్రిగ్గర్ చేయడం వంటి అనర్థాలు సంభవిస్తాయి.




కాలుష్యమేఘంతో ఊపిరితిత్తులూ, ఓవరాల్ ఆరోగ్యంపై దుష్ప్రభావాలు ఇలా...

- ముక్కు ముందుగా ఓ ఏసీ యూనిట్‌లా పనిచేస్తుంది. అతి చల్లటి గాలి నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా తొలుత ముక్కులోకి వెళ్లిన గాలి కాస్తంత వేడిగా మారి, దేహ ఉష్ణోగ్రతకు కాస్త అటు ఇటుగా సమానంగా ఉండేలా మారాకే ఊపిరితిత్తుల్లోకి వెళ్తుంది. అంత చల్లటిగాలి ఊపిరితిత్తులకు నష్టం చేయకుండా ఉండేందుకే ముక్కు ఈ పనిచేస్తుంది. కానీ గాల్లోని రసాయనాల వల్ల తొలుత ముక్కులోని సున్నితమైన పొరలపై దుష్ప్రభావం పడుతుంది. దాంతో ముక్కులో మంటగా అనిపిస్తుంది. అలర్జీలూ కనిపిస్తాయి.
- అటు తర్వాత గాలిని ఊపిరితిత్తుల్లోకి తీసుకెళ్లే ట్రాకియా, బ్రాంకియాలో ఇరిటేషన్ రావచ్చు.
- కాలుష్యాలను ముక్కు చాలా వరకు వడపోసి నప్పటికీ, కొన్ని లంగ్స్‌లోకి వచ్చేస్తాయి. వాటిని బయటకు పంపేందుకు ఊపిరితిత్తుల్లో మ్యూకో సీలియరీ ఎస్కలేటర్స్ అనే నిర్మాణాలు కొవ్వొత్తి మంటలా కదులుతూ కాలుష్యాలను పైపైపునకు నెడుతుంటాయి.
- సీలియరీ ఎస్కలేటర్స్ పని మాత్రమే కాకుండా... అక్కడ కొన్ని స్రావాలు (మ్యూకస్) ఊరుతూ, అవి కూడా కాలుష్యాలను బయటకు నెడుతుంటాయి. సీలియా చుట్టూ ఉండే స్రావాలలో ఇమ్యునోగ్లోబ్యులిన్స్, తెల్లరక్త కణాలు, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవన్నీ బ్యాక్టీరియా, వైరస్‌లనుంచి మాత్రమే కాకుండా కాలుష్యాల బారి నుంచీ చాలావరకు కాపాడుతుంటాయి.
- సన్నటి వెంట్రుకల్లాంటి కదులుతూ ఉండే ఈ సీలియాలు అలల్లా వేగంగా కదలడం ద్వారా శ్వాస వ్యవస్థలోకి చేరిన కాలుష్య పదార్థాలు, వ్యర్థాలు, బ్యాక్టీరియా, ఇతర కణాలను బయటకు నెట్టేస్తూ ఉంటాయి. ఈ సీలియా సమర్థంగా పనిచేయడానికి వీటి చుట్టూ ఉత్పత్తి అయ్యే మ్యూకస్‌తో శరీరంలో రోజు 15–20 మి.లీ. మ్యూకస్ (ఫ్లెమ్) తయారవుతూ ఉంటుంది. ఇలా ఊపిరితిత్తుల నుంచి ముక్కు వరకు చేరిన మ్యూకస్ ఎండిపోతూ, గాలికి రాలిపోతూ ఉంటుంది. కాలుష్యాల వల్ల ఎక్కువగా ఉత్పత్తి అయినప్పుడు గళ్ల /తెమడలా పడటం, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు అది నల్లగా ఉండటం మనలో చాలామందికి అనుభవంలోకి వచ్చే విషయమే.



ఈ సీజన్‌లో ఊపిరితిత్తులతోపాటు ఆరోగ్య రక్షణ కోసం చేయాల్సినవి...

- కాలుష్యాల నుంచి దూరంగా ఉండాలి. అందుకోసం వీలైనంతవరకు సూర్యుడు బాగా పైకొచ్చి చలి తగ్గే వరకు ఇంట్లోంచి బయటకు రాకపోవడం మంచిది.
- తప్పనిసరై బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ముక్కు అడ్డుగా మాస్క్ లేదా మఫ్లర్ లేదా పరిశుభ్రమైన గుడ్డను కట్టుకోవాలి.
- ఈ సీజన్‌లో వాకింగ్, ఇతర వ్యాయామాలను కాలుష్యం లేని చోట మాత్రమే చేయాలి. లేదా చలికాలంలో కేవలం ఇన్‌డోర్ వ్యాయామాలకు పరిమితమైతే మేలు.
- ఊపిరితిత్తుల రక్షణ వ్యవస్థలో భాగంగా సీలియాలు సమర్థంగా పనిచేయడానికి గాలిలో తేమ బాగా తోడ్పడుతుంది. ఇందుకోసం చలి వాతావరణంలో ఆవిరి పట్టడం మేలు చేస్తుంది. ఊపిరితిత్తుల్లో స్రావాలు ఎక్కువగా చేరినా, శ్వాసకు ఇబ్బంది అయినా తొలుత ఆవిరిపట్టడం, అప్పటికీ తగ్గకపోతే డాక్టర్ సలహా మేరకు మందులు వాడాల్సిన అవసరం ఉంటుంది.
- తెమడ / గళ్ల (స్పుటమ్)ను బయటకు తెచ్చేందుకు దోహదపడే దగ్గును మందులతో అణచకూడదు. మందులు వాడాల్సివస్తే డాక్టర్ సలహా మేరకు క్రమంగా దగ్గును తగ్గించేలా చేసే మందులు వాడాలి. దగ్గుతో పాటు కఫం పడుతున్నప్పుడు... ఆ కఫం తేలిగ్గా బయట పడేందుకు కఫాన్ని పలచబార్చే మందుల్ని డాక్టర్ సలహా మేరకు వాడాలి.
- ఈ చలి కాలంలో కాలుష్యాలు ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించడం వల్ల ప్రధానంగా సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మునరీ డిసీజ్), ఆస్తమా వంటి మరికొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో డాక్టర్‌ను సంప్రదించి సమస్యకు అనుగుణంగా మందులు వాడాల్సి ఉంటుంది.



డా॥ రమణ ప్రసాద్,
సీనియర్ పల్మునాలజిస్ట్ అండ్ స్లీప్ స్పెషలిస్ట్

ప్రసవం ముందు కాళ్ల వాపులు... ఎందుకు?

చాలాసేపు కదలకుండా కూర్చున్నా, అలా కూర్చుని చాలాసేపు ప్రయాణాలు చేసినా కాళ్లవాపులు రావడం మామూలే. గర్భవతుల్లోనైతే ప్రసవానికి ముందు చివరి మూడు నెలల్లో (చివరి ట్రైమిస్టర్‌లో) కాళ్ల వాపు రావడం ఇంకా సాధారణం. గర్భవతుల్లో కాళ్ల వాపు వచ్చే ఈ కండిషన్‌ను వైద్య పరిభాషలో 'జెస్టెషనల్ అడిమా' అంటారు. ఇలా కాళ్లవాపులు రావడానికి కారణాలేమిటి, వాటితో వచ్చే సమస్యలూ-పరిష్కారాలపై అవగాహన కోసం ఈ కథనం.

గర్భవతుల్లో ప్రసవం ముందరి నెలల్లో కాళ్ల వాపులు రావడం... అందునా అవి ఉదయం పూట కొద్దిగా ఉండి, క్రమంగా సాయంత్రానికి వాపులు పెరుగుతుండటం చాలామందిలో జరుగుతుంటుంది. కనీసం ఆరు నుంచి ఎనిమిది గంటల విశ్రాంతితో ఆ నొప్పులు వాటంతట అవే తగ్గిపోతాయి.



దేహనిర్మాణ పరమైన (అనటామికల్) కారణం...

గర్భవతుల్లో ప్రసవానికి ముందు రోజుల్లో గర్భసంచి కుడి వైపునకు కాస్తంత ఒరుగుతుంది. కాళ్ల నుంచి గుండెకు రక్తాన్ని తీసుకుపోయే పెద్ద రక్తనాళమైన ఇన్ఫీరియర్ వీన కేవా శరీరానికి కుడి వైపునే ఉంటుంది. గర్భసంచి కుడి వైపునకు ఒరగడం వల్ల... అది ఇన్ఫీరియర్ వీన కేవాపై ఒత్తిడిని కలిగిస్తుంది. దాంతో కాళ్ల నుంచి గుండె వైపునకు రక్తప్రవాహం సాఫీగా సాగక కాళ్లవాపులు వస్తుంటాయి. అందువల్ల... గర్భవతులు విశ్రాంతిగా పక్క మీద ఒరిగినప్పుడు తమ ఎడమవైపునకు తిరిగి పడుకోవడం మంచిది.

కాళ్లవాపులు వస్తుంటే దృష్టి పెట్టాల్సిన మెడికల్ సమస్యలు...

- గర్భవతుల్లో కాళ్ల వాపు వస్తున్నప్పుడు ముందుగా హైబీపీ ఉందేమోనని పరీక్షించుకోవాలి.
- మనదేశ మహిళల్లో రక్తహీనత (అనీమియా) చాలా ఎక్కువ. కాళ్ల వాపులు రావడానికి ఈ అంశం కూడా ఒక ప్రధాన కారణం. కంప్లీట్ బ్లడ్ పిక్చర్/కౌంట్ (సీబీపీ/సీబీసీ) వంటి రక్తపరీక్షలు నిర్వహించినప్పుడు మహిళల్లో హిమోగ్లోబిన్ మోతాదు కనీసం 11 ఉండాలి. కొందరిలో ఇది 7 కంటే తక్కువగా ఉన్నప్పుడు కాళ్ల వాపు రావడం సాధారణం.
- మహిళల్లో గుండెజబ్బులు, కాలేయవ్యాధులు, కిడ్నీ సమస్యలు ఉన్నవారు గర్భం దాల్చినప్పుడు కూడా కాళ్లవాపులు రావచ్చు.

కాళ్లవాపు తగ్గడానికి చేయాల్సిందిదే...

మామూలుగానైతే ఈ కాళ్లవాపుల గురించి పెద్దగా ఆందోళన పడాల్సిందేమీ లేదు.
- వాపు ఎక్కువగా ఉంటే పక్క మీద ఒరిగి పడుకున్న గర్భవతులు మడమల కింద తలగడను పెట్టుకుని, కాళ్లను కాస్త ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి.
- కంప్యూటర్ ముందుగాని, డెస్క్ ముందుగాని అదేపనిగా కూర్చుని పనిచేసే వారు తమ కాళ్ల కింద ఏదైనా పీటగానీ, స్టూల్‌గాని వేసుకుని, కాళ్లు కాస్తంత ఎత్తు మీద ఉండేలా చూసుకోవాలి.
- ప్రతి రెండు మూడు గంటలకు ఒకమారు లేచి, కాస్తంత నడవాలి. దాంతో కాళ్ల వాపు తగ్గుతుంది.

పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటించాక కూడా కాళ్ల వాపులు తగ్గని వారూ,... అలాగే ఆ సమస్యతో పాటు చేతులు, ముఖంలో వాపు కనిపిస్తున్నవారూ, ఆరేడు గంటల విశ్రాంతి తర్వాత కూడా కాళ్ల వాపులు తగ్గని వారు... తప్పనిసరిగా హైబీపీ, అనీమియాతో పాటు థైరాయిడ్ వంటి సమస్యలు ఏవైనా ఉన్నాయేమోనని డాక్టర్ల చేత పరీక్ష చేయించుకోవాలి.



డాక్టర్ రమ్యతేజ కడియాల,
సీనియర్ గైనకాలజిస్ట్ అండ్ ఆబ్‌స్టెట్రీషియన్

మెడి టిప్ – స్పాండిలోసిస్ పెరగకుండా జాగ్రత్తలివి...



మెడలో ఉన్న వెన్నుకు సంబంధించిన ఎముకలు అరిగి.. రాపిడికి గురైనప్పుడు వెన్నుపూసల నరాలపై ఒత్తిడి పడటం వల్ల వచ్చే నొప్పిని 'స్పాండిలోసిస్' అంటారు. ఈ నొప్పి తగ్గడానికీ...అలాగే ముందు నుంచే స్పాండిలోసిస్ నివారణకూ పాటించాల్సిన జాగ్రత్తలివి...

- బరువైన వస్తువులు... అంటే నీళ్లబక్కెట్లు, సూట్‌కేసులు, బ్రీఫ్‌కేసులు, ల్యాప్‌టాప్‌లు మోయడం వంటి పనులు చేయకూడదు.
- తలపైన బరువులు (మూటలు, గంపలు వంటి అతి బరువైనవి) పెట్టుకోకూడదు.
- పడుకునే సమయంలో తలగడ కేవలం తల కింది వరకే కాకుండా భుజాల వరకూ ఉండేలా చూసుకోవాలి. దాంతో మెడకు కొంత సపోర్ట్ ఉండేలా జాగ్రత్తపడాలి.
- తలగడ అందుబాటులో లేకపోతే కనీసం ఒక బెడ్‌షీట్ నాలుగు ఇంచుల ఎత్తుగా ఉండేలా మడత వేసి తల కింద పెట్టుకోవాలి. దాని మీద ఓ టర్కీ టవల్‌ను రోల్ చేసినట్లుగా చుట్టి మెడకింద పెట్టుకోవాలి. మూడు నెలల నుంచి ఆర్నెల్ల వరకు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఈ సమస్య ఉన్నప్పుడు తలగడ లేకుండా పడుకోవడం అన్నది సరికాదు. తలగడ ఉండటం వల్లనే తప్పనిసరిగా మెడకూ, భుజాలకు సపోర్ట్ ఉంటుంది.
- సమస్య రెండో దశలో ఉన్నప్పటికీ మందులతో పాటు ఇక్కడ పేర్కొన్న జాగ్రత్తలు తీసుకుంటే సమస్య దాదాపు పూర్తిగా తగ్గిపోతుంది. అప్పటికీ తగ్గనివారు ఒకసారి డాక్టర్‌ను సంప్రదించడం అవసరం.


'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 294

ఆదివారం 14-1-2024


SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సోనోవిజన్‌లో స్ర్కాచ్ కార్డ్ స్కీమ్ ప్రారంభం

సోనోవిజన్ స్ర్కాచ్ కార్డ్ స్కీమ్ అందరిని ఆకట్టుకుంటుంది. మాములు డిస్కౌంట్‌తో పాటు కార్డ్ స్ర్కాచ్ చేయగా మినిమం 6% చాలా మందికి మరింత ఎక్కువ ఎమౌంట్ రావడంపై కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతికు సోనోవిజన్ అందించే డిస్కౌంట్ సేల్‌ను ఈ సంవత్సరం ప్రజలు అనూహ్యంగా ఆదరిస్తున్నారు. అన్ని పెద్ద కంపెనీల నుండి ఎల్.ఇ.డి, వాషింగ్ మెషిన్స్, రిఫ్రిజిరేటర్స్, ఎ.సి, మొబైల్స్ & ల్యాప్‌టాప్స్ మరియు గృహోపకరణములు అత్యంత విస్తృతశ్రేణిలో లభిస్తున్నాయి. ముఖ్యంగా సోనోవిజన్ స్పెషల్ క్యాష్‌బ్యాక్ ఆఫర్స్‌లో 15% వరకు లభించడం ఈ సంవత్సరం ప్రత్యేకత.

సత్యమేవ జయతే

సాక్షి


'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00 సంపుటి: 16 సంచిక: 294

SUNDAY Special ఆదివారం 14-1-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ఊపిరితిత్తులు జర జాగ్రత్త!

చలికాలంలో 'ఇన్వర్షన్', 'గ్రౌండ్ లెవల్ ఓజోన్'ల ప్రభావం ఊపిరితిత్తులపై పడే అవకాశాలు ఎక్కువగా ఉంటుంది. 'ఇన్వర్షన్', 'గ్రౌండ్ లెవల్ ఓజోన్' అంటే ఏమిటి? అది ఊపిరితిత్తులపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే దానిపై ప్రత్యేక కథనం.


- ఫ్యామిలీలో



సిరీస్ లక్ష్యంతో...

బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్, వేగవంతమైన అవుట్‌ఫీల్డ్, చిన్న బౌండరీలు.. ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం పరుగుల వరదకు సిద్ధమైంది. 3 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నేడు జరిగే రెండో టీ20 మ్యాచ్‌లో భారత్, అఫ్గనిస్తాన్ తలపడనున్నాయి.


- ఫుల్ అవుట్ IVలో



నాలుగోసారి ఈడీ నోటీసులు

ఢిల్లీలో మద్యం విధానంలో అవినీతి కేసులో తమ ముందు హాజరుకావాలని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు జారీ చేసింది.

వివరాలు 6లో ▸



ఎన్నికల్లో పోటీ చేయను

వయో భారం దృష్ట్యా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని మాజీ ప్రధాని, జేడీఎస్ చీఫ్ దేవెగౌడ(90) చెప్పారు.

వివరాలు 6లో ▸



పీవోకేలో యూకే హైకమిషనర్

పాకిస్తాన్‌లోని యూకే హైకమిషనర్ పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో పర్యటించడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

వివరాలు 6లో ▸



ప్రభా ఆత్రే అస్తమయం

భారతీయ సంగీత కీర్తిని సమున్నత శిఖరాలకు చేర్చిన గాయనీమణి, పద్మ విభూషణ్ డాక్టర్ ప్రభా ఆత్రే కన్నుమూశారు.

వివరాలు 6లో ▸

అడ్డంగా దొరికిన రింగ్ మాస్టర్

ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ పేరిట చంద్రబాబు భూ దోపిడీ

బాబు, నారాయణ, లింగమనేని భూములను అనుకుని అలైన్‌మెంట్

- ముందనుకున్న అలైన్‌మెంట్‌కు కన్సల్టెన్సీ ద్వారా రాజముద్ర
- తద్వారా పచ్చ ముఠా భూముల విలువ అమాంతం పెంపు
- రూ.2 వేల కోట్లకుపైగా దోపిడీ
- క్విడ్ ప్రో కో కింద హెరిటేజ్‌కు భూములు
- చంద్రబాబుకు కరకట్ట బంగ్లా.. పవన్ కళ్యాణ్‌కు ప్యాకేజీ
- పూర్తి ఆధారాలతో వెలికి తీసిన సీఐడీ.. ఏ–1 చంద్రబాబు, ఏ–2 నారాయణ, ఏ–3 లింగమనేని, ఏ–14 లోకేశ్



సాక్షి, అమరావతి: కట్టని రాజధాని.. నిర్మించని ఇన్నర్ రింగ్ రోడ్.. కావేవీ భూ దోపిడీకి అనర్హం అన్నట్టుగా టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఎంగా చంద్రబాబు చెలరేగిపోయారు. రాజధాని అమరావతి ముసుగులో యథేచ్ఛగా భూ దందా సాగించారు. కాగితాల మీదే ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో ఇష్టానుసారం మార్పులు చేసి, వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టడం తనకే సాధ్యమని నిరూపించారు. గత ప్రభుత్వంలో సీఆర్‌డీఏ చైర్మన్‌గా అప్పటి సీఎం చంద్రబాబు, వైస్ చైర్మన్‌గా అప్పటి మంత్రి పొంగూరు నారాయణ బరితెగించి పాల్పడ్డ అవినీతి విస్మయ పరుస్తోంది. అందుకోసం లింగమనేని రమేశ్‌తో క్విడ్ ప్రో కోకు పాల్పడిన ఈ కేసులో లోకేశ్ కూడా ప్రధాన పాత్ర పోషించారు. చంద్రబాబు బినామీ, సన్నిహితుడు లింగమనేని భూముల మార్కెట్ విలువ రూ.177.50 కోట్ల నుంచి రూ.877.50 కోట్లకు.. రాజధాని నిర్మాణం అనంతరం ఏకంగా రూ.2,130 కోట్లకు చేరేలా ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేయడం భారీ దోపిడీకి నిదర్శనం. ఈ అవినీతి పాపంలో చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్‌కు కూడా వాటా ఇవ్వడం కొసమెరుపు. ఈ కుంభకోణాన్ని సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)

మిగతా 10వ పేజీలో ▶

సీనియర్ల మౌనం.. సందేహం!

- టీడీపీని వీడుతారని ప్రచారం
- స్తబ్దుగా ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు
- అసంతృప్తిలో అయ్యన్నపాత్రుడు
- అచ్చెన్నాయుడు, దేవినేని ఉమదీ అదే తీరు

8లో

ఇంటర్నేషనల్ స్మగ్లర్ చంద్రబాబు



- ఆయన చేసిన అవినీతి, మోసాలు, దారుణాలు ఎన్నో..
- కుటుంబాల్లో కలహాలు పెట్టడం చంద్రబాబుకు కొత్తేమీ కాదు
- మా సోదరి శైలజతోనే చంద్రబాబు మాపై మాటల దాడి చేయిస్తున్నారు
- రాయపాటి రంగారావు

8లో

నిరుద్యోగులకు సీఎం సంక్రాంతి కానుక

పండుగ తరువాత డీఎస్సీ నోటిఫికేషన్

- విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడి
- ఇప్పటికే జిల్లాల్లో ఉపాధ్యాయ ఖాళీలపై నివేదిక

సాక్షి, విశాఖపట్నం/సాక్షి, అమరావతి: రాష్ట్రంలో టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ప్రభుత్వం సంక్రాంతి కానుక ప్రకటించింది. పండుగ తరువాత డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. విశాఖ ఎయిర్‌పోర్టులో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగాల భర్తీ, విధి విధానాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. సీఎం జగన్

మిగతా 3వ పేజీలో ▶

'ఇండియా'కు ఖర్గే సారథ్యం!



- కూటమి చైర్‌పర్సన్‌గా నియమిద్దాం
- తాజా వర్చువల్ భేటీలో ప్రతిపాదన!
- భాగస్వామ్య పక్షాల్లో ఏకాభిప్రాయం?..
- కన్వీనర్‌గా మరోసారి నితీశ్ పేరు.. తోసిపుచ్చిన బిహార్ సీఎం!
- కాంగ్రెస్ నేతకే కట్టబెట్టాలని నితీశ్ సూచన

6లో

108, 104 ఉద్యోగుల సమ్మె లేదు

- ఉద్యోగులతో మంత్రి రజిని చర్చలు సఫలం
- 108, 104 ఉద్యోగులను ఆప్కాస్‌లో చేర్చాలనే వినతిని సీఎం జగన్ దృష్టికి తీసుకెళతాం
- ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజీ పైనా ప్రతిపాదనలు ఇస్తాం
- శ్లాబ్ పద్ధతిని వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకుంటాం
- మంత్రి హామీలకు ఉద్యోగుల అంగీకారం.. సమ్మె నిర్ణయం వెనక్కి

3లో

56 ఏళ్ళ నమ్మకం | 132+ షోరూమ్స్ | 20 నగరాలలో

బెస్ట్ ప్రైస్ | బెస్ట్ సర్వీస్

vijay sales

Shop On www.vijaysales.com



సంక్రాంతి వేడుకలు!

70% వరకు తగ్గింపు

ఆఫర్ 3 రోజులు మాత్రమే... త్వరపడండి!

కస్టమర్లకు, తయారీదారులకు మరియు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

FREE Delivery | ₹1 Down Payment on Bajaj Finance | Up To ₹20,000/-* Cashback on select Brand Models

Instant Discount and Cashback on Banks & Paper Finance: HSBC | YES BANK | DBS | FEDERAL BANK | one card | AU Small Finance Bank

MY VS Rewards — SHOP.EARN.REDEEM

AMSTRAD 32 SMART LED TV — 69% Savings — PRICE ₹32,000/- OFFER PRICE ₹9,890/- Down Payment ₹3,297 | EMI ₹825 x 8 mths

VISE 43 4K QLED webOS — DOWN PAYMENT ₹1,999/- EMI ₹1,999/-

SONY 55 (140cm) 4K OLED Google TV — EMI STARTS FROM ₹5,500/- CASHBACK UP TO ₹10,000/-

LG 65 (164 cm) 4K UHD webOS — EMI STARTS FROM ₹1,999/- CASHBACK UP TO ₹6,000/-

iPhone 13 (128 GB) STARTING FROM ₹54,900*
Cashback ₹1,000
Trade in Value ₹15,000*
Trade in Bonus ₹6,000*
Effective Price ₹32,900*
Per Day EMI ₹47*

iPhone 15 (128 GB) STARTING FROM ₹74,900*
Cashback ₹4,000
Trade in Value ₹15,000*
Trade in Bonus ₹6,000*
Effective Price ₹49,900*
Per Day EMI ₹75*

vivo X100 Series — Xtreme Imagination — Telephoto Sunshot

Redmi Note 13 5G Series — SuperPower. SuperNote. Curved AMOLED* | HyperCharge* | Water and Dust Protection* — Effective Price* (after cashback) ₹16,999

MacBook Air M1 8GB | 256GB STARTING FROM ₹83,490*/-
Cashback ₹5,000
Trade in Value ₹15,000*
Trade in Bonus ₹10,000*
Effective Price ₹53,490/-*
Per Day EMI ₹81*

HP PAVILION, VICTUS, SPECTRE, OMEN, ENVY
- Flat ₹3500/- CashBack on HP 14/15 Pavilion, Victus, AIO (Min. Trnx: ₹65000/-)
- Flat ₹10000/- CashBack on Pavilion Plus, Spectre, Omen, Envy (Min. Trnx: ₹80000/-)
- Exchange Bonus Upto ₹14000/-

Per Day EMI ₹75*

LENOVO LEGION GAMING, YOGA SERIES, SLIM 5 & FLEX 5
- YOGA, LEGION: 10% upto ₹10000 Cashback
- Slim 5, Flex 5: 5% upto ₹5000 Cashback

Per Day EMI ₹81*

ASUS ROG, STRIX, TUFF GAMING, ZEPHYRUS DUO
- Get keyboard and Mouse set @ ₹999/-*
- ROG strix impact III Mouse @ ₹1999/-*
- Marshmallow Mouse @ ₹1/-*

Per Day EMI ₹150*

ACER ASPIRE, SWIFT, SPIN, NITRO, PREDATOR
- Upto ₹4000/- CashBack on Select Banks CC/DC
- Upto 18 months EMI offer on Select Paper Finance
- Extended warranty starting from ₹999/-* on Gaming Laptops

Per Day EMI ₹103*

Product	Discount	Price	Offer Price*
Fully Automatic Top Load Machine (7.5 kg)	50% OFF	₹31,890/-	₹15,990/-
Fully Automatic Top Load Machine (9.5 kg)	30% OFF	₹33,500/-	₹23,490/-
Fully Automatic Top Load Machine (10 kg)	32% OFF	₹36,490/-	₹24,990/-
Fully Automatic Front Load Machine (7 kg)	36% OFF	₹45,500/-	₹28,990/-
Fully Automatic Front Load Machine (8 kg)	35% OFF	₹54,490/-	₹35,490/-
Direct Cool Refrigerator (180 Ltrs)	29% OFF	₹16,800/-	₹11,990/-
Frost-Free Refrigerator (230 Ltrs)	30% OFF	₹40,000/-	₹27,990/-
Frost-Free Refrigerator (322 Ltrs)	37% OFF	₹55,240/-	₹34,990/-
Side by Side Refrigerator (530 Ltrs)	50% OFF	₹1,38,990/-	₹69,990/-

UPGRADE YOUR KITCHEN UP TO 60% OFF

WIDE RANGE OF IT & MOBILE ACCESSORIES UP TO 70% OFF

LED TVs | Large Appliances | Air Conditioners: AMSTRAD, VISE, Haier, LG, Panasonic, SAMSUNG, O GENERAL, SONY, PHILIPS, SIEMENS, ONEPLUS, VOLTAS beko, mi, IFB, VOLTAS, Whirlpool, BOSCH, LIEBHERR, Godrej, HITACHI, DAIKIN, MITSUBISHI ELECTRIC, Blue Star, Carrier

Mobiles | Laptops | Accessories: vivo, realme, SAMSUNG, OPPO, ONEPLUS, mi, Apple, TECNO, hp, acer, ASUS, Lenovo, DELL, EVM, NOTHING, boAt, BOSE, Nikon, noise, Marshall, SONY, amazfit, FIRE-BOLTT, PORTRONICS

Kitchen Appliances: FABER, HAFELE, BAJAJ, MorphyRichards, Godrej, elica, Whirlpool, KAFF, dyson, A.O.Smith, PHILIPS, KENT, Prestige, Wonderchef, VEGA, BOSCH

విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

ఆంధ్ర ప్రదేశ్ | హైదరాబాద్ | వరంగల్ | ముంబయి | పూణే | అహ్మదాబాద్ | సూరత్ | వడోదర | ఢిల్లీ | గురుగ్రామ్ | నోయిడా | ఇందిరాపురం | ఫరీదాబాద్ | ఘజియాబాద్

SCAN FOR STORES | Scan to Shop Online www.vijaysales.com

విజయవాడ - ఎం జి రోడ్	పటమట - ఎన్టీఆర్ సర్కిల్	రాజమండ్రి - జె ఎల్ ఎన్ రోడ్	రాజమండ్రి - ఇన్నీస్‌పేట్	తిరుపతి - ఎం ఆర్ పల్లి	తిరుపతి - లీలా మహల్	కాకినాడ - అపోలో హాస్పిటల్ ప్రక్కన	వైజాగ్ - దొండపర్తి
రజనీ కుమార్ - 96665 03755	ఈశ్వర్ - 88866 53042	గౌతం - 91549 03693	సతీష్ - 88866 74548	వేణు గోపాల్ - 99480 30111	కిరణ్ - 99482 28111	శివ గంగాధర్ - 91543 16627	రమేష్ - 99482 41112
రెవన్స్ - 73373 76215,	చక్రపాణి - 91333 16947	అనంత్ - 73373 76206	నారాయణ - 73373 76253	సందీప్ - 91543 16631	లోకేష్ - 9154316624	నాగశ్రీ - 9154316624	కిరణ్ కుమార్ - 91549 03528

*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. #Processing Fees and other charges is applicable as per Financier. For Paper Finance: Please bring Aadhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transactions slabs defined by Finance company. Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank. Upto 70% off on select brands & models only. * Up To 20,000/- Cashback on Select Models. For corporate bookings or bulk orders, please mail us at corporatesales@vijaysales.com.



ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

ఇప్పుడు సొంతిల్లు సమకూర్చుకున్నాం



మాది చిన్నపాటి కిరాణా దుకాణం. నెలకు అయిదు నుంచి ఆరు వేల రూపాయలు ఆదాయం వస్తుంది. నా భర్త విజయకృష్ణ కుమార్, నేనూ ఈ దుకాణంలో ఉంటాం. రెండెకరాల భూమి ఉంది. ఇందులో రేగుపంట వేస్తాం. వర్షాలు పడితేనే పంట పండుతుంది. బాగా పండితే ఏడాదికి సుమారు 20వేల రూపాయల వరకూ ఆదాయం వస్తుంది. ఈ మొత్తం మా కుటుంబ పోషణకే సరిపోయేది కాదు. ఇద్దరు ఆడపిల్లలు ఉషశ్రీ, కావ్యశ్రీలను చదివించాలి. ఈ పరిస్థితుల్లో మాకు సొంతిల్లు అనేది కలలో కూడా ఊహించుకోలేకపోయాం. కానీ అదృష్టవశాత్తూ ఈ ప్రభుత్వం రావడంతో వారి సహకారంతో ఆ కోరిక తీర్చుకోగలిగాం. అంతేనా... మా పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ఇంజినీరింగ్ చదివించుకోగలిగాం. పెద్దమ్మాయికి ఫైనల్ ఇయర్‌కు, చిన్నమ్మాయికి నాలుగేళ్లకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించడంతో ఇద్దరి చదువులు పూర్తయి ఉద్యోగాల్లో చేరారు. జగనన్న కాలనీలో మాకు స్థలం మంజూరు కావడంతోపాటు, ఇంటి నిర్మాణం కోసం రూ.1.80లక్షలు మంజూరు చేశారు. సబ్సిడీ ధరలకే ఇంటి నిర్మాణ సామగ్రి అందివ్వడంతో మేము కొంత డబ్బు జతచేసి పక్కా ఇంటిని నిర్మించుకోగలిగాం. ఇన్నాళ్లకు సొంతింటికల నెరవేరడంతో మేము ఆనందంగా ఉన్నాం. మాకున్న పంట పొలంపై వైఎస్సార్ రైతుభరోసా కింద ఏటా రూ.13,500లు లభిస్తోంది. వైఎస్సార్ సున్నావడ్డీ కింద సుమారు రూ.50వేలు నా ఖాతాలో జమయ్యింది. మా అత్తగారు వరలచ్చమ్మకు ప్రతి నెల పింఛన్ అందుతోంది. ఇప్పుడు మేము ఎలాంటి ఆర్థిక కష్టాలు లేకుండా జీవనం సాగిస్తున్నామంటే అదంతా ఈ ప్రభుత్వం చలువే.

– జక్కా రాధాదేవి, ఇల్లూరు కొత్తపేట, బనగానపల్లె మండలం

(జి.సర్వేశ్వర్ రెడ్డి, విలేకరి, బనగానపల్లె)

కిరాణా దుకాణంతో బతుకు మారింది



ఉన్న ఊళ్లో ఉపాధి లేక మా ఆయన వెంకటరావు విశాఖలో వివిధ పనులు చేసేవారు. రోజూ మేముండే భీమిలి మండలం నగరంపాలెం నుంచి అక్కడికి వెళ్లి వచ్చేందుకు ఇబ్బందిగా ఉండేది. అత్తా, మామ ఇద్దరు ఆడపిల్లలు కలిపి ఇంట్లో ఆరుగురు కుటుంబ సభ్యులం ఉండేవాళ్లం. పిల్లల ఫీజులు, రవాణా చార్జీలు కాకుండా ఇంటి ఖర్చు నెలకు కనీసం రూ.15 వేలయ్యేది. ఇద్దరు పిల్లలను తగరపువలసలోని ప్రైవేట్ స్కూల్‌లో చదివిస్తున్నాం. ఈ ఖర్చులు మాకు భారంగా అనిపించేవి. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నా భర్తకు మా పంచాయతీలోనే వలంటీర్‌గా అవకాశం వచ్చింది. 3వ తరగతి చదువుతున్న పెద్దమ్మాయి తపస్వికి మూడేళ్లుగా అమ్మ ఒడి కింద రూ.15 వేల వంతున వస్తోంది. చిన్న పాప తేజ ఒకటో తరగతి చదువుతోంది. మా మామ పల్లా రాముకు వృద్ధాప్య పింఛన్ వస్తోంది. మా అత్తగారు రాములమ్మకు నాలుగేళ్లుగా వైఎస్సార్ చేయూత కింద రూ.18,750లు వంతున, వైఎస్సార్ ఆసరా కింద ఇప్పటివరకు రూ.25వేలు వచ్చింది. నాలుగేళ్లలో వచ్చిన ఈ లబ్ధితో రూ.1.50 లక్షలు పెట్టుబడిగా పెట్టి ఇంటి ముందు కిరాణా దుకాణం తెరిచాను. ఖాళీ సమయంలో టైలరింగ్ చేస్తాను. రోజుకు ఖర్చులన్నీ పోను ఇంటి వద్దే రూ.వెయ్యి వరకు ఆదాయం సమకూరుతోంది. నా భర్త ఖాళీ సమయంలో తగరపువలస నుంచి సామాన్లు తీసుకువచ్చి షాపులో వేస్తారు. ఒకరి వద్ద పని చేయకుండానే హాయిగా గడచిపోతోంది. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంతలా మాలాంటి పేద ప్రజలను ఆదుకోలేదు.

– పల్లా కృష్ణవేణి, టి.నగరపాలెం, భీమిలి మండలం

(గేదెల శ్రీనివాసరెడ్డి, విలేకరి, తగరపువలస)

ఒంటరి జీవితానికి కొండంత భరోసా



మాది పేద కుటుంబం. నేను, మా ఆయన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం పెదపట్నంలంకలో కష్టపడి పనిచేస్తేనే జీవితం సాగేది. దురదృష్టవశాత్తూ నా భర్త గుండెపోటుతో ఇటీవల మృతి చెందారు. దాంతో నేను ఒంటరిదానిగా మారాను. రోజువారి కూలీ నాకు ఏమాత్రం సరిపోయేది కాదు. జీవనం కష్టంగా మారింది. ఇటీవల వితంతు పెన్షన్ మంజూరైంది. ప్రతి నెలా ఆ మొత్తం నన్నెంతగానో ఆదుకుంటోంది. అంతేగాకుండా మూడేళ్ల నుంచి కాపు నేస్తం పథకం ద్వారా ఏటా రూ.15 వేలు వంతున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ సాయంతో బతుకు సాఫీగా సాగుతోంది. రేషన్ కార్డు ఉండటంతో బియ్యం ఉచితంగా అందిస్తున్నారు. ఇప్పుడు నా ఒంటరి జీవితానికి ఇంక భయం లేకుండా పోయింది.

– పేరాబత్తుల రామలక్ష్మి, పెదపట్నం లంక, మామిడికుదురు మండలం

(యేడిద బాలకృష్ణారావు, విలేకరి, మామిడికుదురు)

108, 104 ఉద్యోగుల సమ్మె లేదు

- ఫలించిన ప్రభుత్వ చర్యలు.. సమ్మె నిర్ణయం వెనక్కి



104, 108 ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు జరుపుతున్న మంత్రి విడదల రజిని

సాక్షి, అమరావతి/సాక్షి ప్రతినిధి, గుంటూరు: రాష్ట్రంలో 108, 104 ఉద్యోగులు సమ్మె యోచనను విరమించుకున్నారు. 108, 104 ఉద్యోగ సంఘాల నాయకులతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని శనివారం గుంటూరులో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. తమ సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారని, ఈ నెల 22 నుంచి జరపతలపెట్టిన సమ్మెను విరమించుకుంటున్నట్లు సంఘాల నేతలు ప్రకటించారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఉద్యోగులకు గుర్తింపు, గౌరవం: మంత్రి రజిని

ఈ చర్చల్లో ఉద్యోగుల డిమాండ్లపై మంత్రి రజిని ఉద్యోగ సంఘాల నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు తగిన గుర్తింపు, గౌరవం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే దక్కాయని వివరించారు. 108, 104 వాహనాల ఉద్యోగులను ఆప్కాస్‌లో చేర్చాలనే వినతిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజీపైనా ప్రతిపాదనలు తయారు చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులు కోరుతున్న వాటిలో ప్రధానమైన శ్లాబ్ పద్ధతిని వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ ప్రతినెలా క్రమం తప్పకుండా ఉద్యోగులకు వేతనాలు అందిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో 104, 108 ఉద్యోగుల జీతాలను సమయానికి ఇచ్చేవారు కాదని గుర్తు చేశారు. ఇకపై కూడా ప్రతి నెలా మొదటి వారంలోనే ఉద్యోగులందరికీ జీతాలు అందేలా కృషి చేస్తామన్నారు. సీఎం జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా 104, 108 వ్యవస్థను, వాహనాలను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని, ఈ విభాగాల్లోని ఉద్యోగులకు కూడా ఏ సమస్యలు రానీయరని తెలిపారు. అత్యవసర సేవలు అందించే విషయంలో 108 సిబ్బంది చేస్తున్న కృషి ఎంతో గొప్పదని చెప్పారు. 104, 108 ఉద్యోగులకు అండగా ఉంటామని, ఏ సమస్యలున్నా మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. సీఎం జగన్ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు ఎలా సేవ చేస్తోందో, ఉద్యోగులకు కూడా ఏ సమస్యలూ రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మంత్రి హామీలకు ఉద్యోగుల సంఘ నేతలు అంగీకరించారు. ఈ సమావేశంలో 108 ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎస్.మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శ్రీనివాసరావు, 104 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.ఫణికుమార్, ఉపాధ్యక్షుడు రాంబాబు, అరబిందో సంస్థ నుంచి ఎంవీ సత్యనారాయణ, రాకేష్ పాల్గొన్నారు.

16న శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రధాని పర్యటన

- పాలసముద్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్ సందర్శన
- అనంతరం సభలో ప్రసంగం
- గవర్నర్, ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం
- ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు



సాక్షి, అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 16వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రంలో పర్యటించనున్నారు. ఆరోజు మధ్యాహ్నం ప్రధాని పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్‌ను సందర్శిస్తారు. అనంతరం జరిగే సభలో పాల్గొంటారు. ప్రధాని పర్యటనకు ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి శనివారం అధికారులతో సమీక్షించారు. ప్రధాన మంత్రి పర్యటనలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. ప్రధాని పర్యటనకు పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని డీజీపీకి చెప్పారు. భద్రత, రవాణా, వసతి, వైద్యసేవలు వంటివి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి జిల్లా యంత్రాంగం తరఫున పాస్‌లు జారీ చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. ఈ సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్న డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తొలుత జీఏడీ ముఖ్య కార్యదర్శి ఆర్.ముత్యాలరాజు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఎస్‌ఐబీ ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్, ఐ అండ్ పీఆర్ జేడీ పి.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ మాధవరెడ్డి, ప్రొటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, డీఎంఈ డాక్టర్ నరసింహం, ఐ అండ్ పీఆర్ జేడీ కస్తూరి, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ డి.మురళి వర్చువల్‌గా హాజరయ్యారు.

ప్రధాని పర్యటన ఇలా

16న మధ్యాహ్నం ప్రధాని మోదీ పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్‌లోని యాంటీ‌క్యాస్ స్మగ్లింగ్ స్టడీ సెంటర్‌ను, నార్కోటిక్స్ స్టడీ సెంటర్‌ను సందర్శిస్తారు. తర్వాత వైల్డ్ లైఫ్ క్రైమ్ డిటెక్షన్ కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఎక్స్- రే, బ్యాగేజ్ స్క్రీనింగ్ కేంద్రాన్ని సందర్శిస్తారు. తదుపరి అకాడమీ బ్లాకు వద్ద రుద్రాక్ష మొక్కలు నాటి, అక్కడ భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడతారు. వారితో గ్రూప్ ఫొటో దిగుతారు. అనంతరం 74, 75వ బ్యాచ్‌ల ఆఫీసర్ ట్రైనీలతో ముఖాముఖిలో పాల్గొంటారు. తదుపరి పబ్లిక్ ఫంక్షన్‌లో 'ఫ్లోరా ఆఫ్ పాలసముద్రం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం అకాడమీ కేంద్రానికి అక్రెడిటేషన్ సర్టిఫికెట్‌ను అందిస్తారు. ఆ తర్వాత జరిగే సభలో ప్రసంగించిన అనంతరం ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

గవర్నర్ అబ్దుల్ నజీర్ సంక్రాంతి శుభాకాంక్షలు



సాక్షి, అమరావతి: తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి ప్రతీకని గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సమసామాజిక స్ఫూర్తిని కలిగించే ఈ పండుగ తెలుగువారికి సుఖ సంతోషాలను అందించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు రాజ్‌భవన్ వర్గాలు శనివారం ఓ ప్రకటన విడుదల చేశాయి.

కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన డిప్యూటీ సీఎం

సాలూరు: పార్వతీపురం మన్యం జిల్లా సాలూరుకు వ్యక్తిగత పనుల నిమిత్తం శనివారం వచ్చిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి సాలూరులో సాదర స్వాగతం పలికారు. కలెక్టర్ నిషాంత్‌కుమార్, జేసీ గోవిందరావు తదితరులు కేంద్రమంత్రిని కలిసినవారిలో ఉన్నారు.

నిరుద్యోగులకు సీఎం సంక్రాంతి కానుక

▶ మొదటి పేజీ తరువాయి

ఎన్నికలకు ముందు ఏ హామీలిచ్చారో వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలుచేశారని ఆయన గుర్తుచేశారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల సమస్యలను అతి దగ్గరగా చూసి వాటిని వంద శాతం అమలుచేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగన్ రికార్డు సృష్టించారన్నారు. మహానేత వైఎస్సార్ హయాంలో ఏపీ అభివృద్ధి బాటపడితే.. ఇప్పుడాయన తనయుడు జగన్ హయాంలో అంతకు రెట్టింపు అభివృద్ధి, సంక్షేమం ఏపీలో జరిగిందన్నారు.

మూడు నెలల క్రితమే వివరాల సేకరణ

మరోవైపు.. అన్ని జిల్లాల్లోను వివిధ మేనేజ్‌మెంట్లలో ఉన్న ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను అందించాలని మూడు నెలల క్రితమే డీఈఓలు, ఆర్జేడీలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీచేసి, వివరాలు సేకరించింది. డైరెక్ట్ నియామకాలకు అనుగుణంగా పోస్టుల రోస్టర్ రిజిస్టర్లతో సహా సమగ్ర సమాచారాన్ని డీఎస్సీ నోటిఫికేషన్ సూచించిన ప్రొఫార్మాలో తీసుకున్నారు. అన్ని అంశాలను క్రోడీకరించి, ఖాళీల ఆధారంగా ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వనుంది.

డీఎస్సీ ప్రకటన హర్షణీయం..

ఇక ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుండటంపై ఏపీ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు సమయం హేమంత్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగుల ఎదురుచూపులకు మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటన ఎంతో ఊరటనిచ్చిందన్నారు.

సామాజికన్యాయాన్ని అమలు చేసిన తొలి సీఎం జగన్

- ఏఐబీసీఎఫ్ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో సామాజిక న్యాయాన్ని తొలిసారిగా అమలు చేసినది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే అని ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ (ఏఐబీసీఎఫ్) చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య చెప్పారు. మాజీ ఎంపీ మధుయాష్కీ నేతృత్వంలో ఏఐబీసీఎఫ్ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య అధ్యక్షతన 20 బీసీ సంఘాలకు చెందిన చెందిన 36మంది ప్రతినిధుల బృందం శనివారం ఢిల్లీలో రాహుల్ గాంధీతో సమావేశమైంది. అనంతరం ఏపీ-తెలంగాణ భవన్‌లో జస్టిస్ ఈశ్వరయ్య మీడియాతో మాట్లాడుతూ 'జాతి జనగణనలో బీసీ కులగణన' అవసరమని, దీనిపై తమకు హామీ ఇవ్వాలని కోరుతూ రాహుల్‌గాంధీతో భేటీ అయ్యామన్నారు. జనగణనలో 'బీసీ కులగణన' అనేది తమ ఎన్నికల అజెండాగా ఉంటుందని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని తెలిపారు. ఇంటింటికీ అక్షింతలు పెడుతున్న బీజేపీ ప్రభుత్వం... ఇంటింటికీ జనగణన చేపట్టడంలో ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు. కులగణనకు రాహుల్‌తోపాటు తమిళనాడు సీఎం స్టాలిన్, బీహార్ సీఎం నితీష్‌కుమార్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ మద్దతు ఇస్తున్నారని చెప్పారు. అయితే దేశంలో సామాజిక న్యాయాన్ని ప్రప్రథమంగా అమలు చేసింది, 50శాతం బీసీలకు చట్టసభల్లో అవకాశం కల్పించినది, బడుగులకు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తున్నది మాత్రం ఏపీలోని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్కటేనని జస్టిస్ ఈశ్వరయ్య తెలిపారు.

సీఎం జగన్ ఇంట నేడు సంక్రాంతి సంబరాలు

- గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుకల నిర్వహణ
- పూర్తిగా పల్లె వాతావరణం.. అభివృద్ధి కార్యక్రమాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు
- ప్రభుత్వ విప్ చెవిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు



సంక్రాంతి వేడుకలకు ముస్తాబవుతున్న తాడేపల్లిలోని సీఎం జగన్ నివాస ప్రాంగణం

సాక్షి, అమరావతి: ముత్యాల ముగ్గులు, మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంట నేడు సంక్రాంతి శోభ వెల్లివిరియనుంది. రైతులు, పల్లె ప్రజలతో కలిసి ఏటా సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవడం సీఎం జగన్‌కు ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించనున్నారు. నవరత్నాలతో ముఖ్యమంత్రి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించిన నేపథ్యంలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రాలు, మెడికల్ కాలేజీ, నాడు-నేడు స్కూల్, పాల కేంద్రం నమూనాలు, ఎడ్లబండ్లు, గ్రామీణ ఇళ్లతో పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లుచేశారు. హైదరాబాద్ నుంచి వచ్చిన కళాకారులు వీటిని అద్భుతంగా తీర్చిదిద్దారు. వందేళ్ల క్రితం తిరుమల ఏ విధంగా ఉండేదో అదే తరహాలో ఇక్కడ ప్రత్యేకంగా సెట్టింగ్ ఏర్పాటుచేశారు.

భోగి మంటలతో సంబరాలకు శ్రీకారం..

తొలుత సీఎం వైఎస్ జగన్, భారతమ్మ దంపతులు సంప్రదాయ దుస్తుల్లో భోగి మంటలు వేయటంతో ఆదివారం పండుగ సంబరాలు ప్రారంభమవుతాయి. గంగిరెద్దులకు సారెను సమర్పిస్తారు.

- తిరుమల రహదారి మార్గంలో ఉండే శిలాతోరణం లాంటి సెట్టింగ్ గుండా ముఖ్యమంత్రి దంపతులు గోశాల ప్రాంగణంలోకి అడుగుపెడతారు.
- గోపూజ కార్యక్రమంలో వారిరువురూ పాల్గొంటారు. ఆ తర్వాత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి సంక్రాంతి సంబరాల ప్రాంగణంలోకి అడుగుపెడతారు.
- ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారుల ప్రదర్శనలు కూడా ఏర్పాటుచేశారు. ప్రభుత్వ విప్ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి పర్యవేక్షణలో ఈ సంబరాలు నిర్వహిస్తున్నారు.

సీఎం జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో పల్లెలన్నీ కళకళ



సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని.. గ్రామానికి నూతన శోభను తెచ్చే పర్వదినమని.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే రోజని ఆయన అన్నారు. అంతేకాక, పల్లెల పండుగ.. రైతుల పండుగ.. మన పాడిపంటల పండుగ, ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లి, తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలువ ఇచ్చే పెద్ద పండుగని ముఖ్యమంత్రి జగన్ అభివర్ణించారు. భోగి మంటలు.. రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్లు, పైరుపచ్చల కళకళలు, రైతు లోగిళ్లలో ధాన్యం రాశులు, పిండి వంటల ఘుమఘుమలు, బంధుమిత్రుల సందళ్లతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు.

పల్లెలన్నీ మళ్లీ కళకళ..

ఇక మనందరి ప్రభుత్వం ఈ 56 నెలల్లోనే ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు, ప్రభుత్వ బడి, ప్రభుత్వాసుపత్రిలో నాడు-నేడు, ఇంగ్లీషు మీడియం స్కూళ్లు, బ్రాడ్‌బాండ్ సదుపాయంతో డిజిటల్ లైబ్రరీలు, ఒక్క రూపాయి లంచం, వివక్ష లేకుండా ప్రజలకు రూ.2.46 లక్షల కోట్ల డీబీటీ.. ఇంటింటికీ, ప్రతి పేద సామాజికవర్గానికి చరిత్రలో ఎన్నడూలేనంతగా అందిన లబ్ధి.. ఇలా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో పల్లెలు మళ్లీ కళకళలాడేందుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని జగన్ తెలిపారు. అలాగే.. ఇంటింటా, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలోనూ, ప్రతి మారుమూల పల్లెలోనూ, ప్రతి ఒక్క సామాజికవర్గంలోనూ.. నిన్నటి కంటే నేడు, నేటి కంటే రేపు, రేపటి కంటే భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించగలమన్న భరోసా ఇవ్వగలిగితేనే ఇంటింటా సంక్రాంతి అని నమ్ముతూ ఆచరిస్తున్న ప్రభుత్వమిదని ఆయన పేర్కొంటూ రాష్ట్ర ప్రజలందరికీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయ చేయువాడనియు నమ్మవలెను గదా!

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు పుష్య మాసం, తిథి: శు.తదియ ప.12.19 వరకు, తదుపరి చవితి, నక్షత్రం: ధనిష్ఠ ప.2.50 వరకు, తదుపరి శతభిషం, వర్జ్యం: రా.9.34 నుండి 11.02 వరకు, దుర్ముహూర్తం: సా.4.16 నుండి 5.04 వరకు, అమృతఘడియలు: లేవు. భోగి పండుగ.

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం : 5.40
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

రామ్... భీమ్... యుగధర్మం!

జనతంత్రం



వర్ధెల్లి మురళి


బాలరాముని అయోధ్య మందిరం ఇప్పుడు అంతర్జాతీయ వార్తగా మారింది. ఇక వచ్చే వారం రోజులైతే నిజంగానే ''అంతా రామమయం, ఈ జగమంతా రామమయం. సోమ సూర్యులును సురలు తారలును ఆ మహాంబుధులు అవనీజంబులు అంతా రామ మయం''. ఏదో ఒక రూపంలో రామాయణ కావ్యం లేని వాఙ్మయం ఆసియా దేశాల్లో ఎక్కడా లేదు. భారతీయ సంతతి ప్రజలు నివాసముండని దేశాలు ఈ భూఖండంలో ఒకటో రెండో కంటే ఎక్కువ ఉండకపోవచ్చు. రామాయణం భారతీయుల జీవన విధాన పారాయణంగా మారినందువల్ల ఆ సంప్రదాయాన్ని మనవాళ్లు దేశదేశాలకూ మోసుకొని వెళ్లారు.

రామనామం పవర్ ఏమిటో బీజేపీ వాళ్లకు తెలిసినంతగా మరే రాజకీయ పార్టీకీ తెలియదు. మన దేశంలోని ఆబాల గోపాలాన్ని టెలివిజన్ ఛానెళ్ల ముందు కూర్చోబెట్టిన తొలి దృశ్య కావ్యం కూడా రామాయణమే. ఒక దశలో లోక్‌సభలో కేవలం రెండే సీట్లు ఉన్న భారతీయ జనతా పార్టీ రామభక్తి రసాన్ని రణవ్యూహంగా మార్చుకున్న తర్వాతనే తొంభై సీట్లకు, మూడంకెలకు, ఆపై ప్రభుత్వ స్థాపన స్థాయికి ఎగబాకింది. ఇప్పుడు ప్రభుత్వంలో బలంగా స్థిరపడిపోయింది. పూర్వం రాజాధిరాజులు, చక్రవర్తులు బలంగా ఉన్నప్పుడే అశ్వమేధ యాగాలు చేసేవారట! శత్రు నిశ్శేషం చేసుకోవడం వాటి లక్ష్యం.

ఇప్పుడు దేశంలో బీజేపీ బలంగానే ఉన్నది. అయినా రామాలయ ప్రతిష్ఠాపనను తన ప్రభుత్వ భుజాల మీదకే ఎత్తుకున్నది. అశ్వమేధయాగం స్థాయిలో ఈ మహా క్రతువుకు నడుం కట్టింది. ప్రతిష్ఠాపన యజ్ఞంలో ప్రధానమంత్రి ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. అందుకు అవసరమైన పదకొండు రోజుల అనుష్ఠానాన్ని కూడా ఆరంభించారు. దీని మీద రకరకాల అభ్యంతరాలు, అభిశంసనలు వస్తున్నాయి. శ్రీరామచంద్రుడు భార్యావియోగ దుఃఖంలో మునిగి ఉన్నప్పుడు వశిష్ఠాది ఋషులంతా పూనిక వహించి ఆయన చేత అశ్వమేధం చేయిస్తారు. రాముడికో అనుమానం వస్తుంది. భార్యావిహీనుడైన తానెట్లా యాగం చేయగలనని ప్రశ్నిస్తాడు. భార్యాసమేతంగానే యజ్ఞ యాగాది క్రతువుల్లో పాల్గొనాలనేది నియమం. శ్రీరామునికి బావ గారైన ఋష్యశృంగ మహాముని ఆయన సందేహాన్ని నివృత్తి చేస్తాడు. బంగారంతో భార్య విగ్రహాన్ని చేయించి పక్కన పెట్టుకొని యజ్ఞం పూర్తి చేయొచ్చని తరుణోపాయం చెబుతాడు. త్రేతాయుగంలోనే అవసరాన్ని బట్టి విరుగుడు మంత్రాలు అందుబాటులో ఉన్నాయి. కలియుగం చివరి పాదంలో ఇప్పుడుండవా? కనుక ఆ విషయంలో మోదీపై అభ్యంతరాలు చెల్లవని శ్రీరామ వర్సెస్ అదర్స్ కేసులో ఋష్యశృంగ న్యాయమూర్తి తీర్పు స్పష్టం చేస్తున్నది.

శ్రీరామచంద్రమూర్తి ఒక మతానికి ప్రతీకా? ఇదొక చర్చనీయాంశం. ఈ దేశంలోని మెజారిటీ ప్రజల అభిమతాన్ని మెప్పించి లబ్ధి పొందడమే బీజేపీ ప్రభుత్వ రాజకీయ ఉద్దేశం కావచ్చు. కాదనడానికి ప్రాతిపదిక లేదు. బాబ్రీ మసీదు కూల్చివేతకు దండయాత్రగానే రామ మంత్రాన్ని బీజేపీ జపించింది. హిందూ ఓటు బ్యాంకును సంఘటితం చేసుకోవాలనే వ్యూహంలో భాగంగానే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఆలయ నిర్మాణాన్ని ఆ పార్టీ చేర్చింది. సరిగ్గా ఇప్పుడు ఎన్నికల వాకిట్లో సాక్షాత్తూ ప్రధానమంత్రి హస్తాల మీదుగా ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగడం వెనుక రాజకీయ కారణాలే ఉంటాయి. కానీ, అది ఎన్నికల హామీయే కనుక నిలబెట్టుకుంటున్నామని బీజేపీ వాదిస్తున్నది.

శ్రీరాముడు హిందూ మతానికి ప్రతీకగా భావిస్తే లౌకిక రాజ్యంలో ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని తలకెత్తుకోవడం భావ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతుంది. అసలు హిందూమతం అంటూ ఒకటున్నదా అనే ప్రశ్న కూడా తరచుగా వినిపిస్తున్నది. ఒక నిర్ధారిత పవిత్రగ్రంథం, ఒక ప్రవక్త లేని జీవన విధానాన్ని మతం అనవచ్చునా? బీజేపీ వాళ్లూ, సంఘ్ పరివార్ వాళ్లూ హిందూమతం అనే మాట కంటే హిందూ ధర్మం అనే మాటనే ఎక్కువగా వాడుతుంటారు. అందుకు కారణం విశ్వాసమైనా కావచ్చు, ఎత్తుగడైనా కావచ్చు. హిందూ ధర్మం అంటే ఏమిటి? అనేది ఇంకో ప్రశ్న. సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ చేసిన విమర్శల నేపథ్యంలో ఈ అంశంపై దేశంలో పెద్ద చర్చే జరిగింది. సనాతనమంటే శాశ్వతమనే అర్థమున్నది. ధర్మం శాశ్వతంగా స్థిరంగా ఉంటుందా? కాలానుగుణంగా మారదా? యుగ ధర్మం అంటారు కదా! అంటే ఏమిటి? ధర్మసంస్థాపనార్థాయ



శ్రీరామచంద్రమూర్తి ఒక మతానికి ప్రతీకా? ఇదొక చర్చనీయాంశం. ఈ దేశంలోని మెజారిటీ ప్రజల అభిమతాన్ని మెప్పించి లబ్ధి పొందడమే బీజేపీ ప్రభుత్వ రాజకీయ ఉద్దేశం కావచ్చు, కాదనడానికి ప్రాతిపదిక లేదు. బాబ్రీ మసీదు కూల్చివేతకు దండయాత్రగానే రామ మంత్రాన్ని బీజేపీ జపించింది. హిందూ ఓటుబ్యాంకును సంఘటితం చేసుకోవాలనే వ్యూహంలో భాగంగానే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఆలయ నిర్మాణాన్ని ఆ పార్టీ చేర్చింది. సరిగ్గా ఇప్పుడు ఎన్నికల వాకిట్లో సాక్షాత్తూ ప్రధానమంత్రి హస్తాల మీదుగా ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగడం వెనుక రాజకీయ కారణాలే ఉంటాయి. కానీ, అది ఎన్నికల హామీయే కనుక నిలబెట్టుకుంటున్నామని బీజేపీ వాదిస్తున్నది. శ్రీరాముడు హిందూ మతానికి ప్రతీకగా భావిస్తే లౌకిక రాజ్యంలో ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని తలకెత్తుకోవడం భావ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతుంది. అసలు హిందూమతం అంటూ ఒకటున్నదా అనే ప్రశ్న కూడా తరచుగా వినిపిస్తున్నది. ఒక నిర్ధారిత పవిత్రగ్రంథం, ఒక ప్రవక్త లేని జీవన విధానాన్ని మతం అనవచ్చునా? బీజేపీ వాళ్లూ, సంఘ్ పరివార్ వాళ్లూ హిందూమతం అనే మాట కంటే హిందూ ధర్మం అనే మాటనే ఎక్కువగా వాడుతుంటారు. అందుకు కారణం విశ్వాసమైనా కావచ్చు, ఎత్తుగడైనా కావచ్చు.

సంభవామి యుగేయుగే అన్నాడు కృష్ణ భగవానుడు. ప్రతి యుగంలోనూ ధర్మాన్ని కాపాడేందుకు తాను అవతరిస్తానని భావం. అంటే యుగధర్మాన్ని కాపాడేందుకు అవతరించడమా లేక శాశ్వత ధర్మాన్ని రక్షించడానికి ప్రతి యుగంలో అవతరించడమా?

'రామో విగ్రహవాన్ ధర్మః' అని శ్రీరామచంద్రుడిని ప్రశంసిస్తారు. ధర్మానికి ఒక రూపం ఇస్తే అది రాముడిలా ఉంటుందనీ, రాముడు ధర్మ స్వరూపుడనే అర్థంలో! పైగా ఈ మాట అన్నది ఎవరో కాదు. శ్రీరాముని శత్రు శిబిరంలోని వాడైన మారీచుడు. శ్రీరాముడు వరాలిచ్చిన దేవుడు కాదు. ఆపద మొక్కులవాడూ కాదు. ఒక మనిషి. స్వయంగా కోరి కష్టాలను అనుభవించినవాడు. ఋజు ప్రవర్తన కలిగినవాడు. తండ్రి మాటను తలదాల్చినవాడు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేవాడు. ఒక్కరితోనే జీవన సాహచర్యమని నమ్మినవాడు, ఒక రాజుగా ప్రజాభిప్రాయాన్ని మన్నించినవాడు. శిష్టరక్షణకు దుష్టశిక్షణకు వెనుకాడనివాడు. ఈ రకంగా తన జీవితాన్ని ఒక పాఠంగా ఈ సమాజానికి అందించినవాడు కనుకనే ఆయనను ధర్మస్వరూపుడని కీర్తించారు. భారతీయులపై రామాయణ ప్రభావం మత విషయాల కంటే సాంస్కృతిక రంగంలోనే ఎక్కువ. సామాజిక కట్టుబాట్లపైన, నైతిక నియమాలపైన, మన సాహిత్యం, సంగీతం, కళలు, నాట్యంపైనా రామాయణం ముద్ర ఉన్నది. ధర్మం, కర్మ, జీవిత పరమార్థం వంటి అంశాలు మన తాత్వికతను పరిపుష్టం చేశాయి. మన పాత్రను సక్రమంగా ఎలా అర్థం చేసుకోవాలో రామాయణం చెబుతుంది. నమ్మిన మార్గంలో సవాళ్లు ఎదురైనా ఎలా ముందుకు వెళ్లాలో రామాయణం బోధిస్తుంది.

లోతుగా పరిశీలిస్తే శ్రీరాముని పాత్ర భారతీయ సమాజంపై వేసిన ముద్ర మతపరమైనదిగా కనిపించదు. ధార్మికమైనది, సాంస్కృతిక పరమైనదిగానే కనిపిస్తుంది. కాకపోతే శ్రీరాముడికి బీజేపీ–సంఘ్‌పరివార్ కొంత రాజకీయం పులమడంతో ఈ కార్యక్రమం మీద మతం రంగు పడింది. ఆలయ నిర్మాణం పూర్తి కాకుండానే ప్రాణప్రతిష్ఠ ఏమిటని మతపెద్దలే కొందరు పెదవి విరుస్తున్నారు. కొద్దిరోజుల్లో దివ్యమైన సందర్భం శ్రీరామనవమి ఉండగా ఎందుకీ తొందరపాటని విసుక్కుంటున్న వారు కూడా ఉన్నారు. శంకరాచార్యుల వంటి శైవ కూటమి పెద్దలు కార్యక్రమాన్ని అభిశంసిస్తున్నారు. లౌకిక వాదుల విమర్శలు సరేసరి! బీజేపీ, సంఘ్ పరివార్‌ల మూడు దశాబ్దాల కృషి అయోధ్య రామమందిరం. ఇన్నాళ్ల శ్రమను ఎన్నికల్లో గిట్టుబాటు చేసుకోకుండా ఎలా ఉంటాయి?

శ్రీరాముడి ఆదర్శాలన్నీ త్రేతాయుగానికి సంబంధించినంత వరకు ధర్మబద్ధమే కావచ్చు. యుగాన్ని బట్టి కొన్ని ధర్మాలు మారుతాయి. వేదవేదాంగాల వంటి శ్రుతులు చెప్పిన విషయాలు నిత్య సత్యాలనీ, మనుస్మృతి వంటి స్మృతులు పెట్టిన నియమాలు కాలాన్నిబట్టి మారుతాయనీ పండితులు చెబుతారు. శ్రీరాముడు చేసిన కొన్ని పనులు ఆ తర్వాతి యుగాలకు సమ్మతమయ్యేవి కావు. బహుశా ఆ కాలంలో కూడా అసమ్మతి గళాలున్నా రామాయణంలో వినిపించలేదేమో. వర్ణాశ్రమ ధర్మాన్ని ధిక్కరించి తపస్సు చేస్తున్న శూద్ర శంబూకుని తలను శ్రీరాముడు తెగనరికాడు. ఒకే ఒక్కడి మాటకు ప్రజాభిప్రాయమనే ముద్రవేసి సీతమ్మను అడవులకు పంపించాడు. రావణుడి చెర నుంచి విడిపించినప్పుడు ఆమె శీల పరీక్షకు ఆదేశించాడు. ఇవన్నీ ఏ యుగంలోనూ ఆదర్శాలు కాబోవు.

ప్రజా క్షేమం కోరే పరిపాలన, మాట తప్పని వ్యక్తిత్వం, సవాళ్లకు తలవంచకుండా కర్తవ్యాన్ని నిర్వహించడం, ఏక పత్నీవ్రతం వంటి రామయ్య సుగుణాలు సర్వకాల సర్వావస్థల్లోనూ ఆదర్శంగా నిలబడతాయి. అటువంటి ఆదర్శాలకు గుర్తుగా భవ్యమైన రామమందిరం రాజకీయాలకు అతీతంగా ప్రారంభమైతే ఎవరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ఠకు సరిగ్గా మూడు రోజుల ముందే ఆంధ్రప్రదేశ్‌లో మరో గొప్ప విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగబోతున్నది. శ్రీరాముడు త్రేతాయుగ ధర్మానికి, కొన్ని శాశ్వత మానవీయ విలువలకు సంకేతమైతే, ఈ ప్రజాస్వామ్య యుగ ధర్మాన్ని క్రోడీకరించి, రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథ రచనకు నేతృత్వం వహించినవాడు డాక్టర్ బాబాసాహెబ్

రామాలయం లేని ఊరు ఉండదనేది యాభయ్యేళ్ల కిందట తెలుగునాట తరుచుగా వినిపించిన నానుడి. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి, షిర్డీ సాయిబాబా, అయ్యప్ప స్వామి విజృంభించడంతో ఇప్పుడు ఆ నానుడి వినిపించడం లేదు. దళితులు, బలహీన వర్గాల ప్రజలు విద్యావంతులవుతున్నకొద్దీ డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలు కూడా ఊరూరా విస్తరించాయి. ఇప్పుడు ఆయన విగ్రహం లేని ఊరు తెలుగు నాటనే కాదు, దేశంలోనే ఎక్కడా లేదు. ప్రపంచంలోని పలు దేశాల్లో ప్రతిష్ఠాత్మక ప్రదేశాల్లో కూడా అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. అవన్నీ ఒక ఎత్తు. ఇప్పుడు విజయవాడ నగరం నడిబొడ్డున పద్దెనిమిది ఎకరాల స్వరాజ్య మైదాన్‌లో ఆవిష్కృతం కాబోతున్న 'స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్' ఒక ఎత్తు. ప్రపంచంలో ఉన్న అన్ని అంబేడ్కర్ విగ్రహాల కంటే ఇది ఎత్తయినది. 80 అడుగుల పాదపీఠికపై 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నది. మొత్తం కలిపి 210 అడుగులు.
ఆంధ్రప్రదేశ్‌లో పెత్తందారీ వర్గాలపై, ఆ వర్గాలు ఆధిపత్యం వహిస్తున్న వ్యవస్థలపై పేదల పక్షాన వైఎస్ జగన్ ప్రభుత్వం సామాజిక న్యాయపోరాటం చేస్తున్నది. ఆ పోరాటానికి నిరంతర స్ఫూర్తి జ్వలితరూపంగా ఈ విగ్రహం నిలబడబోతున్నది.

అంబేడ్కర్. ఆయన విగ్రహ ప్రతిష్ఠాపన ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా జరగబోతున్నది.

రామాలయం లేని ఊరు ఉండదనేది యాభయ్యేళ్ల కిందట తెలుగునాట తరుచుగా వినిపించిన నానుడి. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి, షిర్డీ సాయిబాబా, అయ్యప్ప స్వామి విజృంభించడంతో ఇప్పుడు ఆ నానుడి వినిపించడం లేదు. దళితులు, బలహీన వర్గాల ప్రజలు విద్యావంతులవుతున్నకొద్దీ డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలు కూడా ఊరూరా విస్తరించాయి. ఇప్పుడు ఆయన విగ్రహం లేని ఊరు తెలుగు నాటనే కాదు, దేశంలోనే ఎక్కడా లేదు. ప్రపంచంలోని పలు దేశాల్లో ప్రతిష్ఠాత్మక ప్రదేశాల్లో కూడా అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. అవన్నీ ఒక ఎత్తు. ఇప్పుడు విజయవాడ నగరం నడిబొడ్డున పద్దెనిమిది ఎకరాల స్వరాజ్య మైదాన్‌లో ఆవిష్కృతం కాబోతున్న 'స్టాచ్యూ ఆఫ్ సోషల్ జస్టిస్' ఒక ఎత్తు. ప్రపంచంలో ఉన్న అన్ని అంబేడ్కర్ విగ్రహాల కంటే ఇది ఎత్తయినది. 80 అడుగుల పాదపీఠికపై 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నది. మొత్తం కలిపి 210 అడుగులు.

ఆంధ్రప్రదేశ్‌లో పెత్తందారీ వర్గాలపై, ఆ వర్గాలు ఆధిపత్యం వహిస్తున్న వ్యవస్థలపై పేదల పక్షాన వైఎస్ జగన్ ప్రభుత్వం సామాజిక న్యాయపోరాటం చేస్తున్నది. ఆ పోరాటానికి నిరంతర స్ఫూర్తి జ్వలితరూపంగా ఈ విగ్రహం నిలబడబోతున్నది. సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛా ప్రజాస్వామిక యుగధర్మాలు. ఈ ధర్మాలకు రాజ్యాంగ రచనలో పెద్దపీట వేయడమే కాదు, ప్రజాశ్రేణుల్లో వాటిపై అవగాహన కల్పించడంలోనూ ఆయన కృషి చేశారు. కులవ్యవస్థ విచ్ఛిన్నం కాకుండా నిజమైన సమానత్వం సిద్ధించదని బోధించాడు. దేశ ప్రజలందరికీ సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం చేకూర్చడం, భావ ప్రకటనా, ఆరాధనా స్వేచ్ఛలను ప్రసాదించడం, అందరికీ సమాన అవకాశాలు, సమాన గౌరవాలు కల్పించడమే ధ్యేయంగా రాజ్యాంగాన్ని అంబేడ్కర్ నేతృత్వంలోని ముసాయిదా కమిటీ రూపొందించింది.

ఆ రాజ్యాంగాన్ని తు.చ. తప్పకుండా అమలు చేయడానికి పూనుకోవడమే నేరంగా భావించిన ఆంధ్రప్రదేశ్ పెత్తందారీ వర్గం జగన్ ప్రభుత్వంపై యుద్ధాన్ని ప్రకటించింది. యెల్లో మీడియా చానళ్లు రోజుకు 20 గంటల సమయాన్ని, పత్రికలు ముప్పావు భాగం స్థలాన్ని జగన్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడానికి వినియోగిస్తున్నాయి. అవకాశవాద పొత్తులతో ప్రజా ప్రభుత్వాన్ని ఓడించడానికి కుట్రలు చేస్తున్నాయి. డబ్బులు వెదజల్లుతున్నాయ్. మీడియా–సోషల్ మీడియాల విషప్రచారాలు చాలవని వేలాదిమందిని దినవేతనంపై సమీకరించి వారి ద్వారా కూడళ్లలో విషప్రచారానికి పాల్పడుతున్నాయి. కానీ సమానత్వం ఈ యుగధర్మం. ధర్మంపై అధర్మం గెలవదు. యుగయుగాల సందేశం ఇదే!

vardhelli1959@gmail.com

సోనియా గాంధీ (కాంగ్రెస్)
రాయని డైరీ

మాధవ్ శింగరాజు

"ఢిల్లీలో కోతుల బెడద ఎక్కువైంది ఖర్గేజీ.." అని నేను అన్నప్పుడు.. ఖర్గేజీ నా వైపు నవ్వుతూ చూసి, "ఒక్క ఢిల్లీలోనే కాదు సోనియాజీ... దేశంలోని అన్ని ప్రాంతాలలో ఈమధ్య కోతులు కాంపౌండ్‌లు దాటుకుని లోపలికి వచ్చేయడం ఎక్కువైంది..." అన్నారు!

రాహుల్ నా పక్కనే సెల్‌ఫోన్ చూసుకుంటూ కూర్చున్నాడు. ఫోన్ చూసుకుంటూనే చిన్న చిన్న విరామాలతో తనలో తను నవ్వుకుంటున్నాడు.

రాహుల్ పక్కన అధీర్ రంజన్ ఉన్నారు. ఆయన చేతిలోనూ సెల్‌ఫోన్ ఉంది కానీ, ఆయన నా వైపు, ఖర్గేజీ వైపు చూస్తున్నారు.

"కౌంటర్ ఎలా ఇద్దాం సోనియాజీ..." అని అడిగారు అధీర్.

"కోతులకు కౌంటర్ ఏమిస్తాం?!" అన్నట్లు చూశాన్నేను.

"అంతే కదా ఏమిస్తాం" అన్నారు ఖర్గేజీ.

"మేడమ్‌జీ... నేనంటున్నది కోతుల గురించి కాదు. అయోధ్యకు రమ్మని మనకు ఇన్విటేషన్ ఇచ్చినవాళ్లు అక్కడితో ఆ సంగతి మర్చిపోకుండా... 'అయోధ్యకు రాలేము' అని



మనం అన్నందుకు ఎందుకిలా దేశవ్యాప్తంగా విధ్వంసం సృష్టిస్తున్నారు..." అన్నారు అధీర్.

"విధ్వంసమా!" అని పెద్దగా నవ్వారు ఖర్గేజీ. ఆ నవ్వుకు సడన్‌గా రాహుల్ ఉలిక్కి పడ్డాడు!

"అవును విధ్వంసమే.. ఇటు చూడండి.." అంటూ అధీర్ నవ్వుతూ, సెల్‌ఫోన్‌లో తను చూస్తున్న వీడియో క్లిప్‌ని మాకు చూపించారు.

కోతులు సృష్టిస్తున్న విధ్వంసం అది! జనాన్ని రక్కుతున్నాయి. నెత్తిపైకెక్కి తొక్కుతున్నాయి. ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. బాల్కనీలోని పూలకుండీలను ఎత్తిపడేస్తున్నాయి. కిచెన్‌లో దూరి పోపు డబ్బాలను దొర్లిస్తున్నాయి. దూలాలకు వేలాడుతూ కిచకిచమంటున్నాయి. పళ్లేలను గరిటెల్తో టపాటపా కొడుతున్నాయి. కొన్ని కోతులు సరాసరి దేవుడి గదిలోకి దూరాయి. అక్కడితో వీడియో ఆగిపోయింది!

"ఈ క్లిప్‌కి పార్ట్–2 లేదా రాహుల్‌జీ? దేవుడి గదిలోకి వెళ్లి కోతులు అక్కడేం చేశాయో..." అని మళ్లీ పెద్దగా నవ్వారు ఖర్గేజీ.

"ఏం చేస్తాయి! భక్తితో చేతులు జోడించి ఉంటాయి. గంట కనిపిస్తే గణగణమనిపించి ఉంటాయి. కొబ్బరి చిప్ప ఉంటే చేతికి అందుకుని ఉంటాయి..." అన్నారు అధీర్. అన్నారు కానీ నవ్వుతూ అనలేదు. కోపంగా అన్నారు. ఎవరి మీది కోపమో ఆయన కోతుల మీద చూపిస్తున్నట్లుగా అనిపించింది.

అధీర్‌ను ఆయన ఉన్న మూడ్ నుంచి బయటికి రప్పించేందుకు... "ఏమైంది అధీర్?" అని అడిగారు ఖర్గేజీ. "అవును ఏమైంది అధీర్?" అని నేనూ అడిగాను.

అధీర్ తన దగ్గరున్న క్లిప్పులు చూపించారు! కాంగ్రెస్ యాంటీ–హిందూ అని, అందుకే అయోధ్య ఇన్విటేషన్‌ని విసిరిపారేసిందనీ, శ్రీరాముణ్ణి కాంగ్రెస్ బాయ్‌కాట్ చేసింది కనుక 2024 ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ని బాయ్‌కాట్ చేస్తారనీ... నలిన్ కోహ్లీ, జైవీర్ శేర్గిల్, మనోజ్ తివారీ, సదానంద గౌడ, అనురాగ్ ఠాకూర్, స్మృతీ ఇరానీ.. రకరకాలుగా చేసిన కామెంట్‌లు ఆ క్లిప్పుల్లో ఉన్నాయి!

"ఇంత దారుణమా!! వీళ్లనేమనాలి అధీర్?" అన్నాను.

"ఏదో ఒకటి అనాలి సోనియాజీ..." అన్నారు అధీర్.

"ఏమీ అనక్కర్లేదు. మోదీ అండ్ టీమ్ అంటే సరిపోతుంది..." అని నవ్వారు ఖర్గేజీ.

రాహుల్‌కు పిలుపు రాలేదు కనుక తన లోకంలో తను హ్యాపీగా ఉన్నాడు. నేను, అధీర్, ఖర్గేజీ కూడా హ్యాపీగా ఉండటం కోసం ఎదురు చూశాం. కానీ పిలుపు వచ్చి పడింది! అయినా పిలుపొచ్చిందని వెళ్లాలనేముంది?

ఎవర్ని పిలవాలి, ఎవర్ని పిలవకూడదు అనే ఇంగితం అవతలి వాళ్లకు ఉన్నప్పుడు... ఎవరు పిలిస్తే వెళ్లాలి, ఎవరు పిలిస్తే వెళ్లకూడదు అనే ఇంగితజ్ఞానం ఇవతలి వాళ్లకు ఉండకూడదా?!

ఎప్పుడు లేస్తామన్నదీ కీలకమే!

విశ్లేషణ



డా॥ కె. బి. గోపాలం

మా పక్కింటాయన నేను నిద్రలేచే సమయానికి చక్కగా స్నానం ముగించుకొని మరి కొన్ని పనులు కూడా చేసి ఆనాటి పనికి సిద్ధంగా ఉంటాడు. అసలు మొదటి నుంచి త్వరగా నిద్రకు ఉపక్రమించి, పొద్దున్నే త్వరగా లేచే వాళ్ళు, ఆరోగ్యంగానూ, ఆనందంగానూ ఉంటారని చెబుతారు. అయితే అందరికి ఆ రకంగాఉండడం వీలు కాదు. కొంతమంది రాత్రి చాలాసేపు వరకు పని చేసి, ఉదయాన కొంచెం నెమ్మదిగా నిద్ర లేస్తారు. ఈ రకం తేడాలను పరిశోధకులు 'క్రోనోటైప్' అని గుర్తిస్తుంటారు. వారు మాత్రం త్వరగా నిద్రలేచేవారు గొప్పవారు, మిగతావారు కారు అన్న విషయాన్ని అంత సులభంగా అంగీకరించరు.

అన్నిటికన్నా ముందు గుర్తించవలసిన విషయం మరొకటి ఉంది. కనీసం 60 శాతం మంది అటు రాత్రి పని చెయ్యరు, ఇటు ఉదయాన త్వరగా లేవరు. వాళ్ళ పద్ధతి రెండు పద్ధతుల కలగలుపుగా ఉంటుంది. క్రోనోటైప్స్ అన్నది కేవలం నిద్రకు ఉపక్రమించడం, ఉదయాన నిద్ర లేవడం అన్న లక్షణాల మీదనే ఆధారపడి లేదు అంటున్నారు పరిశోధ కులు. ఇంగ్లీష్‌లో రాత్రి పనిచేసే వాళ్లను గుడ్లగూబలు, త్వరగా నిద్రలేచే వాళ్ళను భరత పక్షులు అంటారు. ఈ తేడాలకు రకరకాల కారణాలు ఉంటాయి. కొన్ని ఉద్యోగాలలో రాత్రి పని చేయవలసి వస్తుంది. కొంత మందికి అవసరం ఉండదు.

పరిశోధకులు చెబుతున్న ప్రకారం సాధారణంగా ఆడవాళ్ళు రాత్రి ఎక్కువసేపు మెలకువగా ఉంటారు. మగవాళ్లు ఎక్కువగా ఉదయాన త్వరగా లేస్తారు అనే అర్థం అవుతున్నది. ఈ తేడాలకు మరొక కారణంగా వయసు కూడా ఉంది. కుర్రవాళ్లు గబ్బిలాలుగా రాత్రి ఎక్కువ సేపు మేల్కొంటారట. వయసు పెరుగుతున్న కొద్దీ, త్వరగా పడుకుని త్వరగా లేవడం అలవాటు అవుతుందట. ఇంతకు నిద్ర, మెలకువల కారణంగా ఆనందంగా బతకడం గురించి చాలా పరిశోధనలు జరిగాయి. ఉదయాన త్వరగా లేచేవారు దినమంతా హుషారుగా, సాధార ణంగా ఆనందంగా ఉంటారు. టర్కీలోని ఒక విశ్వవిద్యాలయంలో జరిగిన పరిశోధనలో త్వరగా నిద్ర లేచే వాళ్ళు ఎక్కువ ఆనందంగా ఉన్నట్టు తేలింది. విద్యార్థులు త్వరగా నిద్ర లేస్తే పరీక్షల్లో మంచి మార్కులు సంపాదిస్తున్నారు అని కూడా తెలిసింది.

విద్యార్థులలో 26.6 శాతం మంది గబ్బిలాలు (అంటే రాత్రి ఎక్కువ సేపు మెలకువగా ఉంటారు). అటువంటి వారికి ఆనందం తక్కువగా ఉండట. భరత పక్షులు అనిపించుకున్న పిల్లలు చురుకుగా ఉన్నారట. ఈ మధ్య ఒక జర్మన్ యూని వర్సిటీ పరిశోధనలో



త్వరగా నిద్రలేచే వాళ్ళకు జీవితాలలో మంచి సంతృప్తి ఉంటుంది అని తెలిసింది. ఇక రాత్రి ఎక్కువ కాలం మెలకువ ఉండేవారిలో డిప్రెషన్, కాలానుగుణంగా మరికొన్ని మానసిక సమస్యలు, మత్తు పదార్థాల వాడకం వంటి సమస్యలు కనిపించాయి. విషయం అనుకున్నంత సజావుగా లేదు. రాత్రి ఎక్కువ కాలం మెలకువగా ఉన్న వాళ్లు, అసలు తక్కువ కాలం నిద్రపోతున్నట్టు తెలుస్తున్నది. త్వరగా నిద్రలేవడం కన్నా నిద్ర సమయం ఎక్కువ సమస్యగా ఉంటున్నది. త్వరగా నిద్రలేచే వారికీ తమ మీద తమకు మంచి నియంత్రణ ఉన్నట్టు కూడా కనిపించింది.

ఇంతకు నిద్రలో ఈ తేడాలు అసలు ఏ కారణంగా మొదలవుతాయి? సహజంగా ఉన్న ఈ పరిస్థితిని ప్రయత్నించి మార్చడానికి వీలు కుదురుతుందా అన్నది మరో ప్రశ్న. ఈ అంశం గురించి వార్విక్ విశ్వవిద్యాలయంలో వివరంగా పరిశోధనలు జరిగాయి. అక్కడ తమను తాము చక్కని క్రమశిక్షణతో నియంత్రించుకోగల వారు త్వరగా పడుకొని త్వరగా నిద్రలేస్తారు అని గమనించారు. అసలు వ్యక్తిత్వంలో స్వయం నియంత్రణ, చక్కని క్రమపద్ధతి, ఆశాభావం ఉంటే నిద్ర వారి నియంత్రణలో ఉంటుంది అని గమనించారు. ఇక సులభంగా మనసును బయటపెట్టి గలగలా మాట్లాడే వారు, రహస్యాలు దాచుకోకుండా ఉండేవారు రాత్రి ఎక్కువ కాలం మెలకువగా ఉంటున్నారని గమనించారు. జన్యుపరంగా వ్యక్తిత్వ లక్షణాలు వచ్చేవారు, దాని ఆధారంగా నిద్ర విషయంగా కూడా తేడాలు కనబరుస్తారని తెలిసింది.

అన్నిటికీ మించి మరొక్క విషయం గుర్తించాలి. క్రోనోటైప్స్ అంటే గుడ్లగూబలు (రాత్రి పని చేసేవారు), భరత పక్షులు (త్వరగా నిద్రలేచే వారు) అన్న లక్షణాలు, శిలాక్షరాలుగా గట్టిగా నిలిచి ఉండవు అంటున్నారు. ఈ పరిస్థితి జన్యుపరంగా కాక మరెన్నో లక్షణాల కారణంగా స్థిరమవుతుంది. కేవలం జన్యు కారణాల వల్లనే కాక నిద్ర తీరు మీద మరెన్నో ప్రభావాలు ఉన్నాయి. కనుక ఈ లక్షణాలు కొంత ప్రయత్నిస్తే మారే అవకాశం కూడా ఉంటుంది అంటున్నారు పరిశోధకులు. త్వరగా నిద్ర లేవదలుచుకున్నవారు, రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు, ఫోన్, కంప్యూటర్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలతో ఎక్కువగా పని చేయకుండా ఉండటం మంచిది అంటున్నారు. ఉదయాన త్వరగా నిద్ర లేచినందుకు చక్కని బహుమతి కూడా ఉండేట్లు ఏర్పాటు చేసుకోవాలని వారి సలహా. నిద్ర లేవగానే హాయిగా వేడి వేడి కాఫీ తాగడం కూడా అటువంటి బహుమతులలో ఒకటి కావచ్చు. లేదంటే త్వరగా లేచినందుకు హాయిగా వాకింగ్‌కు వెళ్లి రావచ్చు.


వార్సా యూనివర్సిటీలో ఈ అంశం గురించి మరికొన్ని పరిశోధనలు జరిగాయి. ఋతువుల ప్రకారం కూడా నిద్రపోయే విషయంలో మార్పులు వస్తాయి అని అక్కడ గమనించారు. దినమంతా చురుకుగా పని చేయాలి, బ్రతుకులో మంచి గమ్యాలు ఉండాలి. అప్పుడు సమయానికి నిద్ర వస్తుంది. కావాలనుకున్నప్పుడు మెలకువ కూడా వస్తుంది. అది చివరగా అర్థం చేసుకోవాల్సిన సూత్రం.

వ్యాసకర్త సైన్స్ రచయిత

ప్రభావ సంక్రాంతి

ముగ్ధ మోమున పూచిన ముద్దబంతులట్లు
మోహనాంగిని చూసిన కోడె వయసట్లు
పల్లెవాకిళ్లందు పంట భాగ్యం పైన
తొలి పొద్దు నీరెండ తొలకరించ
పొగమంచు చీరంచు తెలిమబ్బుగా మెరయ
లేత మామిడి పూత సిగపూలుగా విరియ
తరుణమందారాలు నొసట కుంకుమగ నరయ
సెలయేటి తీరాన చెంగు నవరించి
పల్లెపడుచై కదిలె ప్రాభాత సంధ్య
కోనేట స్నానించు యింతి సొగసులు గాంచి
యీసు పడి ముడుచుకొను యెర్ర కలువట్లు
ధనుర్మాసపు చలిని తానోపగా లేక
ప్రియుని సందిటనొదుగు పూబోణియట్లు
నగర వీధుల వీడి పల్లెపట్టుల జేరి
తరువులందున దాగె హేమంతఋతువు
ఎదలోన కదలాడు వలపు వీచికలేవో
కెమ్మోవి పైనుండి క్రొవ్విరులై జారి
సిగ్గు సింగారాల రంగవల్లులై దీర్చ
గొబ్బిపాటగ పొంగె కన్నె మనసు
చేనుకుప్పలు నూర్చి ధాన్యరాసుల గొలిచి
శ్రమజీవి సైరకుని సొరు జూచి
సమరాన వెనుజూపు భీరువటుల
చలిమంట సిగ్గుతో చల్లబడగ
చెమటచుక్కలె సిరుల జల్లులు కాగ
పులకరించిన పుడమి వరములిడగ
ముంగిళ్ల లోగిళ్ల పసిడి పంటలు నిండ
కనుకొలకులందు కాంతి రేఖలు దాల్చి
పౌష్య లక్ష్మిని గొలిచె రైతు గృహిణి
పంచగవ్యముల నర్పించి పంచభూతముల నర్చించి
పితృదేవతలు సంతృప్తిజెంద, తనియార
జానపదుల దానమొసగి శుభకామనలందె సంకురాతిరి పల్లె.

– పి.వి. నరసింహారావు । 94410 14411



In a world gone tame, the new Sonet is here to set you free. Sleek in design, throbbing with power, gloriously polished and spacious on the inside; it's packed with tech & features you'll be hard-pressed to find anywhere else in the segment. So, climb into the new Sonet and let your wild side come out to play.

Technology. Redefined. Leading the segment, yet again.

Star Map LED Connected Tail Lamps



make the rear look impressive and distinctive as you drive away

26.03 cm (10.25") HD Touchscreen Navigation + 26.04 cm (10.25") Full Digital Cluster



offer detailed car information so that you are always in charge

4-Way Power Driver's Seat



helps you get the perfect driving stance and maximum comfort at the touch of a button

360 Degree Camera



keeps you aware of your surroundings at all times

Smart Pure Air Purifier with Virus and Bacteria Protection'



ensures you and your loved ones breathe the cleanest of air inside

Bose Premium 7-speaker System



lets your favourite tracks calm you through the chaos on the streets, with the finest music quality

Safety. Redefined. The beast with 10 Autonomous ADAS Features# + Robust 15 Standard Safety Features across variants

Forward Collision Warning (FCW)




alerts the driver and prevents imminent collision

Forward Collision-Avoidance Assist (FCA)




alerts the driver of imminent collision with a car/ cyclist/ pedestrian ahead, and applies brakes

Lane Departure Warning, Lane Keep & Follow Assist (LDW, LKA & LFA)



alerts the driver whenever the car is out of its lane, and counter steers to keep it centered

High Beam Assist (HBA)



automatically adjusts the high beam/ low beam based on the oncoming vehicle's headlamp intensity

Leading Vehicle Departure Alert (LVDA)



informs the driver if the vehicle in front starts moving and driver does not react

Driver Attention Warning (DAW)



alerts the driver based on driver's attention level

Robust 15 Hi-Safety Package
STANDARD ACROSS ALL VARIANTS

Front Dual Airbags | Front Seat Side Airbags | Side Curtain Airbags | Front Ventilated Seats | ABS (Anti-lock Brake System) with EBD | BAS (Brake Force Assist System) | ESC (Electronic Stability Control) | VSM (Vehicle Stability Management) | HAC (Hill-start Assist Control) | Rear Parking Sensors | ESS (Emergency Stop Signal) | Highline Tyre Pressure Monitor | Speed Sensing Auto Door Lock | Impact Sensing Auto Door Unlock | Front & Rear All Seat 3-point Seat Belts | Seatbelt Reminder - Front & Rear All Seat

Host of Other Wild Features: Electric Sunroof | Find My Car with Surround View Monitoring | Powerful Smartstream G1.0 T-GDi Petrol Engine (88 kW & 6 000 rpm) | Refined 1.5 l CRDi VGT Diesel Engine (85 kW & 4 000 rpm) | Rear Disc Brakes | Advance Kia Connect** with Alexa Home to Car Connectivity | Sleek LED Fog Lamps | LED Ambient Sound Lighting | GT Line & X-Line Differentiated Body Kit | Exclusive Matte Graphite Exterior Color

Kia Service
Connected · Adaptive · Responsive · Engage

3 Years Unlimited km Warranty | Extended Warranty Up to 5 Years | My Convenience Plus Best-in-class Cost of Ownership^^ | Scratch Care Program' | IoT Based Smart Services## | 24x7 | 3 Years Nationwide RSA**

Book now Call 1800 108 5000 | 093195 91407 | Visit www.kia.com | Kia Sonet | kiacare@kiaindia.net | Look for "Kia India" @

Scan to know more

Terms & Conditions Apply. *Ex-showroom price all India. The product & feature images shown in this ad are for representation purpose only. Features and specifications as shown may not be part of standard fitment and may vary. The colors shown are subject to availability and may not be available across all variants and may differ slightly from those shown in this ad. Segment is defined as vehicle with length between 3 990 mm – 3 999 mm and height - 1 570 mm. 'The tests of protection from virus & bacteria are conducted with a defined process, under particular circumstances in a controlled environment and the results may vary. #Available only with GTX+ and X-Line variants. Advanced Driver Assistance System (ADAS) is not a substitute for human eye and driver vigilance. It is an assistance feature that enhances driving experience and safety. Effectiveness of ADAS may vary based on actual situation and all objects around vehicle may not be detected. The driver shall remain responsible for safe, vigilant, and attentive driving. **Kia Connect comes with 3 years free subscription. Amazon Alexa and smartwatch device are not standard car accessories & the customer needs to purchase from a third party. Kia Connect features may vary depending on the variant, device compatibility, software and network availability both in the vehicle and Alexa device. Kia Connect skill is only available in India and can be interacted with in English and Hindi. ^^Computed cumulatively with all benefits from comprehensive coverage. 'Program coverage includes 1 scratch repair free of cost in an ownership period of 12 month from date of sale, applicable for new Sonet retailed up to 30th April, 2024. ##IoT based workshops for live vehicle tracking for digital experience. **RSA coverage across India except Andaman & Nicobar Islands and Lakshadweep. The specifications and features may vary depending on models/ variants. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) reserves the right to make any changes with respect to the trims, colors, specifications, Kia Connect features and other details of any model as mentioned in this brochure or to discontinue any model without prior notice. For more details visit your local Kia dealership. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) urges you to follow traffic rules, these are meant to keep you safe on roads.

FOR INFORMATION CONTACT: ANDHRA PRADESH VIJAYAWADA: SIMHA KIA, PH: 8688836501, ANANTAPUR: MGB KIA, PH: 8333929195, BHIMAVARAM: SIMHA KIA, PH: 8688836544, CUDDAPPAHA: HOSHI KIA, PH: 8688829739, GUNTUR: SIMHA KIA, PH: 8688836566, KAKINADA: KANTIPUDI KIA, PH: 7799740208, KURNOOL: MGB KIA, PH: 8500963906, NELLORE: HOSHI KIA, PH: 8688829718, RAJAHMUNDRY: KANTIPUDI KIA, PH: 7799740208, TIRUPATI: HOSHI KIA, PH: 8688829739, VISHAKHAPATNAM: LAKSHMI KIA, PH: 7997815777, TELANGANA HYDERABAD: AUTOMOTIVE KIA, KONDAPUR, PH: 6309908117, NAGOLE, PH: 6309908118, CAR KIA, JUBILEE HILLS, PH: 7997858880, GACHIBOWLI: PH: 7799906846, MALIK KIA, KUKATPALLY, PH: 7399346666, KARIMNAGAR: MALIK KIA, PH: 7730911111, KHAMMAM: AUTOMOTIVE KIA, PH: 6309908189, MAHBUBNAGAR: AUTOMOTIVE KIA, PH: 9704111425, NALGONDA: AUTOMOTIVE KIA, PH: 6309908183, NIZAMABAD: SUNRISE KIA, PH: 7995944482, SECUNDERABAD: AUTOMOTIVE KIA, PH: 7995999146, WARANGAL: MALIK KIA, PH: 9703433333

INNOCEAN-001/24

‘మెరుపు’ తరంగాల మూలం...

మొదటిసారి చిక్కింది!

ఎఫ్‌ఆర్‌జీ. ఫాస్ట్‌ రేడియో బరస్ట్‌. మెరుపుల్లా అతి తక్కువ సమయం పాటు అలా కదలాడి ఇలా మాయమయ్యే రేడియో తరంగాలు. కానీ, కొద్దిసేపే అయినా అత్యంత శక్తిమంతమైన తమ ఉనికితో అంతరిక్ష శాస్త్రవేత్తలకు చేతి నిండా పని పెడుతుంటాయి. అంతరిక్షంలో నమోదయ్యే రేడియో తరంగాల్లో ఇవే అత్యంత శక్తిమంతమైనవి కూడా. అంతేకాదు, ఈ తరంగాల తాలూకు శక్తి అత్యంత అరుదుగా వెలుతురుగా కూడా పరివర్తనం చెందుతుంటుంది. అప్పుడు కొద్దిసేపు, అంటే కేవలం కొన్ని మిల్లీసెకన్ల పాటు ఏకంగా ఒక గెలాక్సీని తలదన్నే ప్రకాశంతో అలరిస్తాయివి! ఈ మార్మిక తరంగాలు అత్యంత సుదూరాల నుంచి ఉద్గారమవుతున్నాయన్నది మాత్రమే ఇప్పటిదాకా మనకు తెలిసిన సంగతి. వాటి మూలమేమిటో, ఎక్కడి నుంచి ఎలా వస్తున్నాయో తెలుసుకునేందుకు సైంటిస్టులు దశాబ్దాలుగా పట్టు వదలకుండా ప్రయత్నిస్తూనే ఉన్నారు.

– సాక్షి, నేషనల్‌ డెస్క్‌

హబుల్‌ టెలిస్కోప్‌

ఎఫ్‌ఆర్‌బీ20220610ఎ గా పేర్కొంటున్న తరంగాల ఉనికిని తాజాగా గుర్తించింది. ఇప్పటిదాకా గుర్తించిన ఈ తరహా తరంగాల్లో ఇవే అత్యంత శక్తిమంతమైనవని సైంటిస్టులు నిర్ధారించారు. వీటి మూలాన్ని కూడా హబుల్‌ అత్యంత కచ్చితత్వంతో గుర్తించగలగడం అసలు విశేషం! మనకు 250 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న దాదాపు ఏడు గెలాక్సీలు ఏకమయ్యే క్రమంలో ఈ తరంగాలు వెలువడ్డట్టు హబుల్‌ తేల్చింది. అందుకే ఏదో ఒక గెలాక్సీ నుంచి వెలువడే ఎఫ్‌ఆర్‌బీలతో పోలిస్తే ఇవి అపారమైన శక్తికి కేంద్రంగా ఉన్నాయని సైంటిస్టులు నిర్ధారణకు వస్తున్నారు.



విశ్వాంతరాళంలో సుదూరాల నుంచి వెలువడే అపారమైన శక్తి తరంగాలివి. విశ్వం వయసు కేవలం 500 కోట్ల ఏళ్లున్న సమయంలో ఉనికిలో ఉన్న సంక్లిష్టమైన గెలాక్సీల నుంచి వెలువడ్డ తరంగాలు మనకు ఇప్పుడిలా అనుభవంలోకి వస్తున్నాయని సైంటిస్టులు తేల్చారు. వీటిని లోతుగా పరిశీలిస్తే కృష్ణబిలాలు, న్యూట్రాన్‌ స్టార్ల పుట్టుక వంటి కీలక అంతరిక్ష దృగ్విషయాలకు కారణాలు తెలిసే చాన్సుందని వారు చెబుతున్నారు. ఇలాంటి ఎఫ్‌ఆర్‌బీల పుట్టుకకు దారితీసే పరిస్థితులేమిటన్నది మాత్రం ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌ఆర్‌బీ20220610ఎ తరంగాల మూలం వెలుగులోకి రావడం కీలక పరిణామమని నాసా అంటోంది. పలు అంతరిక్ష రహస్యాల గుట్టు విప్పే ప్రయత్నాలకు ఇది మరింత ఊపునిస్తుందని చెబుతోంది.

ఏమిటీ ఎఫ్‌ఆర్‌బీలు...?

‘ఇండియా’కు ఖర్గే సారథ్యం!

కూటమి చైర్‌పర్సన్‌గా నియమిద్దాం

- తాజా వర్చువల్‌ భేటీలో ప్రతిపాదన!
- భాగస్వామ్య పక్షాల్లో ఏకాభిప్రాయం?
- కన్వీనర్‌గా మరోసారి నితీశ్‌ పేరు
- ఆఫర్‌ను తోసిపుచ్చిన బిహార్‌ సీఎం!
- కాంగ్రెస్‌ నేతకే కట్టబెట్టాలని సూచన



న్యూఢిల్లీ/పట్నా/కోల్‌కతా/ముంబై: విపక్ష ‘ఇండియా’ కూటమి చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్‌ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేరు తెరపైకి వచ్చింది. శనివారం జరిగిన కూటమి వర్చువల్‌ భేటీలో ఈ విషయమై భాగస్వామ్య పక్షాల మధ్య ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు సమాచారం. మొత్తం 28 పక్షాల్లో తృణమూల్‌ కాంగ్రెస్, సమాజ్‌వాదీ, శివసేన (ఉద్ధవ్‌) మినహా మిగతా పార్టీల నేతలు వీడియో కాన్ఫరెన్స్‌ ద్వారా భేటీలో పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధత, సీట్ల సర్దుబాటుతో పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా కూటమి సారథిగా ఎవరుండాలన్నదీ చర్చకు వచ్చింది. ఖర్గే సారథ్యానికి నేతలంతా సమ్మతించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కూటమి చైర్‌పర్సన్‌గా ఆయన నియామకం దాదాపుగా ఖరారైనట్టేనని, అధికారిక ప్రకటనే తరువాయి అని చెబుతున్నారు. ఇక కూటమి కన్వీనర్‌ పదవిని నితీశ్‌కు కట్టబెట్టాలన్న భావన వ్యక్తమైనట్టు తెలిసింది. తృణమూల్, సమాజ్‌వాదీలతో చర్చించాక దీనిపై తుది నిర్ణయానికి రావాలని నిర్ణయించారు. కానీ నితీశ్‌ ఆ పదవిపై ఆసక్తిగా లేరని, కాంగ్రెస్‌ నేతకే ఆ బాధ్యత కూడా అప్పగించాలని సూచించారని తెలుస్తోంది. విపక్ష కూటమిలో అంతర్గత పోరుకు ఈ పరిణామాలు తాజా నిదర్శనమంటూ బీజేపీ ఎద్దేవా చేయగా, కన్వీనర్‌తో సహా ఏ విషయంలోనూ కూటమిలో విభేదాల్లేవని ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌ పవార్‌ అన్నారు. భావి కార్యాచరణ ఖరారుకు త్వరలో సమావేశమై మరో దఫా చర్చించాలని కూటమి నేతలంతా నిర్ణయానికి వచ్చారు.

డీకే శుభాకాంక్షలు! : ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి రేసులో చైర్‌పర్సన్, కన్వీనరే ముందుంటారని భావిస్తున్న నేపథ్యంలో ఆ పదవులు ఎవరికి దక్కుతాయన్న దానిపై భాగస్వామ్య పక్షాల్లో ఆసక్తి నెలకొంది. కూటమి తరఫున ప్రధాని అభ్యర్థిగా ఖర్గే పేరును తృణమూల్‌ అధినేత్రి మమతా బెనర్జీ గత భేటీలోనే ప్రతిపాదించడం తెలిసిందే. కాంగ్రెస్‌ నేతను చైర్‌పర్సన్‌ చేసేందుకు జేడీ(యూ) అధ్యక్షుడు, బిహార్‌ సీఎం నితీశ్‌కుమార్‌ కూడా సుముఖంగానే ఉన్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్‌ ఝా తాజాగా తెలిపారు. ఆ పదవికి ఖర్గే పేరు ప్రతిపాదించడంపై నితీశ్‌ అసంతృప్తిగా ఉన్నారన్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. ఈ నేపథ్యంలో, చైర్‌పర్సన్‌గా ఖర్గే పేరుపై ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు వర్చువల్‌ భేటీ అనంతరం సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా వెల్లడించారు. కాంగ్రెస్‌ పాలిత కర్ణాటక ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌ అయితే ఏకంగా ఖర్గే నియామకం జరిగిపోయిందని ప్రకటించేశారు! ‘‘ఖర్గే కర్ణాటకకే కాదు, దేశానికే గర్వకారణం’’ అంటూ ఎక్స్‌ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు! కన్వీనర్‌గా నితీశ్‌ పేరు ప్రతిపాదనకు వచ్చిందని పవార్‌ ధ్రువీకరించారు. కానీ, ‘‘కూటమికి కన్వీనర్‌ అవసరమే లేదు. అన్ని పార్టీల అధ్యక్షులతో టీమ్‌ ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది. నితీశ్‌దీ ఇదే అభిప్రాయం’’ అని ఆయన చెప్పుకొచ్చారు. తాజా భేటీలో కన్వీనర్‌గా నితీశ్‌ పేరు ప్రతిపాదనకు రావడం నిజమేనని ఝా కూడా ధ్రువీకరించారు. కన్వీనర్‌ విషయమై మమత, ఎస్పీ చీఫ్‌ అఖిలేశ్‌తో ఖర్గే చర్చిస్తున్నట్టు చెబుతున్నారు.

కాంగ్రెస్‌ పరిమితులు గుర్తెరగాలి: తృణమూల్‌

కూటమి ధర్మానికి కట్టుబడ్డామని తృణమూల్‌ కాంగ్రెస్‌ పార్టీ పేర్కొంది. అయితే కాంగ్రెస్‌ పార్టీ పశ్చిమ బెంగాల్‌లో ముందుగా తన పరిమితులేమిటో తెలుసుకుంటే మంచిదని హితవు పలికింది. రాష్ట్రం వరకు ఎన్డీఏపై లోక్‌సభ ఎన్నికల పోరుకు తామే సారథ్యం వహిస్తామని పునరుద్ఘాటించింది. పొత్తులో భాగంగా కాంగ్రెస్‌కు కేవలం 2 సీట్లే ఇస్తామని తృణమూల్‌ ఇప్పటికే పేర్కొనడం తెలిసిందే. కాదంటే మహా అయితే మరో 2 స్థానాల దాకా ఇచ్చే యోచనలో పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ఉన్నట్టు చెబుతన్నారు. బెంగాల్లో 2001, 2011 అసెంబ్లీ ఎన్నికల్లో, 2009 లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో తృణమూల్‌ పొత్తు పెట్టుకుంది.

వర్చువల్‌ కూటమి, వర్చువల్‌ భేటీలు: బీజేపీ

న్యూఢిల్లీ: ఇండియా కూటమిపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. క్షేత్రస్థాయిలో ఎక్కడా బలం లేని వర్చువల్‌ కూటమి వర్చువల్‌ సమావేశాల్లో బిజీగా ఉందంటూ ఎద్దేవా చేశారు. ‘‘అవి ఊహాత్మక కూటమే తప్ప వ్యూహాత్మక కూటమి కాదు. సొంత కుటుంబాలను, ఆస్తులను కాపాడుకోవడమనే ప్రధాన అజెండాగా విపక్షాలన్నీ మల్లగుల్లాలు పడుతున్నాయి. సోనియా, రాహుల్‌ సహా నేతలంతా అవినీతిలో పీకలదాకా కూరుకుపోయారు’’ అన్నారు.

నేటి నుంచి రాహుల్‌ యాత్ర



ఇంఫాల్‌: దేశ సమస్యలపై ప్రజా క్షేత్రంలో నిలదీసి, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్‌ పార్టీ రాహుల్‌ గాంధీ సారథ్యంలో రూపొందించిన భారత్‌ జోడో న్యాయ్‌ యాత్ర ఆదివారం ప్రారంభం కానుంది. జాతుల సంఘర్షణలతో రావణకాష్ఠంలా రగిలిపోయిన మణిపూర్‌ రాష్ట్రం నుంచి ఈ యాత్రను రాహుల్‌ గాంధీ మొదలుపెట్టనున్నారు. నిరుద్యోగిత, పెరిగిన ధరలు, సామాజిక న్యాయం సహా కీలక సమస్యలుసహా స్థానిక సమస్యలను ఆలకిస్తూ రాహుల్‌ ఈ యాత్రను ముందుకు తీసుకెళ్లనున్నారు. 15 రాష్ట్రాల్లోని 100 పార్లమెంట్‌ నియోజకవర్గాల మీదుగా ఈ యాత్ర సాగనుంది. పార్లమెంట్‌ వేదికగా ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం లేకుండా మూకుమ్మడిగా విపక్ష సభ్యులను సస్పెండ్‌ చేసినందుకే ఇలా ప్రజాక్షేత్రంలో సమస్యలను ఏకరవు పెడుతున్నట్లు కాంగ్రెస్‌ వ్యాఖ్యానించింది.

అటు ప్రాణప్రతిష్ట ఇటు ప్రజాసమస్యలు..

రాజ్యాంగం ప్రసాదించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సాధనే లక్ష్యంగా రాహుల్‌ యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్‌ ప్రకటించింది. ఇది రాజకీయ యాత్ర కాదని కాంగ్రెస్‌ వివరణ ఇచ్చింది. కానీ ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పేలవ ప్రదర్శన, పార్టీ భవితవ్యాన్ని నిర్ణయించే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ యాత్ర పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. మణిపూర్‌లోని తౌబాల్‌ జిల్లాలోని కోంగ్‌జోమ్‌ గ్రామంలోని ఒక ప్రైవేట్‌ మైదానం నుంచి న్యాయ్‌యాత్ర మొదలవనుంది. రాహుల్‌ గాంధీతోపాటు కాంగ్రెస్‌ చీఫ్‌ ఖర్గే, పార్టీ ముఖ్యులు యాత్రలో పాల్గొంటారు. ఆయా రాష్ట్రాల్లో యాత్రలో పాల్గొనాల్సిందిగా విపక్ష ‘ఇండియా’ కూటమి నేతలనూ కాంగ్రెస్‌ ఆహ్వానించింది.

అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో..

6,713 కిలోమీటర్లపాటు సాగే యాత్ర ఎక్కువగా బస్సు యాత్రకాగా కొంతమేర పాదయాత్రగా ముందుకుసాగనుంది. 110 జిల్లాల్లోని 337 అసెంబ్లీ నియోజకవర్గాలను కలుపుతూ 67 రోజులపాటు యాత్ర చేపట్టనున్నారు. యాత్ర అత్యధికంగా 11 రోజుల పాటు ఉత్తరప్రదేశ్‌లో కొనసాగనుంది. రాజకీయంగా కీలకమైన అమేథీ, రాయ్‌ బరేలీ, మోదీ నియోజకవర్గం వారణాసి గుండా యాత్ర ఉంటుంది.

సంగీత శిఖరం ప్రభా ఆత్రే అస్తమయం

పుణెలో తుది శ్వాస విడిచిన పద్మవిభూషణ్‌ పురస్కార గ్రహీత

పుణె: శాస్త్రీయ సంగీతాన్ని విశ్వవ్యాప్తం చేసి ఖండాంతరాల్లో భారతీయ సంగీత కీర్తిని సమున్నత శిఖరాలకు చేర్చిన ప్రఖ్యాత గాయని, పద్మ విభూషణ్‌ గ్రహీత డాక్టర్‌ ప్రభా ఆత్రే కన్నుమూశారు. 92 ఏళ్ల ప్రభా శనివారం తెల్లవారుజామున పుణెలో నిద్రలోనే తుది శ్వాస విడిచారు. ‘‘తెల్లవారుజామున హృదయస్పందన ఆగిపోవడంతో హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లాం. అప్పటికే మరణించినట్టు వైద్యులు ప్రకటించారు’’ అని సన్నిహితులు వెల్లడించారు. కుటుంబసభ్యులు విదేశాల నుంచి వచ్చాక మంగళవారం పుణెలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరుపుతామని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌ షిండే ప్రకటించారు.

ఇప్పటికీ సంగీత ప్రదర్శనలు

92 ఏళ్ల వయసులోనూ ప్రభ సంగీత ప్రదర్శనలు ఇస్తున్నారు. శనివారం కూడా ఆమె ముంబైలో స్వరప్రభ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. ఈలోపే విషాదం చోటుచేసుకుంది. మంగళవారమే ఉస్తాద్‌ రషీద్‌ ఖాన్‌ మరణించడం తెలిసిందే. వారంలోపే భారతీయ సంగీత ప్రపంచం ఇద్దరు దిగ్గజాలను కోల్పోయింది. ప్రభా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు. ఆమె జీవితం అంకితభావం, అపూర్వ ప్రతిభల అద్భుత మేళవింపని కొనియాడారు.



బహుముఖ ప్రజ్ఞాశాలి

1932 సెప్టెంబర్‌ 13వ తేదీన ఆమె జన్మించారు. తన ఏడు దశాబ్దాల సంగీత జీవితంలో ఎన్నెన్నో మరుపురాని సంగీత ప్రదర్శనలు ఇచ్చారు. హిందుస్తానీ సంగీతంలో కిరానా ఘరానాకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంలో ఈమె కీలక పాత్ర పోషించారు. ఖయాల్, తరానా, ఠుమ్రి, దాద్ర, గజల్, భజన్‌ ఇలా శాస్త్రీయ సంగీతంలోని భిన్న సంప్రదాయాలను అలవోకగా పాడి లక్షలాది ఆహూతులను మెప్పించారు. గురు–శిష్య పరంపరను కొనసాగిస్తూ స్వరమయి గురుకుల్‌ను పుణెలో నెలకొల్పి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈమె దగ్గర శిష్యరికం చేసిన వారెందరో సంగీతరంగంలో ప్రముఖులుగా పేరు,ప్రతిష్టలు సంపాదించారు. కథక్‌ నృత్యంలోనూ ప్రావీణ్యం ఉండటంతో తొలినాళ్లలో మరాఠీ నాటకాల్లో ప్రేక్షకులను మెప్పించారు. సంగీత వాగ్గేయకారిణిగానే కాదు విద్యావేత్తగా, పరిశోధకురాలిగా, సంగీత దర్శకురాలిగా, రచయితగా పేరు సంపాదించారు. గతంలో రాంచీలోని ఆలిండియా రేడియోలో అసిస్టెంట్‌ ప్రొడ్యూసర్‌గానూ పనిచేశారు. సైన్స్, లా గ్రాడ్యుయేట్‌ అయిన ఈమె తర్వాత మ్యూజిక్‌లో డాక్టరేట్‌ సాధించారు. సంగీత దిగ్గజంగా కొనసాగుతూనే 1980–92కాలంలో ముంబైలోని ఎస్‌ఎన్‌డీటీ యూనివర్సిటీలో మ్యూజిక్‌ డిపార్ట్‌మెంట్‌ హెడ్‌గా సేవలందించారు. భిన్న సంగీత సంప్రదాయాలను నేర్చుకునేలా విద్యార్థులను ప్రోత్సహించారు. ఎన్నో పుస్తకాలు రాశారు. ఎలాంగ్‌ ది పాథ్‌ ఆఫ్‌ మ్యూజిక్‌ అనే స్వీయచరిత్ర పుస్తకం రచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 1990లో పద్మ శ్రీ, 2002లో పద్మభూషణ్, 2022లో పద్మవిభూషణ్‌ పురస్కారాలను అందుకున్నారు. గత ఏడాది డిసెంబర్‌ 25న అటల్‌ సంస్కృతి అవార్డ్‌తో ఆమెను సత్కరించారు.

తైవాన్‌ అధ్యక్ష పీఠంపై

జాతీయవాది

కొత్త అధ్యక్షునిగా లై చింగ్‌ టె

హ్యాట్రిక్‌ కొట్టిన అధికార డీపీపీ

చైనాతో పెచ్చరిల్లనున్న ఉద్రిక్తతలు!



శనివారం విజయానంతరం నూతన అధ్యక్షుడు లై చింగ్‌ టె, ఉపాధ్యక్షురాలు సియావో బి- ఖీమ్‌ అభివాదం

తైపీ: చైనాతో విభేదాలు తారస్థాయికి చేరిన వేళ స్వయం పాలిత తైవాన్‌లో శనివారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. చైనాను తీవ్రంగా వ్యతిరేకించే అధికార డెమొక్రటిక్‌ ప్రొగ్రెసివ్‌ పార్టీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. కరడుగట్టిన జాతీయవాదిగా పేరొందిన డీపీపీ అభ్యర్థి లై చింగ్‌ టె నూతన అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం దాకా దేశవ్యాప్తంగా పోలింగ్‌ జరిగింది. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ప్రస్తుతంఉపాధ్యక్షుడైన లై 40 శాతానికి పైగా ఓట్లతో విజయం సాధించారు. ప్రత్యర్థులైన చైనా అనుకూల ప్రధాన విపక్షమైన కొమింటాంగ్‌ (కేఎంటీ) పార్టీ అభ్యర్థి హో యు ఈ 33 శాతం ఓట్లతో ఓటమి చవిచూశారు. మరో విపక్షం తైవాన్‌ పీపుల్స్‌ పార్టీ అభ్యర్థి కో వెన్‌ జెకు 26 శాతం ఓట్లు దక్కాయి. ఎనిమిదేళ్లుగా అధ్యక్షురాలుగా కొనసాగుతున్న త్సై ఇంగ్‌ వెన్‌ చైనా పట్ల అనుసరించిన దూకుడైన విధానాలను లై మరింత ముందుకు తీసుకు వెళ్తారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తైవాన్‌ ద్వీపం చుట్టూ ఉద్రిక్తతలు మరింత పెచ్చరిల్లడం ఖాయంగా కనిపిస్తోంది. దాంతోపాటే తైవాన్‌కు దన్నుగా నిలుస్తున్న అమెరికాతోనూ చైనా విభేదాలు తీవ్రతరమయ్యేలా కనిపిస్తున్నాయి. తైవాన్‌కు ఆయుధాల సరఫరాతో పాటు అన్నివిధాలా అమెరికా సహకరిస్తుండటం తెలిసిందే.

పార్లమెంటులో చుక్కెదురు

తైవాన్‌ అధ్యక్ష ఎన్నికల్లో ఓ పార్టీ వరుసగా మూడుసార్లు నెగ్గడం ఇదే తొలిసారి. కానీ అధ్యక్ష పదవితో పాటే తైవాన్‌ పార్లమెంటుకు కూడా జరిగిన ఎన్నికల్లో మాత్రం అధికార డీపీపీ ఓటమి చవిచూసింది! 113 స్థానాలకు గాను 51 సీట్లతో సరిపెట్టుకుంది. విపక్ష కేఎంటీ 52, టీపీపీ 8 సీట్లలో నెగ్గాయి. పార్లమెంటులో మెజారిటీ సాధనకు ఆ రెండు పార్టీలూ చేతులు కలిపే అవకాశాలున్నాయి. అధ్యక్ష పీఠంపై చైనా వ్యతిరేక డీపీపీ కొనసాగనుండగా పార్లమెంటుపై మాత్రం చైనా అనుకూల కేఎంటీ కూటమికి ఆధిపత్యం దక్కేలా ఉండటం ఆసక్తికరంగా మారింది.

తైవాన్‌ అధ్యక్ష ఫలితాలు

అభ్యర్థి	ఓట్లు	ఓట్ల శాతం
లై చింగ్‌ టె	55,86,019	40.05
హూ యూ ఈ	46,71,021	33.49
కో వెన్‌ జె	36,90,466	26.46

పార్లమెంటు ఫలితాలు

(మొత్తం స్థానాలు 113)

పార్టీ	2024	2020
డీపీపీ	51	62
కేఎంటీ	52	37
టీపీపీ	8	5
ఇతరులు	2	9

స్వతంత్ర పిపాసి

64 ఏళ్ల లై చింగ్‌ టె స్వతంత్ర పిపాసిగా, ప్రస్తుత అధ్యక్షురాలు వెన్‌ను మించిన జాతీయవాదిగా పేరొందారు. తైవాన్‌ స్వతంత్ర దేశమని, ఈ విషయంలో చైనాతో ఎలాంటి చర్చలకూ ఆస్కారం లేదని ఆయన చాలా ఏళ్లుగా వాదిస్తున్నారు. చైనా కూడా లైని విపరీతంగా ద్వేషిస్తుంది. ఆయనను ఎన్నుకుంటే తీవ్ర చర్యలు తప్పవని పోలింగ్‌ వేళ తైవాన్‌ ప్రజలను నేరుగానే హెచ్చరించింది. తైవాన్‌తో యుద్ధమా, శాంతా అన్నది వారి తీర్పును బట్టే ఉంటుందని పేర్కొంది. కానీ ప్రజలు తమ తీర్పు ద్వారా ఆ హెచ్చరికలను బేఖాతరు చేశారు. ఈ నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ ప్రతిస్పందన ఎలా ఉంటుందో చూడాలి. డ్రాగన్‌ దేశం గత 40 ఏళ్లలో తొలిసారిగా ఆర్థిక మాంద్య పరిస్థితులను ఎదుర్కొంటోంది. ప్రజల కొనుగోలు శక్తి శరవేగంగా క్షీణిస్తోంది. దాంతో జిన్‌పింగ్‌ ప్రతిష్ట నానాటికీ మసకబారుతోంది. ఈ నేపథ్యంలో చైనీయుల మనసు గెలుచుకునేందుకు తైవాన్‌పై ఆయన దూకుడు పెంచే ఆస్కారం లేకపోలేదని భావిస్తున్నారు. బలప్రయోగం ద్వారా దాన్ని విలీనం చేసుకునే ప్రయత్నించినా ఆశ్చర్యం లేదని పాశ్చాత్య రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటు తైవాన్‌లోనూ ఆర్థికాభివృద్ధి బాగా నెమ్మదించింది. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం బాగా పెరుగుతున్నాయి. ఇంటా బయటా ఎదురవుతున్న ఈ పెను సమస్యలను కొత్త అధ్యక్షుడు ఎలా ఎదుర్కొంటారన్నది ఆసక్తికరం.

కేజ్రీవాల్‌కు మళ్లీ ఈడీ నోటీసులు

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానంలో అవినీతి కేసులో తమ ముందు హాజరుకావాలని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్‌ డైరెక్టరేట్‌(ఈడీ) మరోసారి సమన్లు జారీచేసింది. ఈ కేసులో ఈయనకు ఈడీ సమన్లు ఇవ్వడం గత మూడునెలల్లో ఇది నాలుగోసారి. గతంలో మూడుసార్లు ఇచ్చిన సమన్లను ఆయన బేఖాతరుచేశారు. ఈడీ ఆఫీస్‌కు హాజరుకాలేదు. దీంతో జనవరి 18న హాజరవ్వాలని తాజాగా సమన్లు ఇచ్చింది. రాజ్యసభ ఎన్నికలు, గణతంత్రదినోత్సవ ఏర్పాట్లలో బిజీగా ఉన్నందున జనవరి మూడున తాను హాజరుకాలేనని ఆయన ఈడీకి లేఖ రాశారు. సమన్ల వెనుక దురుద్దేశం ఉందని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఒత్తిడితో తన అరెస్ట్‌కు కుట్ర పన్నారని ఈడీకి రాసిన లేఖలో కేజ్రీవాల్‌ ఆరోపించడం తెల్సిందే.

ఎన్నికల్లో పోటీ చేయను: దేవెగౌడ

బెంగళూరు: వయో భారం దృష్ట్యా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని మాజీ ప్రధాని, జేడీఎస్‌ చీఫ్‌ హెచ్‌డీ దేవెగౌడ(90) వెల్లడించారు. తమ పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని అన్నారు. ‘నేను ఎన్నికల్లో పోటీ చేయను. నాకిప్పుడు 90 ఏళ్లు. నేను మాట్లాడగలను. జ్ఞాపకశక్తి కూడా ఉంది. మా పార్టీకి ఏ సీటు కేటాయించినా, అవసరమైన పక్షంలో వెళ్లి ప్రచారం చేస్తా’అని ఆయన మీడియాతో అన్నారు. తన కుమారుడు, జేడీఎస్‌ రాష్ట్ర అధ్యక్షుడు హెచ్‌డీ కుమారస్వామి లోక్‌సభ ఎన్నికల్లో పాల్గొనే విషయమై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎలా చెబితే అలా నడుచుకుంటామని చెప్పారు.

గణతంత్ర వేడుకల్లో ‘మన’ ఆయుధ సంపత్తి

సాక్షి, న్యూఢిల్లీ: వచ్చే 26న జరగనున్న 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌లో మేడ్‌ ఇన్‌ ఇండియా ఆయుధ సంపత్తి ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. హిందుస్థాన్‌ ఏరోనాటిక్స్‌ లిమిటెడ్‌ రూపొందించిన మొట్టమొదటి స్వదేశీ మల్టీ రోల్‌ కంబాట్‌ హెలికాప్టర్‌ ఎల్‌సీహెచ్‌ ప్రచండ విశేషంగా ఆకట్టుకోనుంది. పినాక మల్టీ బ్యారెల్‌ రాకెట్‌ లాంచర్, యాంటీ ట్యాంక్‌ మిస్సైల్‌ నాగ్‌ వంటి వాటిని కూడా ప్రదర్శనకు సిద్ధం చేశారు. నింగి, నేలపై భీకర దాడులు చేయగల సామర్థ్యం ఎల్‌సిహెచ్‌ ప్రచండ హెలికాప్టర్‌ సొంతం.. ఆధునిక స్టెల్త్‌ టెక్నాలజీని కలిగి ఉండడమే కాకుండా, రాత్రిపూట దాడి చేయగలగడం ఈ హెలికాప్టర్‌ ప్రత్యేకత. దీనికి ఆధునిక నావిగేషన్‌ సిస్టమ్స్, ఎయిర్‌–టు–ఎయిర్‌ క్షిపణులను అమర్చారు.

22న హిందూ ఉద్యోగులకు ‘కాస్త’ సెలవు

ప్రకటించిన మారిషస్‌ ప్రధాని ప్రవింద్‌ కుమార్‌

పోర్ట్‌ లూయిస్‌: జనవరి 22వ తేదీన అయోధ్యలో రామ మందిరం ప్రారంభ వేడుకను పురస్కరించుకుని మారిషస్‌ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు ప్రకటించింది. హిందూ మతానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు 22వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి రెండు గంటలపాటు పూజలు చేసుకునేందుకు ప్రత్యేకంగా సెలవును కల్పించింది. ఈ మేరకు కేబినెట్‌ నిర్ణయం తీసుకున్నట్లు మారిషస్‌ ప్రధానమంత్రి ప్రవింద్‌ కుమార్‌ జగన్నాథ్‌ శుక్రవారం ప్రకటించారు.

అతిథులకు రామాలయం ‘మట్టి’

లక్నో: జనవరి 22వ తేదీన రామాలయ ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యే అతిథులందరికీ ఉత్తరప్రదేశ్‌ ప్రభుత్వం ప్రత్యేక బహుమతులను అందజేయనుంది. కార్యక్రమానికి ఆహ్వానించిన 11 వేల మంది అతిథులకు రామాలయ నిర్మాణ పునాదుల కోసం తవ్విన మట్టి ‘రామ్‌రాజ్‌’ని బహుమతిగా అందజేస్తామని తెలిపింది. ఈ మట్టిని తమ ఇళ్లలో ఉంచుకోవడం ఒక భాగ్యమని, పవిత్రమైన ఈ బహుమతిని మొక్కలకు ఉపయోగించుకోవచ్చని పేర్కొంది.

‘ప్రాణ ప్రతిష్ఠ’ను రాష్ట్రపతి నిర్వహించాలి

శివసేన(యూబీటీ) చీఫ్‌ ఉద్ధవ్‌ ఠాక్రే డిమాండ్‌

ముంబై: అయోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మునే నిర్వహించాలని శివసేన(యూబీటీ)చీఫ్‌ ఉద్ధవ్‌ ఠాక్రే డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమం దేశ ప్రతిష్ఠకు, జాతి గౌరవానికి సంబంధించినదని పేర్కొన్నారు. గుజరాత్‌లోని సోమనాథ్‌ ఆలయాన్ని పునరుద్ధరించాక, అధికార కార్యక్రమాన్ని రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌ నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఇలా ఉండగా, రామాలయ ప్రారంభ కార్యక్రమానికి రావాల్సిందిగా రామాలయ ట్రస్ట్‌ ప్రతినిధి వర్గం రాష్ట్రపతి ముర్మును శుక్రవారం ఆహ్వానించింది.

మమ్మల్ని ఎవరూ వేధించలేరు

మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు వ్యాఖ్యలు

మాలె: తమను వేధించే హక్కు ఏ దేశానికీ లేదని మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు వ్యాఖ్యానించారు. ‘మా దేశం చిన్నదే కావచ్చు. అంతమాత్రాన, మమ్మల్ని వేధించేందుకు లైసెన్సు ఇచ్చినట్టు కాదు’అని శనివారం జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ప్రధాని మోదీ లక్షద్వీప్‌ పర్యటనపై మాల్దీవుల ముగ్గురు మంత్రుల అనుచిత వ్యాఖ్యలతో రెండు దేశాల మధ్య విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. భారత్‌ తీవ్ర నిరసన తెలపడంతో అక్కడి ప్రభుత్వం ముగ్గురు మంత్రులను సస్పెండ్‌ చేసింది. ఈ సమయంలోనే ముయిజ్జు చైనాలో ఐదు రోజుల పర్యటనను ముగించుకుని శనివారం స్వదేశం చేరుకున్నారు.

పీవోకేలో యూకే రాయబారా?: భారత్‌

న్యూఢిల్లీ: పాకిస్తాన్‌లోని యూకే హైకమిషనర్‌ పాక్‌ ఆక్రమిత కశ్మీర్‌(పీవోకే)లో పర్యటించడంపై భారత్‌ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భారత్‌ సార్వభౌమత్వాన్ని, ప్రాంతీయ సమగ్రతకు భంగం కలిగించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ‘‘జనవరి 10వ తేదీన ఇస్లామాబాద్‌లోని బ్రిటిష్‌ హైకమిషనర్, యూకే విదేశాంగ శాఖకు చెందిన మరో అధికారి పీవోకేలో పర్యటించడంపై భారత్‌ తీవ్ర అభ్యంతరం తెలిపింది’’ అని ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఉల్లంఘనపై విదేశాంగ శాఖ కార్యదర్శి భారత్‌లోని బ్రిటిష్‌ కమిషనర్‌కు తీవ్ర నిరసన తెలిపినట్లు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని నేస్పష్టం చేసింది.

హౌతీల స్థావరాలపై అమెరికా మళ్లీ దాడి

వాషింగ్టన్‌: యెమన్‌లోని హౌతీ తిరుగుబాటు దారుల ఆధీనంలో ఉన్న ప్రాంతాలపై అమెరికా సైన్యం శనివారం మరోసారి వైమానిక దాడులు చేసింది. రాజధాని సనాలో భారీ పేలుడు శబ్దం వినిపించినట్లు అసోసియేటెడ్‌ ప్రెస్‌ ధ్రువీకరించింది. శుక్రవారం యెమన్‌లోని 28 ప్రాంతాల్లోని 60 లక్ష్యాలపై అమెరికా, బ్రిటన్‌లు యుద్ధ విమానాలు, క్షిపణులతో దాడులు జరిపిన విషయం తెలిసిందే. యెమన్‌లో హౌతీల ఆధీనంలో పనిచేస్తున్న రాడార్‌ కేంద్రం ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలకు ప్రమాదకరంగా ఉందని, దానిని కూడా ధ్వంసం చేస్తామని అమెరికా సైనికాధికారి ఒకరు చెప్పారు. ఈ దాడుల నేపథ్యంలో హౌతీలు ప్రతీకార దాడులకు దిగే ప్రమాదమున్నందున ఎర్ర సముద్రంలో జాగ్రత్తగా ఉండాలని వాణిజ్య నౌకలకు అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. గాజాపై ఇజ్రాయెల్‌ దాడులకు నిరసనగా ఎర్ర సముద్రంలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై డ్రోన్లు, క్షిపణులతో హౌతీలు దాడులకు దిగటాన్ని అమెరికా తీవ్రంగా పరిగణిస్తున్న విషయం తెలిసిందే.

జెసిండా పెళ్లి కూతురాయెనే...!

ఎంగేజ్‌మెంట్‌ అయిన ఐదేళ్లకు పెళ్లాడిన న్యూజిలాండ్‌ మాజీ పీఎం



వెల్లింగ్టన్‌: న్యూజిలాండ్‌ మాజీ ప్రధాని జెసిండా ఆర్డెర్న్‌ (43) ఎట్టకేలకు పెళ్లి చేసుకున్నారు. సహచరుడు క్లార్క్‌ గేఫోర్డ్‌(47)తో ఐదేళ్ల క్రితమే ఎంగేజ్‌మెంట్‌ అయినా కరోనా వల్ల పెళ్లి వాయిదా పడుతూ వచ్చింది. శనివారం ఇరు కుటుంబాలు, మిత్రులు, మాజీ ప్రధాని హిప్కిన్స్‌ తదితరుల సమక్షంలో ఈ జంట ఒక్కటైంది. జెసిండా, క్లార్క్‌ 2014 నుంచి సహజీవనం చేస్తున్నారు. ఆమె 2017లో 37 ఏళ్ల వయస్సులో ప్రధాని అయ్యారు. 2018లో తల్లయ్యారు. బిడ్డతోనే న్యూయార్క్‌లో ఐరాస జనరల్‌ అసెంబ్లీ సమావేశానికి హాజరయ్యారు. 2023లో ప్రధానిగా అర్ధంతరంగా వైదొలగి, హార్వర్డ్‌ యూనివర్సిటీలో చేరి ఆశ్చర్యపరిచారు.

రైళ్ల పునరుద్ధరణ



సాక్షి, హైదరాబాద్: కాజీపేట–డోర్నకల్, విజయవాడ– డోర్నకల్ మధ్య రైళ్లను పునరుద్ధరించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్ రాకేశ్ తెలిపారు. కాజీపేట–డోర్నకల్ మధ్య ఈ నెల 14 నుంచి, విజయవాడ–డోర్నకల్ మధ్య ఈ నెల 20 నుంచి రైళ్లు యాథావిధిగా రాకపోకలు సాగించనున్నాయి. రైల్వేలైన్ల నిర్వహణ దృష్ట్యా ఈ రెండు రైళ్లను ఈ నెల ఒకటో తేదీ నుంచి రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

ఇంటి పంటగా కుంకుమ పువ్వు


డబ్బాలో నింపిన కుంకుమ పువ్వు


ట్రేలలో పెంచుతున్న మొక్కలు

ఏరోఫోనిక్స్ విధానంలోనూ సాగు / వివిధ రూపాల్లో మార్కెటింగ్ చేస్తున్న యువత

కశ్మీర్ నుంచి విత్తనాల్ని తెచ్చి మదనపల్లి, కారంపూడి ప్రాంతాల్లో సాగు

సాక్షి, అమరావతి: కుంకుమ పువ్వు అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాల్లో ఒకటి. ఇరిడాసే కుటుంబానికి చెందిన ఈ పూలను శీతల ప్రదేశాల్లోనే సాగు చేస్తుంటారు. ప్రపంచంలో అత్యధికంగా ఇరాన్‌లో సాగవుతుండగా.. మన దేశంలో కశ్మీర్‌లో మాత్రమే సాగవుతోంది. రాష్ట్రానికి చెందిన కొందరు ఔత్సాహికులు కశ్మీర్ కుంకుమ పూలను సాగు చేస్తున్నారు. చిత్తూరు జిల్లా మదనపల్లి, పల్నాడు జిల్లా కారంపూడి మండలాల్లో పలువురు ఇంటి (ఇండోర్) పంటగాను, ఏరోఫోనిక్స్, ఐదంచెల విధానాల్లో దీనిని సాగు చేస్తున్నారు.

కశ్మీర్ నుంచి విత్తనాలు తెచ్చి..

కశ్మీర్ నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన కుంకుమ పూల విత్తనాలతో రెండేళ్ల క్రితం కుంకుమ పూల సాగుకు రాష్ట్రంలో బీజం పడింది. వీటి సాగు కోసం 220 నుంచి 250 చదరపు అడుగుల విస్తీర్ణం గల భవనంలో ప్రత్యేకంగా ర్యాక్స్ ఏర్పాటు చేసి వాటిలో 300 నుంచి 350 ట్రేలను ఏర్పాటు చేస్తున్నారు. తీసుకొచ్చిన సీడ్స్‌ను గ్రేడింగ్ చేసి ఐదంచెలలో మట్టిలోను, ఏరోఫోనిక్స్ పద్ధతిలో మట్టి లేకుండా సాగు చేపట్టారు. కనిష్టంగా 10నుంచి 12 డిగ్రీలు, గరిష్టంగా 28నుంచి 30 డిగ్రీలకు మించకుండా ఉష్ణోగ్రతలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చిల్లర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. జూలైలో విత్తుకోగా.. అక్టోబర్–నవంబర్ నెలల్లో కుంకుమ పూలు కోతకొస్తాయి. కోత పూర్తయిన తర్వాత ఏరోఫోనిక్స్ చేసుకున్న సీడ్స్‌ను మట్టిలోకి మార్చుకుంటే చాలు విత్తన పునరుత్పత్తి ప్రారంభమవుతుంది. మట్టిలోనే సీడ్ విస్తరించి రెండు పొరలుగా విడిపోయి కొత్త సీడ్ తయారవుతుంది.

ఖర్చు ఇలా..

విత్తనం క్వాలిటీని బట్టి కిలో రూ.600 నుంచి రూ.650 వరకు ఖర్చవుతుంది. రవాణాకు మరో రూ.100 వరకు వెచ్చించాల్సి ఉంటుంది. సుమారు 350 కిలోల విత్తనాలకు రవాణాతో కలిపి రూ.2 లక్షలు, 250 చదరపు అడుగుల విస్తీర్ణం గల భవనంలో ర్యాక్స్, ట్రేలకు రూ.1.50 లక్షలు, 2 టన్నుల ఏసీ చిల్లర్‌కు రూ.1.75 లక్షలు, హ్యూమిడిఫెయిర్‌కు రూ.45 వేలు, ఉష్ణోగ్రతను స్థిరీకరించేందుకు మరో రూ.45 వేలు, లైటినింగ్ కోసం రూ.35 వేలు కలిపి మొత్తంగా సుమారు రూ.7 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని అంచనా. అక్టోబర్ నుంచి నవంబర్ వరకు పూచే పూలలో మూడు అండకోశాలు, రెండు కేశరాలు ఉంటాయి. కింద భాగంలో పసుపు, పైన ఎరుపు రంగులో ఉండే ఈ అండ కోశాలనే కుంకుమ పువ్వుగా పిలుస్తారు. ఎరుపు రంగులో ఉండే అండకోశ భాగాలను తుంచి ఎండబెడతారు. పూలను కోయడంలో ఏమాత్రం ఆలస్యం చేసినా అవి వెంటనే వాడిపోతాయి. కుంకుమ పూలు గ్రాముకు రూ.600 నుంచి రూ.800 వరకు ధర పలుకుతుంది. మగ పువ్వు గ్రాముకు రూ.40–రూ.60 చొప్పున ధర లభిస్తుంది. కాస్త పబ్లిసిటీ చేస్తే చాలు మార్కెటింగ్‌కు ఢోకా ఉండదు.


కోతకొచ్చిన కుంకుమ పువ్వులు

ఆదాయం బాగుంది



అగ్రికల్చర్‌లో ఎంఎస్సీ చేశాను. ఏదైనా స్టార్టప్ ప్రారంభించాలన్న సంకల్పంతో 2022లో కుంకుమ పూల సాగు చేపట్టా. కశ్మీర్ నుంచి విత్తనాలు తీసుకొచ్చి 250 చ.అ. విస్తీర్ణంలో సాగు చేస్తున్నాం. రూ.10 లక్షల వరకు పెట్టుబడి పెట్టాం. పర్పుల్స్‌స్ప్రింగ్స్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నాం. వాట్సప్ ద్వారా కూడా ఆర్డర్స్ తీసుకుని సరఫరా చేస్తున్నాం. ఆదాయం బాగుంది.
– పి.శ్రీనిధి, మదనపల్లి, చిత్తూరు జిల్లా

తొలి ఏడాది రూ.లక్ష ఆదాయం వచ్చింది



కశ్మీర్ నుంచి విత్తనాలు తెచ్చి 220 చదరపు అడుగుల విస్తీర్ణం గల భవనంలో కుంకుమ పూల సాగు చేపట్టా. 100 గ్రాములు పూలు వచ్చాయి. మరో 100 గ్రాముల మేల్ ఫ్లవర్స్ కూడా వచ్చాయి. యూట్యూబ్ చానల్ ద్వారా పబ్లిసిటీ చేస్తున్నాం. గ్రాము రూ.800 చొప్పున అమ్మాను. మేల్ గ్రాము రూ.40, రూ.50 చొప్పున అమ్మాను. రూ.లక్ష వరకు ఆదాయం వచ్చింది. వచ్చే ఏడాది ఉత్పత్తి రెట్టింపు అవుతుంది.
– కారంపూడి లోకేశ్, రొంపిచర్ల, పల్నాడు జిల్లా

రేపు విశాఖకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

సాక్షి, విశాఖపట్నం: పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ విశాఖపట్నంలో ఈ నెల 15న పర్యటించనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రమేష్ బిధూరి చైర్మన్‌గా వ్యవహరించనున్న ఈ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తరపున లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది చొప్పున మొత్తం 31 మంది సభ్యులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. 16, 17 తేదీల్లో పెట్రోలియం–నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, ఇంజినీరింగ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులతో కమిటీ సభ్యులు సమావేశమై సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని వెల్లడించారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు నిర్వహించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

తూర్పు నౌకాదళ కేంద్రంలో ట్రైనీ ఐఏఎస్‌ల బృందం

సాక్షి, విశాఖపట్నం: ట్రైనీ ఐఏఎస్‌ల బృందం విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రాన్ని శనివారం సందర్శించింది. భారత్ దర్శన్‌లో భాగంగా ముస్సోరీలో శిక్షణ పొందుతున్న సెకెండ్ బ్యాచ్‌కు చెందిన 19 మంది ట్రైనీ ఐఏఎస్‌ల బృందం తూర్పు నౌకాదళంలోని వివిధ కేంద్రాలను పరిశీలించింది. నేవల్ ఎయిర్‌స్టేషన్ ఐఎన్ఎస్ డేగా సందర్శించి.. యుద్ధ విమానాలు, హెలికాప్టర్ల పర్యవేక్షణ, అంతర్గత కార్యకలాపాలు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకుంది. అనంతరం సన్‌రైజ్ ఫ్లీట్‌కు చెందిన శక్తిమంతమైన డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ రణ్‌విజయ్ యుద్ధ నౌకను పరిశీలించి.. అందులోని ఆయుధ సంపత్తి, సెన్సార్ల గురించి తెలుసుకుంది. ఈ సందర్భంగా తూర్పు నౌకాదళ సీఎస్‌వో (ఆపరేషన్స్) ట్రైనీ ఐఏఎస్‌లతో భేటీ అయ్యి.. తూర్పు నౌకాదళ కార్యకలాపాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ సాయికాంత్‌వర్మ సూచనల మేరకు కాపులుప్పాడలో జీవీఎంసీ నిర్వహిస్తున్న వేస్ట్ టూ ఎనర్జీ ప్రాజెక్టు, ముడసర్లోవ ఫ్లోటింగ్ సోలార్ వ్యవస్థ, ఎంవీపీ కాలనీలోని స్పోర్ట్స్ ఎరీనాను ఐఏఎస్‌ల బృందం సందర్శించింది.


ఐఎన్ఎస్ రణ్‌విజయ్ యుద్ధ నౌకలో గన్స్‌ను పరిశీలిస్తున్న ట్రైనీ ఐఏఎస్‌లు

చంద్రబాబు, లోకేశ్‌ను జైల్లో పెట్టండి

1,203వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



తాడికొండ: నిండా అవినీతి కేసుల్లో మునిగిపోయిన చంద్రబాబు, లోకేశ్‌ను తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాలని బహుజన పరిరక్షణ సమితి నాయకులు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,203వరోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాట్లాడారు. 14 ఏళ్ల అధికారంలో ఉన్న చంద్రబాబు అవినీతిని అజెండాగా చేసుకుని రూ.లక్షల కోట్ల ప్రభుత్వ ధనాన్ని లూటీ చేశారనేందుకు తగిన ఆధారాలు లభించాయని, ట్రాన్స్ ట్రాయ్ కంపెనీ వద్ద రూ.150 కోట్లు ముడుపులు తీసుకున్నాడని ఇప్పటికే రుజువయ్యిందన్నారు. ఇవే కాకుండా లోకేశ్ కూడా పీడించి వసూలు చేశాడని కంపెనీ ప్రతినిధి ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసే సత్తా ఉన్న చంద్రబాబు బయట తిరిగితే బహుజనులకు ముప్పు పొంచి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, బహుజనులకు సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్న ముఖ్యమంత్రే మళ్లీ రాష్ట్రానికి కావాలన్నారు. అంబేడ్కర్ స్మృతివనం పేరుతో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున అత్యంత సుందరంగా నిర్మిస్తుండడం బహుజనుల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. నాయకులు ఈపూరి ఆదాం, మల్లవరపు నాగయ్య, పులిదాసు, కారుమూరి పుష్పరాజ్, బేతపూడి సాంబయ్య, మాదిగాని గురునాథం , నూతక్కి జోషి పాల్గొన్నారు.

మాచర్ల జాతి గొర్రెలకు ఐసీఏఆర్ గుర్తింపు

జాతీయ బ్రీడ్ రిజిస్ట్రేషన్ కమిటీ ఆమోదం



సాక్షి, అమరావతి: మాచర్ల గొర్రెలను జాతి గొర్రెలుగా గుర్తిస్తూ భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) బ్రీడ్ రిజిస్ట్రేషన్ కమిటీ ఇటీవలే ఆమోదం తెలిపింది. గుంటూరు జిల్లా మాచర్ల ప్రాంతంలో పుట్టిన వీటిని పల్నాడు గొర్రెలుగా కూడా పిలుస్తుంటారు. ఇతర గొర్రెల జాతులతో పోలిస్తే బాహ్య పరిమాణం, శరీర పెరుగుదల భిన్నంగా ఉంటుంది. ప్రస్తుతం గుంటూరు జిల్లా వెల్దుర్తి, మాచర్ల, దుర్గి, గురజాల(గుంటూరు), చందర్లపాడు, కంచికచర్ల (ఎన్‌టీఆర్), యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం (ప్రకాశం) మండలాలతో పాటు తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లా, పదర, అమ్రాబాద్ మండల ప్రాంతాల్లో సుమారు 5.32 లక్షలకు పైగా వీటి జీవసంపద ఉంది. వేడి, తేమతో కూడిన వాతావరణ పరిస్థితుల్లో జీవించే సామర్థ్యం కలిగిన ఈ జాతిగొర్రెలు మెరుగైన ఉత్పత్తి, పునరుత్పత్తి, గణనీయమైన ఆర్థిక వృద్ధి రేటును కనబరుస్తాయి. 12నెలల వయసులోనే 35–40 కిలోల బరువుకు చేరతాయి. మరణాల శాతం తక్కువగా ఉండే ఈ జాతి జీవాలు జీవిత కాలంలో సగటున ఎనిమిది గొర్రెలను ఉత్పత్తి చేస్తాయి. ఐసీఏఆర్ బ్రీడ్ రిజిస్ట్రేషన్ కమిటీ గుర్తింపు వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు కలుగనున్నాయి. మాచర్ల జాతి పొట్టేళ్లను దేశవాళీ జాతి, ఇతర జాతుల జీవాల సంతానోత్పత్తి కోసం అధికారికంగా ఉపయోగించుకోవచ్చు. కొనుగోలు, అభివృద్ధి, పెంపుదల కోసం వివిధ ప్రభుత్వ పథకాల ద్వారానే కాక, జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా రుణ సదుపాయం పొందే అవకాశం ఉంటుంది.

గుర్తింపుతో విస్తృత ప్రయోజనాలు



శతాబ్దాల చరిత్ర కలిగిన మాచర్ల గొర్రెలకు నేషనల్ బ్యూరో ఆఫ్ యానిమల్ జెనిటిక్ రిసోర్సెస్ గుర్తింపు లభించడం అరుదైన గౌరవంగా భావిస్తున్నాం. జాతి గొర్రెలు కావడంతో అంతర్జాతీయంగా వీటికి గుర్తింపు లభిస్తుంది. రైతులకు పలురకాల ప్రయోజనాలు లభించనున్నాయి. గుర్తింపు కోసం కృషి చేసిన ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ శాస్త్రవేత్తలకు అభినందనలు.
– డాక్టర్ రెడ్నం అమరేంద్ర కుమార్, డైరెక్టర్, పశుసంవర్ధకశాఖ

• ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకురాలు సుధారెడ్డి యునిసెఫ్ అంతర్జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు. అంతర్జాతీయస్థాయి సేవా వేదిక 'యునిసెఫ్ ఇండియా'తో సుధారెడ్డిని భాగస్వామిగా కుదుర్చుకున్నారు.

సంక్రాంతి వెనుక సైన్స్

- భానుడి ప్రయాణంతో ముడిపడినదే సంక్రాంతి
- సూర్యుడు ఉత్తర ప్రయాణంతో పర్యావరణంలో మార్పులు
- ఎక్కువ పగలు ఉండటంతో పంటల వృద్ధికి అనుకూల పరిస్థితులు

సాక్షి, అమరావతి: సూర్యుడు జ్ఞానానికి.. జీవిత శ్రేయస్సుకు ప్రతీక. సూర్యుడు ఉత్తరం వైపు ప్రయాణం.. చీకటిపై కాంతి విజయాన్ని సూచిస్తుంది. మకర సంక్రాంతికి సూర్యుడు మకర రాశిలోకి మారతాడు. సూర్యుని ఖగోళ ప్రయాణంతో ముడిపడి ఉన్న మకర సంక్రాంతితో శీతాకాలం ముగుస్తుంది. ఎండ రోజుల ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్యుని పథం మారుతున్న రుతువులపై ప్రభావం చూపిస్తుంది. ఈ కాలం సాంస్కృతిక, వ్యవసాయ ప్రాముఖ్యతకు ప్రతీక. శీతాకాలంలో తక్కువ సూర్యకాంతి ఉంటుంది. మకర సంక్రాంతి నాడు కీలకమైన మార్పు వస్తుంది. సూర్యుడు తన ప్రయాణంలో భూమధ్య రేఖను దాటి ఉత్తరం వైపు ప్రయాణం ప్రారంభిస్తాడు. వసంత కాలం మొదలవుతుంది. సూర్యుడు హారిజోన్‌పైన ఎక్కువ సమయం గడపడం వల్ల పగటి వేళలు క్రమంగా పెరుగుతాయి. పెరిగిన సూర్యరశ్మి భూమిని వేడెక్కిస్తుంది. మంచు తగ్గుతుంది. ఫలితంగా పంటలు వృద్ధి చెందడానికి అనుకూల పరిస్థితులను వస్తాయి.

పండుగ చుట్టూ ఎన్నో నమ్మకాలు

ఈ ఏడాది సంక్రాంతి పండుగకు కీడు ఉందంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. కొడుకులున్న తల్లులు పరిహారం చేయాలని, ముఖ్యంగా ఒక్కడే కొడుకు ఉన్నవారు గాజులు వేసుకోవాలని కొత్త ఆచారం పుట్టుకొచ్చింది. ఒకే అల్లుడు ఉన్న అత్త, అల్లుడిని ఇంటికి పిలిచి కొత్త బట్టలు, తులం బంగారం పెట్టాలని.. కొత్త అల్లుడైతే కాళ్లను పాలతో కడగాలంటూ వింత నియమం చక్కర్లు కొడుతోంది. అయితే.. ఎవరి గాజులు వారే కొనుక్కుని వేసుకోకూడదు. వేరే వాళ్ల నుంచి తీసుకోవాలి. దీనిని నమ్మి గ్రామాల్లో ఎక్కువగా మహిళలు ఒకరికొకరు గాజులు ఇచ్చిపుచ్చుకుంటున్నారు. దీనిలో వాస్తవం ఉందా లేదా అని అన్వేషిస్తే.. ఈ సంక్రాంతి కీడు వెనుక సైన్స్ ఉందని తేలింది. అల్లుళ్లకు కాళ్లు కడగడం, కానుకలివ్వడం అనేది కేవలం పుకారు మాత్రమేనని పండితులు కొట్టిపడేశారు. కానీ గాజులు ధరించడానికి కొన్ని శాస్త్రీయ కారణాలున్నాయని చెబుతున్నారు.

దేవతల చేతులకూ గాజులు

ఆలయాల్లో దేవతా శిల్పాల ముంజేతికి ఆభరణాలు ఉంటాయి. వాస్తవానికి ముంజేతి మణికట్టు భాగంలో వినాళ వ్యవస్థకు అనుసంధానం చేసే నాడులు ఉంటాయి. ఈ భాగంలో చిన్నగా ఒత్తిడి కలిగించడం వల్ల ఇవి చురుకుగా పనిచేస్తాయి. ఫలితంగా పునరుత్పత్తి వ్యవస్థ పనితీరు బాగుంటుందని సైన్స్ చెబుతోంది. ఇలా మనం ధరించే ఆభరణాల వెనుక ఇలాంటి శాస్త్రీయ కోణం ఉంది.

శాస్త్రంతో నిండిన పండుగ రోజులు

ప్రతికూలతలను దహనం చేయడానికి ప్రతీకగా వేసే భోగి మంటలు సూర్యుని వెచ్చదనాన్ని స్వాగతిస్తాయి. ఈ మంటల్లో మట్టి పాత్ర వేసి వండే పాయసంలో అనేక పోషకాలుంటాయి. నువ్వులు, బెల్లం వంటి నైవేద్యాలు సంతానోత్పత్తిని పెంచుతాయి. ఎగురుతున్న గాలిపటాలు సూర్యుని ఆరోహణను అనుకరిస్తాయి. సాంస్కృతిక వేడుకలతో నూతనోత్సాహం వస్తుంది. ఎక్కడెక్కడో ఉన్నవారంతా సొంత గూటికి చేరడంతో సంతోషం వెల్లివిరుస్తుంది.


పశ్చిమగోదావరి జిల్లా రామన్నగూడెంలో సంక్రాంతి సంబరాలు

క్లుప్తంగా...

ఉర్రూతలూగిస్తున్న 'జగనన్న అజెండా' పాట

సాక్షి, అమరావతి: 'జగనన్న అజెండా' పేరుతో విడుదలైన వీడియో సాంగ్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. శనివారం విడుదలైన ఈ పాట యువత, వైఎస్సార్‌సీపీ శ్రేణులను ఉర్రూతలూగిస్తోంది. ఈ పాట వీడియోను సోషల్ మీడియా ప్లాట్ ఫాంలపై విపరీతంగా షేర్ చేస్తున్నారు. ''మీబిడ్డ ఒక్కడే ఒక వైపు ఉన్నాడు.. చెప్పుకోవడానికి ఏమీ లేని వాళ్లంతా ఏకం అవుతున్నారు. మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు తోడుగా నిలవండి, మీరే సైనికులుగా కదలండి'' అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వాయిస్‌తో మొదలయ్యే ఈ పాటను నల్లగొండ గద్దర్ తనదైన శైలిలో అద్భుతంగా ఆలపించారు. భళిరా.. భళిభళిరా.. పులివెందుల్లో పుట్టిందా పులిరా.. అంటూ సాగే పాటకు యువత గళం కలుపుతూ మైమరిచిపోతున్నారు. 'జెండలు జతకట్టడమే మీ (టీడీపీ, జనసేన) ఎజెండా.. జనం గుండెల్లో గుడి కట్టడమే జగన్ అజెండా' అంటూ అద్భుతమైన లిరిక్స్‌తో పాట ఆసాంతం సాగింది. 'జగనన్న కనెక్ట్స్' యూట్యూబ్ ఛానల్‌లో ఈ పాట అందుబాటులో ఉంది.

ఇంటర్నేషనల్ స్మగ్లర్ చంద్రబాబు: రంగారావు

పట్నంబజారు (గుంటూరు): టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓ ఇంటర్నేషనల్ స్మగ్లర్ అని మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు కుమారుడు రాయపాటి రంగారావు చెప్పారు. చంద్రబాబు చేసిన అవినీతి, దారుణాలు, మోసాలు లెక్కలేనన్ని ఉన్నాయన్నారు. రంగారావు శనివారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కుటుంబాల్లో చిచ్చు పెట్టడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని చెప్పారు. విజయవాడలో కేశినేని కుటుంబంలో తగాదాలు పెట్టిన చంద్రబాబు ఇప్పుడు తమ కుటుంబంలోనూ మొదలు పెట్టారని అన్నారు. తనపై విమర్శలు చేసిన తన సోదరి శైలజ ఇంటి పేరు రాయపాటి ఎలా అవుతుందని ప్రశ్నించారు. చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన విషయాన్ని శైలజ మరిచిపోకూడదన్నారు. కుటుంబంలో చిచ్చుపెట్టేందుకు శైలజను ముందుకు తెచ్చారని, ఆ తర్వాత ఆమెను పట్టించుకోరని తెలిపారు. అసలు టీడీపీలో కనీస సభ్యత్వం లేని శైలజ ఏ విధంగా విమర్శలు చేస్తుందన్నారు. అమరావతి రాజధాని జేఏసీలో కీలకంగా వ్యవహరించే శైలజ, చంద్రబాబు జోలిపట్టి ప్రజల నుంచి వసూలు చేసిన డబ్బు, బంగారం ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర తరువాత లోకేశ్ డబ్బులు వసూలు చేసే పనిలో ఉన్నాడని చెప్పారు. ఇది నిజమో కాదో మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. తనపై అవాకులు, చవాకులు పేలితే సహించబోనని హెచ్చరించారు. కనీస విలువ లేని నేతలు, బ్రోకర్ పనులు చేసే వ్యక్తులు, పది ఇళ్లకు తిరిగే జొమాటోలు తమపై వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించబోమన్నారు.

ఇక్కడో చాన్స్.. అక్కడ మరో చాన్స్

సంక్రాంతి నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టబోతున్న బీజేపీ

సాక్షి, అమరావతి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఆసక్తికరమైన ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతుంది. 'ఆంధ్రాలో ఒక్కసారి-కేంద్రంలో మరొక్కసారి బీజేపీ సర్కార్' అనే నినాదంతో ప్రచార కార్యక్రమాన్ని ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్‌ల పరిధిలో కనీసం ఒకటి చొప్పున ఈ తరహా నినాదంతో గోడలపై రాయనున్నారు. సంక్రాంతి సందర్భంగా సోమవారం ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా లాంఛనంగా ప్రారంభిస్తారని, అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం మొదలు పెట్టాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా మండల, ఆపై స్థాయి పార్టీ శ్రేణులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'ఎన్నికల సమయం ఆసన్నం కావడంతో పార్టీ శ్రేణులంతా ఈ కార్యక్రమంలో నిమగ్నం కావాలని కోరారు. స్వచ్ఛ అభియాన్ పేరుతో భోగి రోజున ఆలయాల పరిశుభ్రత కార్యక్రమంలో గ్రామస్థాయి బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం 22 వరకు కొనసాగించాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరి చంద్రబాబు ఎమ్మెల్యే అయ్యారు



మాట్లాడుతున్న మాజీ ఎంపీ చింతామోహన్

తిరుపతి (అలిపిరి): కాంగ్రెస్‌లోకి వచ్చిన వెంటనే పోటీ చేసి ఎమ్మెల్యే అయిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ చింతామోహన్ చెప్పారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలను చూస్తే ఈసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. 130 అసెంబ్లీ స్థానాలు, 18 నుంచి 20 ఎంపీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమిలో భాగస్వాములైన కమ్యూనిస్టు పార్టీ నేతలు కూడా బరిలో నిలబడాలని కోరారు. కాకినాడ లోక్‌సభ నుంచి సీపీఎం నేత సీతారాం ఏచూరి, తిరుపతి అసెంబ్లీ నుంచి సినీ హీరో చిరంజీవి, నగరి అసెంబ్లీ నుంచి సీపీఐ జాతీయ నాయకుడు నారాయణ బరిలో నిలవాలని తాను ఆకాంక్షిస్తున్నానన్నారు.

క్లీన్‌స్వీపే లక్ష్యం

ఎన్నికల్లో 175కి 175 సీట్ల సాధన దిశగా సీఎం జగన్ అడుగులు

- జనబలం, సామాజిక న్యాయం గీటురాయిగా సమన్వయకర్తల్లో మార్పులు
- ఇప్పటికే 50 అసెంబ్లీ, 9 లోక్‌సభ స్థానాలకు సమన్వయకర్తల నియామకం
- మెరుగైన ఫలితాల కోసం అవసరమైన చోట్ల మార్పునకు కసరత్తు
- విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయాలని నిర్ణయం
- తొలుత 25న భీమిలిలో ఉత్తరాంధ్ర ప్రాంత కార్యకర్తలతో సమావేశం

సాక్షి, అమరావతి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో 175కు 175 శాసనసభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ఆ పార్టీ అధ్యక్షులు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. జనబలమే గీటురాయిగా.. సామాజిక న్యాయం చేకూర్చడంలో మరో అడుగు ముందుకేస్తూ అవసరమైన అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల్లో సమన్వయకర్తలను మారుస్తున్నారు. ఇప్పటికే 50 శాసనసభ, 9 లోక్‌సభ స్థానాలకు కొత్తగా సమన్వయకర్తలను నియమించారు. మెరుగైన ఫలితాలు సాధించడానికి అవసరమైన చోట్ల సమన్వయకర్తలను మార్చడంపై కసరత్తు కొనసాగిస్తూనే.. క్లీన్‌స్వీపే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు సమాయత్తమయ్యారు. ఇందులో భాగంగా.. రాష్ట్రవ్యాప్తంగా ఐదు ప్రాంతాల్లో కార్యకర్తలతో సమావేశమై.. 175 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించడానికి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేయనున్నారు. ఈ క్రమంలో తొలుత ఉత్తరాంధ్ర ప్రాంత కార్యకర్తలతో విశాఖపట్నం జిల్లా భీమిలిలో ఈనెల 25న సమావేశం నిర్వహించాలని సీఎం జగన్ నిర్ణయించారు. ఇలా ఐదుచోట్ల కార్యకర్తల సమావేశాలు పూర్తయిన వెంటనే ఎన్నికల ప్రచారానికి ఆయన శ్రీకారం చుట్టనున్నారు.



సంక్షేమాభివృద్ధి, సంస్కరణలతో విప్లవాత్మక మార్పు..

అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95 శాతం సీఎం జగన్ అమలుచేశారు. ఇప్పటికి 99.5% హామీలు అమలుచేశారు. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక.. ఇలా అన్ని రంగాల్లో సంస్కరణలతో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాలు.. పునర్విభజన ద్వారా కొత్త జిల్లాల ఏర్పాటుతో సహా వికేంద్రీకరణ ద్వారా సుపరిపాలన అందిస్తున్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) రూపంలో ఇప్పటికే రూ.2.46 లక్షల కోట్లను పేదల ఖాతాల్లో జమచేశారు. నాన్ డీబీటీ రూపంలో రూ.1.67 లక్షల కోట్ల ప్రయోజనాన్ని చేకూర్చారు. డీబీటీ, నాన్ డీబీటీ వెరసి రూ.4.13 లక్షల కోట్ల లబ్ధి చేకూర్చారు. ఇందులో 75% నిధులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే చేరాయి. సంక్షేమాభివృద్ధి, సుపరిపాలనతో వచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రతి నియోజకవర్గంలో కళ్లకు కట్టినట్లు కన్పిస్తున్నాయి. ఆ మార్పును గుర్తుచేసి.. మరింత మేలుచేయడానికి ఆశీర్వదించాలని కోరుతూ 2022, మే 11న గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. ఇంటింటా ఈ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

వైఎస్సార్‌సీపీకి ప్రజాదరణ పైపైకి..

ఇక ప్రతి ఇంట్లో.. ప్రతి గ్రామంలో.. ప్రతి నియోజకవర్గంలో మార్పు కళ్లెదుటే కన్పిస్తున్నప్పుడు 175కు 175 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించడం సుసాధ్యమేనని గడప గడపకూ మన ప్రభుత్వం వర్క్‌షాప్‌లలో ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలకు జగన్ దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో ప్రతి ఇంటికీ చేసిన మంచిని వివరించడానికి చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో 80% ప్రజలు 'మా నమ్మకం నువ్వే జగన్' అంటూ నినదించి, ప్రభుత్వానికి మద్దతు పలికారు. ఇది జాతీయ మీడియా సంస్థలు నిర్వహించిన సర్వేల్లో ప్రస్ఫుటితమైంది. ఈ నేపథ్యంలో.. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే 25కు 25 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించడం తథ్యమని టైమ్స్ నౌ వంటి ప్రముఖ జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే గడాది అక్టోబరు 10న విజయవాడలో పార్టీ ప్రతినిధుల సదస్సు నిర్వహించి 175కు 175 స్థానాల్లో విజయమే లక్ష్యంగా చేపట్టాల్సిన చర్యలపై సీఎం జగన్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

సీఐడీ అధికారుల ఎదుట లొంగిపోయిన చంద్రబాబు

- ముందస్తు బెయిల్ కోసం పూచీకత్తుల సమర్పణ
- పూచీకత్తులు సమర్పించిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర
- సీఐడీ కార్యాలయం వద్ద తెలుగు తమ్ముళ్ల హల్‌చల్



సాక్షి, అమరావతి/ నగరంపాలెం: టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇన్నర్‌రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌లో అక్రమాలు, మద్యం కొనుగోళ్లలో అక్రమాలు, ఉచిత ఇసుక దోపిడీ కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు సీఐడీ అధికారుల ఎదుట శనివారం లొంగిపోయారు. ఆ కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు పూచీ కత్తులు సమర్పించారు. ఈ మూడు కేసుల్లో హైకోర్టు చంద్రబాబుకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో దర్యాప్తు అధికారుల ఎదుట లొంగిపోయి ఒక్కో కేసులో ఇద్దరు పూచీకత్తుతో పాటు రూ.లక్ష చొప్పున ష్యూరిటీ బాండ్లు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. విచారణ కోసం దర్యాప్తు అధికారి పిలిచినప్పుడు హాజరుకావాలని కూడా పేర్కొంది. ఆ మేరకు హైదరాబాద్ నుంచి గన్నవరం చేరుకున్న బాబు పార్టీ నేతలతో కలసి ముందుగా విజయవాడ తులసీనగర్‌లోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లారు. ఇసుక కుంభకోణం కేసులో ముందస్తు బెయిల్ కోసం పూచీకత్తులు సమర్పించారు. అనంతరం తాడేపల్లిలోని సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కార్యాలయానికి వెళ్లారు. ఇన్నర్‌రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌లో అక్రమాల కేసులో ముందస్తు బెయిల్‌కు అవసరమైన పూచీకత్తులు సమర్పించారు. చివరిగా గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్న బాబు మద్యం కుంభకోణం కేసులో పూచీకత్తులు సమర్పించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న టీడీపీ నేత కొల్లు రవీంద్ర, అప్పటి ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీనరేష్ కూడా ముందస్తు బెయిల్ కోసం పూచీకత్తులు సమర్పించారు.

స్పందించని కేడర్

బాబు రాకను పురస్కరించుకుని అందరూ సీఐడీ కార్యాలయానికి రావాలని తెలుగుదేశం గ్రూపుల్లో నిన్నటి నుంచి మెస్సేజులు పెట్టినా కేడర్ స్పందించలేదు. చంద్రబాబు కారుని సీఐడీ కార్యాలయంలోకి అనుమతించగా, కొంతమంది తెలుగు తమ్ముళ్లు ఆకారుతో లోనికి వెళ్లేందుకు పోటీపడ్డారు. అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లను నెట్టేశారు. యువత అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కొద్దిసేపు గలాటా సృష్టించారు. చంద్రబాబు రాకను కవర్ చేసేందుకు వచ్చిన సాక్షి మీడియాపై టీడీపీ నేతలు దుర్భాషలాడుతూ.. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ గొడవ చేశారు.

బాబుకు నిరసన సెగ

కంకిపాడు: పెనమలూరు సీటు సెగ టీడీపీ అధినేత చంద్రబాబుకే నేరుగా తగిలింది. టీడీపీ అధినేత చంద్రబాబు శనివారం కృష్ణాజిల్లా తాడిగడపలోని సీఐడీ కార్యాలయానికి వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో పెనమలూరు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోడే ప్రసాద్ అనుచరులు నిరసనకు దిగారు. పెనమలూరు టికెట్ బోడే ప్రసాద్‌కే ఇవ్వాలని సీఐడీ కార్యాలయం వద్ద బారికేడ్లను తోసుకుంటూ వెళ్లి ప్రసాద్‌కు అనుకూలంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

నయవంచకుడు చంద్రబాబు

- హిందూపురానికి మంచి రోజులు రానున్నాయి..
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



చిలమత్తూరు సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

హిందూపురం: 'ఎన్నికల్లో లబ్ధికోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారుతారు. ఎన్ని హామీలైనా ఇస్తారు. అతనో నయవంచకుడు.. నమ్మి అధికారమిచ్చిన ప్రజలను, పిల్లనిచ్చిన సొంత మామ ఎన్టీఆర్‌కు ద్రోహం చేసిన చంద్రబాబును నమ్మితే నట్టేట మునగడం ఖాయం..అందువల్ల అభివృద్ధికి పట్టం కట్టండి. సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని దేశానికే మోడల్ చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి మద్దతు తెలుపుదాం' అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. హిందూపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం ఆయన వైఎస్సార్‌సీపీ హిందూపురం అసెంబ్లీ, పార్లమెంట్ సమన్వయకర్తలు టీఎన్ దీపిక, బోయ శాంతమ్మలతో కలిసి చిలమత్తూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చేది ప్రజాసేవ చేసేందుకు కాదని, ప్రజల సొమ్ము లూటీ చేసేందుకేనన్నారు. కేసులకు భయపడి హైదరాబాద్ నుంచి అమరావతికి పారిపోయిన వ్యక్తి రాష్ట్ర భవిష్యత్‌కు ఏం గ్యారెంటీ ఇస్తారో చెప్పాలన్నారు. బాబు పాలనలో ఎన్ని అబద్ధపు హామీలిచ్చాడో ప్రజలందరికీ తెలుసని, ఎన్ని సార్లు అవకాశాలిచ్చినా ఆయన వక్ర బుద్ధి పోనిచ్చుకోడని, ఒకవేళ నమ్మితే మాత్రం ఐదేళ్లు జగన్ కోసం మళ్లీ వేచి ఉండాల్సి వస్తుందని, అలాంటి పొరపాట్లు చేయకుండా సరైన నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హిందూపురం నుంచి రెండు దశాబ్దాలుగా టీడీపీ వ్యక్తులే ప్రాతినిధ్యం వహిస్తున్నా.. చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. నమ్మి ఓటేసిన ప్రజలను బాలకృష్ణ నిండా ముంచాడని దుయ్యబట్టారు. జనరంజక పాలన సాగిస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రజామద్దతుతో హిందూపురంలో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడిస్తామని, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపుతామని మంత్రి పెద్దిరెడ్డి చెప్పారు. కార్యక్రమంలో ఏపీ ఆగ్రో చైర్మన్ నవీన్‌నిశ్చల్, వైఎస్సార్ సీపీ హిందూపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్డిశ్వరరెడ్డి, అనంతపురం జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

తప్పుడు రాతలు రాస్తే కోర్టుకీడుస్తా..

- రాజకీయంగా ఎదుర్కోలేకే పచ్చ మీడియా తప్పుడు ఆరోపణలు
- అవినీతి చేశానని నిరూపిస్తే నా ఆస్తి రాసిస్తా
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి

అనంతపురం టవర్‌క్లాక్ : తనను రాజకీయంగా ఎదుర్కోలేకే ఎల్లో మీడియాలో తప్పుడు రాతలు రాస్తోందని, వారిని కోర్టుకు ఈడుస్తానని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు. అనంతపురంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పాతికేళ్లుగా టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు రాప్తాడు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. తాను గెలిచాక అభివృద్ధి చేసి చూపించినట్టు తెలిపారు. నియోజకవర్గంలో నిరుపేదలకు ఇళ్లు కట్టించేందుకు కాంట్రాక్టర్ లోటస్‌తో ఒప్పందం చేసుకున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం పనులు చేయాలని సూచించామని, రూ.55 లక్షలు అడ్వాన్స్ కూడా ఇచ్చినట్టు చెప్పారు. ఎల్లో మీడియా దీనిని వక్రీకరిస్తూ కిడ్నాప్ చేశానంటూ తప్పుడు వార్తలు రాయడం సరైంది కాదన్నారు. ఆ కాంట్రాక్టర్ ఇళ్లు నిర్మించకుండా పారిపోతుంటే అతనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. పేద ప్రజల ఇళ్లకు సంబంధించిన డబ్బు తీసుకుని వెళుతుంటే ఆపానని, అలాంటి కాంట్రాక్టర్‌ను తాను డబ్బులు డిమాండ్ చేయడమేంటని ప్రశ్నించారు. 2006 నుంచి 2014-15 వరకూ తన సంపాదనకు సంబంధించి కోట్లాది రూపాయలు ట్యాక్స్‌ల రూపంలో ప్రభుత్వానికి చెల్లించినట్టు తెలిపారు. ఇవేవీ తెలుసుకోకుండా తనపై తప్పుడు రాతలు రాసిన ఎల్లోమీడియాపై పరువు నష్టం దావా వేస్తానని చెప్పారు. ఇళ్ల నిర్మాణం కోసం లేబర్ కాంట్రాక్ట్ తీసుకున్న సంస్థకు పరిటాల శ్రీరామ్, సీపీఐ రామకృష్ణ మద్దతిస్తున్నారని చెప్పారు.

నిరూపించు రాధాకృష్ణా..

'రాధాకృష్ణా.. నేను అవినీతి చేసింది రూ.500 కోట్లు అంటూ ప్రచురించావ్ కదా.. నీకు దమ్ము, ధైర్యం ఉంటే వాటిని నిరూపించు. అందులో రూ.50 కోట్లు నాకు ఇచ్చి.. మిగతా రూ.450 కోట్లు రాప్తాడు నియోజకవర్గంలోని ప్రజలకు పంచుదాం' అని ప్రకాష్‌రెడ్డి సవాల్ విసిరారు. పరిటాల కుటుంబం ఏనాడూ ఈ ప్రాంతానికి తాగునీరు తెచ్చే ప్రయత్నం చేయలేదని, తాను స్థానికుడిని కాబట్టి అనంతపురం రూరల్ మండలాలకు రూ.95 కోట్లతో శాశ్వతంగా నీటి సమస్య తీర్చే కార్యక్రమానికి పూనుకున్నట్టు తెలిపారు. సీఎం జగన్ ఆశీస్సులతో నిధులు కూడా విడుదల చేయించి పనులు చేపట్టినట్టు చెప్పారు. ఆత్మకూరు మండలంలోని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ తుంగభద్ర జలాలు వస్తున్నాయన్న ప్రచారాన్ని జీర్ణించుకోలేక తనపై ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలకు దిగిందని చెప్పారు. సీపీఐ రామకృష్ణ సిగ్గులేకుండా టీడీపీకి వత్తాసు పలుకుతూ తనపై ఆరోపణలు చేస్తున్నారని ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు సమావేశంలో జెడ్పీటీసీ చంద్ర, నాయకులు శీన, ఈశ్వరయ్య, మున్నా తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహిస్తా

- విపక్ష నేతల్ని తిట్టాలని పార్టీ పెద్దలు నాకు చెప్పారనడం శుద్ధ అబద్ధం
- పార్టీ మారుతున్నాను అన్న ప్రచారంలోనూ నిజం లేదు
- ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి



కందుకూరు: కొంత కాలంగా కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి స్పందించారు. పార్టీ అధిష్టానంతో తనకు విబేధాలున్నాయని, ప్రతిపక్ష నాయకులను తిట్టాలంటూ తనకు పార్టీ పెద్దలు చెప్పారని వస్తున్న ప్రచారాలను ఆయన తిప్పికొట్టారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలన్నీ కేవలం మీడియా సృష్టించినవేనని, తనకు ఎలాంటి సంబంధం లేదని, పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరులోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడు, నాలుగు రోజుల నుంచి మీడియాలో వస్తున్న ప్రచారాలపై తనకు ఎలాంటి సంబంధం లేదని, వీటిపై పార్టీ అధిష్టానం సరైన సమయంలో తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి చేయాలన్నదే తన ప్రధాన కర్తవ్యమన్నారు. పార్టీ టికెట్ ఇవ్వని పక్షంలో ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రాధాన్యత ఇస్తానంటూ చెప్పారు.

తిడితే పార్టీ టికెట్ అని చెప్పలేదు

చంద్రబాబు, లోకేశ్, పవన్‌కళ్యాణ్‌లను తిట్టాలని పార్టీ అధిష్టానం తనతో చెప్పినట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, ఆ విధంగా పార్టీ పెద్దలు తనను ఎప్పుడూ ఆదేశించలేదని స్పష్టం చేశారు. అలాగే తాను తెలుగుదేశం పార్టీలోకి వెళ్తున్నానని జరుగుతున్న ప్రచారంలో కూడా నిజం లేదన్నారు. నియోజకవర్గంలో గందరగోళం సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారంగా ఆయన కొట్టిపడేశారు.

బీసీలకు టికెట్ ఇస్తే స్వాగతిస్తా

కందుకూరు నియోజకవర్గంలో ఈసారి బీసీలకు టిక్కెట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఆ విధంగా పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటే తాను సంపూర్ణంగా స్వాగతిస్తానని, ఇప్పటి వరకు బీసీలు తనకు ఎలాగైతే మద్దతు ఇచ్చారో తాను కూడా బీసీలకు అదే విధంగా మద్దతునిస్తానని చెప్పారు. పేదలకు అండగా నిలబడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు పూర్తి స్థాయిలో పథకాలు అందుతున్నాయంటే అది కేవలం ముఖ్యమంత్రి జగన్ ఘనతేనని స్పష్టం చేశారు.

దళిత, గిరిజనుల అభ్యున్నతి సీఎం జగన్‌తోనే సాధ్యం

- రూ.400 కోట్లతో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు అభినందనీయం
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు




మాట్లాడుతున్న లింగస్వామి

నంద్యాల: దళిత, గిరిజనుల అభ్యున్నతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మాల మహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మేకల లింగస్వామి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని రామకృష్ణ కళాశాల ఆడిటోరియంలో రాజకీయ పార్టీలకతీతంగా ఈ నెల 19న విజయవాడలో జరిగే అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ సభ విజయవంతం చేయాలని దళిత సంఘాలు, మేధావులు, ఉద్యోగుల, ప్రైవేటు ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ విజయవాడలోని 19 ఎకరాల స్థలంలో రూ.400 కోట్లతో ప్రతిష్టాత్మకంగా 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం, 85 అడుగుల పాదపీఠాన్ని సీఎం జగన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు దళిత, గిరిజన ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు అమరావతిలో 30 ఎకరాల్లో రూ.250 కోట్లతో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని జీవో తెచ్చి, కనీసం పునాదులు కూడా వేయలేకపోయాడని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలోనే సామాజిక న్యాయం సాకారమైందన్నారు. బంజార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు నాయక్ మాట్లాడుతూ నవరత్న పథకాలతో ప్రతి పేద, దళిత గిరిజన కుటుంబాలే ఎక్కువగా లబ్ధి పొందాయన్నారు. సీఎం జగన్ విజయవాడలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ సంఘం నేత సుబ్బన్న మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేస్తున్న విద్యా పథకాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో విద్యా కాంతులు విరజిమ్ముతున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఐఆర్‌ఎస్ విశ్రాంత శాస్త్రవేత్త ఎల్.నాగభూషణం, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి బెల్లం రాజ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సర్వయ్య, నంద్యాల మూడో అదనపు సెషన్స్ కోర్టు ఏపీపీ తిరుపతి, ఎన్‌జీవో సంఘం నేత రామారావు తదితరులు పాల్గొన్నారు.

బాబు బీజేపీతో కలిస్తే.. మేము ఇండియా కూటమితోనే

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



కర్నూలు(సెంట్రల్): తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు బీజేపీతో కలవకపోతేనే పొత్తు పెట్టుకుంటామని, ఆయన బీజేపీతో కలిస్తే ఇండియా కూటమితో కలసి పోటీ చేస్తామని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పష్టం చేశారు. శనివారం సీపీఐ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. 17ఏ చట్టం వర్తింపజేసి తనను అరెస్టు చేస్తారనే భయంతోనే చంద్రబాబు బీజేపీతో కలిసేందుకు తంటాలు పడుతున్నారని చెప్పారు. అధికార, ప్రతిపక్షాల తీరు కారణంగానే కేంద్రం నుంచి రావాల్సిన ప్రత్యేక హోదా, కడప స్టీలు ప్లాంటు, వెనుకబడిన జిల్లాల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు రావడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం అంగన్‌వాడీలతో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని సూచించారు. అయోధ్య రామాలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. లౌకిక దేశాన్ని హిందూ దేశంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ఎన్ రసూల్, కె.జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సీనియర్ల మౌనం.. సందేహం!

- టీడీపీని వీడుతారని ప్రచారం
- స్తబ్దుగా ప్రత్తిపాటి, యరపతినేని
- అసంతృప్తిలో అయ్యన్నపాత్రుడు
- దేవినేని ఉమ, అచ్చెన్నాయుడిదీ అదే తీరు

సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు కొందరు ఎన్నికల సమయంలో స్తబ్దుగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. కీలకంగా పని చేయాల్సిన తరుణంలో ముఖం చాటేయడం, పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొనకపోవడంతో టీడీపీ క్యాడర్ ఆందోళన చెందుతోంది. ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు తదితరులు అధిష్టానం తీరుతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే వారు పార్టీ వీడే ఆస్కారమూ ఉందనే వాదన ఆ పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

పూర్తి దూరంగా పుల్లారావు




టీడీపీ హయాంలో మంత్రిగా పనిచేసిన ఆ పార్టీ ముఖ్యనేత ప్రత్తిపాటి పుల్లారావు కొద్దికాలంగా పార్టీపై అసంతృప్తితో బయటకు రావడంలేదు. ఆయన ఇన్‌చార్జిగా ఉన్న చిలకలూరిపేట సీటును వేరే వారికి ఇచ్చేందుకు యత్నించడంతో ఆయన అడ్డుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా పార్టీ సమావేశాల్లో పాల్గొన్నారు. కొద్దిరోజులుగా పూర్తిగా సైలెంట్ అయ్యారు. టీడీపీ రాష్ట్ర కార్యాలయానికీ రావడంలేదని చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీపైనా స్పష్టత లేదు. గతంలో ఆయన చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా ఉండేవారు.

పరపతి తగ్గిన యరపతినేని!



పల్నాడుకు చెందిన మరో కీలక నేత యరపతినేని శ్రీనివాసరావుకు పార్టీలో పరపతి పూర్తిగా తగ్గిందని సమాచారం. ఫలితంగా పార్టీతో అంటీముట్టనట్లు ఉంటున్నారని తెలుస్తోంది. చాలాకాలంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంలేదు. తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గురజాల నుంచి పోటీ చేస్తారో లేదో అనే సందిగ్ధం నెలకొంది.

అయ్యో.. 'చింత'కాయల



ఉత్తరాంధ్రకు చెందిన మరో కీలక నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు అప్పుడప్పుడు మీడియాలో మాట్లాడుతున్నా పార్టీ వ్యవహారాల్లో గతంలో ఉన్నంత చురుగ్గా లేరని చర్చ జరుగుతోంది. ఆయన కుమారుడు విజయ్ కూడా ఇప్పుడు అంత క్రియాశీలకంగా లేరని సమాచారం. గతంలో టీడీపీ సోషల్ మీడియా వింగ్‌కు ఇన్‌చార్జిగా ఉన్న విజయ్‌ను తప్పించి ఆ బాధ్యతలను పయ్యావుల కేశవ్‌కు అప్పగించారు. అప్పటి నుంచి టీడీపీకి, అయ్యన్న కుటుంబానికి దూరం పెరిగినట్లు తెలుస్తోంది. గంటా శ్రీనివాసరావుకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా వారికి నచ్చడంలేదని చెబుతున్నారు.

లోకేశ్ తీరే కారణమా..?

ఇలా సీనియర్లంతా పార్టీపై అసంతృప్తితో మౌనంగా ఉండడానికి చినబాబు లోకేశ్ తీరే కారణంగా తెలుస్తోంది. ఆయన సీనియర్లను దూరం పెట్టడంతో పాటు వారికి వ్యతిరేకంగా జూనియర్లను ఎగదోయడం అసంతృప్తి జ్వాలలను పెంచిందని సమాచారం. ఈ నేపథ్యంలో ప్రత్తిపాటి, యరపతినేని తదితర సీనియర్ నేతలు పార్టీని వీడే ఆస్కారం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది.

లోలోన రగులుతున్న మరింత మంది

మరింత మంది సీనియర్లు లోకేశ్ తీరు కారణంగా లోలోన రగిలిపోతున్నట్టు సమాచారం. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన దేవినేని ఉమామహేశ్వరరావు అప్పుడప్పుడూ మీడియాలో ఫీంకరించడం తప్ప నియోజకవర్గంలో క్రియాశీలకంగా ఉండడం లేదు. ఆయన్ను పార్టీ క్యాడర్ పట్టించుకోవడంలేదు. అసమ్మతి పెరిగిపోవడంతో ఈసారి ఆయనకు సీటు లేదని లోకేశ్ తేల్చి చెప్పినట్లు సమాచారం. దీంతో ఆయన మిన్నకుండిపోయారు.

ఏలూరు జిల్లాలో కీలక నేత చింతమనేని ప్రభాకర్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో నిమ్మకాయల చినరాజప్ప, ఉమ్మడి కర్నూలు జిల్లాలో కేఈ ప్రభాకర్ వంటి నేతలూ చురుగ్గా ఉండడంలేదని పార్టీలో చర్చ జరుగుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కింజరపు అచ్చెన్నాయుడూ మొక్కుబడిగానే వ్యవహరిస్తున్నట్టు సమాచారం. లోకేష్ కోసం ఆయన ప్రాధాన్యాన్ని తగ్గించడమే కాకుండా తరచూ మీడియా సమావేశాలు కూడా నిర్వహించనీయడం లేదని తెలుస్తోంది. అందుకే ఆయన పత్రికా ప్రకటనలతో అచ్చెన్న సరిపెట్టుకుంటున్నారు. పేరుకు అధ్యక్షుడైనా లోకేష్ ఆయన్ను అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదని లోలోపల ఆవేదన చెందుతున్నారని సమాచారం. ఇంకా చాలామంది సీనియర్లు ఇలాగే స్తబ్దుగా ఉండడంతో పార్టీ క్యాడర్ ఆందోళన చెందుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ పుంజుకోకపోవడం, లోకేశ్ వ్యవహార శైలితో పార్టీ పరిస్థితి మరింత దిగజారిందనే వాదన సర్వత్రా వ్యక్తమవుతోంది.

ఇదీ మార్పు



రాజమహేంద్రి.. రాత మారింది

నాలుగేళ్లలో మారిన రాజమహేంద్రవరం రూపురేఖలు ● సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధతో రూ.125 కోట్ల నిధులు కేటాయింపు

రూ.433 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, వసతులు, ఆహ్లాదపరిచే పచ్చదనం

రూ.10 కోట్లతో కంబాలచెరువు సుందరీకరణ

మెడికల్ కళాశాలలో ఈ ఏడాదే ప్రారంభమైన తరగతులు

ఆధునికంగా 'జగనన్న స్మార్ట్ రోడ్లు'

అందుబాటులోకి వచ్చిన హ్యాపీ స్ట్రీట్, ఫుడ్ స్ట్రీట్‌లు

వాటర్ ఫౌంటేన్లు, ఉద్యానవనాలు, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియాలు, సెల్ఫీ స్పాట్లు

పవిత్ర గోదావరి సమీపాన ఉజ్వరిల్లే నగరం రాజమహేంద్రవరం. ఇదొక చారిత్రక, సాంస్కృతిక రాజధానిగా ప్రతీతి చెందిన ప్రాంతం. హోల్ సేల్ వస్త్ర వాణిజ్యానికి చుక్కాని. నవ్య తూర్పు గోదావరి జిల్లాకు కేంద్రం. ఐదు లక్షలు పైగా జనాభాతో తులతూగే సిరులు కలిగిన నగరం. గత పాలకులు కేవలం పుష్కరాల సమయంలోనే నామమాత్రంగా పనులు చేసేవారు. కానీ నాలుగున్నరేళ్లలో నగర అభివృద్ధికి ఎన్నడూ లేని విధంగా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం సాధారణ, మున్సిపాలిటీ, ప్రత్యేక, రాజమహేంద్రవరం నగరాభివృద్ధి సంస్థ (రుడా) నిధులు రూ.558 కోట్లు వెచ్చించింది. ఇందులో రూ.217 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. రోడ్లు, మురుగు కాలువలు, తాగునీటి పథకాల నిర్వహణ చేపడుతోంది. పచ్చదనం పెంపొందించి, పార్కులను అభివృద్ధి చేస్తోంది. అర్బన్ ఫుడ్ ప్లాజా, కంబాల చెరువు పార్కు, పుష్కర ఘాట్ వద్ద పుష్కర ప్లాజా, హ్యాపీ స్ట్రీట్, ఫుడ్ స్ట్రీట్‌లను వినియోగంలోకి తీసుకు వచ్చింది. ప్రభుత్వ వైద్య కళాశాల తరగతులు ప్రారంభమయ్యాయి. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక రూ.7 కోట్లతో 100 అడుగుల రోడ్ల అభివృద్ధి జరిగింది. నగర అభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.125 కోట్ల ప్రత్యేక నిధులు అందించారు.

– షేక్ ఫయాజ్ బాషా, సాక్షి, రాజమహేంద్రవరం



జేఎన్ రోడ్డులోని ఒక పార్కు

పర్యాటక కేంద్రంగా కంబాలచెరువు



సెల్ఫీ పాయింట్

- కంబాల చెరువు విస్తీర్ణం 10 ఎకరాలు
- పార్కులో 6 ఎకరాల్లో చెరువు అభివృద్ధి
- బోటింగ్ సదుపాయం
- 4 ఎకరాల్లో జాగింగ్ ట్రాక్,
- బోట్ సైక్లింగ్, ✓ లేజర్ షో,
- 360 డిగ్రీ సైక్లింగ్,
- 360 డిగ్రీ అమ్యూజ్‌మెంట్ రైడ్,
- ట్రాంపోలిస్ ఎక్విప్‌మెంట్,
- స్కై బెలూన్ (చిల్డ్రన్స్),
- స్కై రోలర్,
- వాటర్ వాకింగ్ బాల్స్,
- బాడీ బార్బింగ్ బాల్స్,
- ఫ్లై కోర్ట్,
- పురుషుల జిమ్,
- సీటింగ్ గ్యాలరీ,
- మెయిన్ ఎంట్రన్స్ ప్లాజా,
- ఓపెటీ జోన్,
- స్టేట్ ప్రైడ్ జోన్,
- చిల్డ్రన్స్ ప్లే ఏరియా
- ఆక్వా లేజర్ షో
- చౌడేశ్వర్ నగర్‌లో రూ. 3 కోట్లతో గ్లో థీమ్ పార్క్
- రూ.90 లక్షలతో సివిల్ పనులు
- రూ.2 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టారు.
- అందుబాటులోకి 300 మీటర్ల వాకింగ్ ట్రాక్



లేజర్ షో

బాపూజీ స్ఫూర్తికి నిదర్శనం దండి మార్చ్

మహాత్మా గాంధీ రాజమహేంద్రవరంతో ప్రత్యేక అనుబంధం ఉంది. ఈ నగరాన్ని బాపూజీ ఐదుసార్లు సందర్శించారు. ఆ అనుబంధానికి ప్రతీకగా దండి మార్చ్ రూపుదిద్దుకుంది. ఇందుకోసం రూ.1.5 కోట్లు నిధులు వెచ్చించారు. 200 మీటర్ల పుష్కర ప్లాజా రోడ్డును పూర్తిగా ఆధునీకరించారు. సందర్శకులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సైన్ బోర్డులు, విద్యుద్దీపాలతో అలంకరించారు. పచ్చదనం పెంపొందించడంతో సెల్ఫీల కోసం యువత పోటీ పడుతోంది. ఏకేజీ కళాశాల వద్ద రూ. 80 లక్షలతో ఏర్పాటైన హ్యాపీ స్ట్రీట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



దండి మార్చ్

జగనన్న స్మార్ట్ రోడ్స్

రూ. 8.5 కోట్లతో 'జగనన్న స్మార్ట్ రోడ్లు'

వై జంక్షన్ నుంచి లాలాచెరువు జంక్షన్ వరకూ 3 కిలో మీటర్లు అధునాతన రహదారి

రోడ్డుకు ఇరువైపులా 2.5 మీటర్ల వెడల్పున ఫుట్‌పాత్‌లు

మధ్యలో ఆహ్లాదాన్ని నింపేలా ముచ్చటగొలిపే ఉద్యానవనాలు

అక్కడక్కడా అందుబాటులోకి సెల్ఫీ స్పాట్లు

గోడలపై రంగురంగుల బొమ్మలు

రూ.5 కోట్లతో వై-జంక్షన్ నుంచి పుష్కర ఘాట్ వరకు ఫుట్‌పాత్‌లు, పార్కింగ్, డస్ట్‌బిన్స్

రూ.12.6 కోట్లతో 16 కిలోమీటర్ల మేర 15 రకాల రహదారుల నిర్మాణం

మెడికల్ కళాశాల నిర్వహణ ఇలా..



ప్రభుత్వ వైద్య కళాశాల

- సెంట్రల్ జైల్ ప్రాంగణంలో రూ.475 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం
- అకడమిక్ కార్యకలాపాలకు ఉద్దేశించిన ప్రీ-ఇంజినీర్డ్ బిల్డింగ్ (పీఈబీ) నిర్మాణం
- 2023–24 విద్యా సంవత్సరానికి అందుబాటులోకి 150 మెడికల్ సీట్లు
- సిబ్బందికి టీచింగ్ స్టాఫ్ క్వార్టర్లు
- మెడికో హాస్టళ్లు
- నర్స్ హాస్టళ్లు
- ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్, బోధనాసుపత్రిలో 54 మంది వైద్యులు,
- 484 మంది నర్సులు
- ఏపీ వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని 500 పడకల బోధనాసుపత్రిగా విస్తరణ

పురోగతి సాధించిందిలా..

- రూ.4.3 కోట్లతో 7.3 కిలోమీటర్ల మేర డివైడర్ల మధ్యలో పచ్చదనం
- 17 కిలోమీటర్లలో 15,000 మొక్కలు
- ఎయిర్‌పోర్టు రోడ్డులో 12 కిలోమీటర్ల మేర రుడా, మున్సిపల్ నిధులతో ఉద్యానవనం
- 40 ఎకరాల విస్తీర్ణంలో 37 పార్కుల సుందరీకరణకు మరో రూ.4.3 కోట్లు
- కొత్తగా 5 పార్కులు (మహాలక్ష్మి పార్క్, గాదాలమ్మ నగర్ పార్క్, ఏకేసీ పార్క్, అంబేద్కర్ పార్క్, సాయిచైతన్య కాలనీ పార్క్, ఎస్‌బీఐ కాలనీ పార్క్)
- రూ.7.26 కోట్లతో జంక్షన్ల ఆధునీకరణ
- రూ. 7.26 కోట్లతో పుష్కర ఘాట్, దేవీచౌక్, దండి మార్చ్ వంటి 12 జంక్షన్లు ఆధునికీకరణ
- రూ.4.6 కోట్లతో అధునాతన కమాండ్ కంట్రోల్ రూము, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- వై-జంక్షన్, హ్యాపీ స్ట్రీట్ వద్ద రూ.1.2 కోట్లతో వాటర్ ఫౌంటేన్లు
- ఆర్ట్స్ కళాశాల వద్ద ఈట్ స్ట్రీట్ అందుబాటులోకి తెచ్చారు.
- రూ.1.2 కోట్లతో ఆనం కళాకేంద్రం వద్ద అతి పెద్ద ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం
- రూ. 2 కోట్లతో పద్మావతీ నగర్ పార్కు వద్ద చిన్నారులకు స్విమ్మింగ్ పూల్
- రూ.53.85 కోట్లతో నగరంలో 51 కిలోమీటర్ల మేర మురుగు కాలువల నిర్మాణాలు, ఆధునీకరణ పనులు
- ఇప్పటికే 39 కిలోమీటర్ల పనులు పూర్తి
- పురోగతిలో 12 కిలోమీటర్ల మేర పనులు
- రూ.5 కోట్లతో 5 అర్బన్ హెల్త్ సెంటర్ల మరమ్మతులు
- ఒక్కో కేంద్రానికి రూ.80 లక్షలు
- 6 యూపీహెచ్‌సీల నిర్మాణం పనులు
- గోదావరి నదిపై హేవలాక్ బ్రిడ్జిపై (పాత రైల్వే వంతెన) 2.7 కిలోమీటర్ల మేర ఆర్నమెంటల్ లైటింగ్

నాలుగున్నరేళ్లలో వివిధ అభివృద్ధి పనులకు విడుదలైన నిధులు

రహదార్లు	రూ.98 కోట్లు
డ్రెయిన్లు	రూ.54కోట్లు
మంచినీటి సరఫరా	రూ.28 కోట్లు
వీధి దీపాలకు	రూ.9 కోట్లు
పార్కులకు	రూ.9కోట్లు
సుందరీకరణకు	రూ.13 కోట్లు
సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్	రూ.16కోట్లు
భవనాలు	రూ.6 కోట్లు
ప్రత్యేక నిధులు	రూ.100 కోట్లు
సీఎం మంజూరు చేసిన నిధులు	రూ.125 కోట్లు



జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డులోని హ్యాపీ స్ట్రీట్



ఏవీ అప్పారావు రోడ్డు సెంటర్ డివైడర్‌లో మొక్కలు

'నాడు-నేడు'తో నూతన రూపు

- రూ. 28 కోట్లతో ప్రైవేటు స్కూళ్లకు దీటుగా 35 పాఠశాలలు ఎంపిక
- మొదటి దశలో శ్రీ పంతం సత్యనారాయణ మున్సిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్, లాలాచెరువు హైస్కూళ్లు ఆధునికీకరణ. రెండో దశలో మరో 60 పాఠశాలల అభివృద్ధి



పంతం సత్యనారాయణ నగరపాలక సంస్థ పాఠశాల

ప్రతిపాదనలు, టెండర్ల దశలో ఉన్న ప్రాజెక్టులు

- నాగులగుట్ట చెరువు వద్ద రూ.12 కోట్లతో క్రికెట్ స్టేడియం నిర్మాణం
- రూ.23 కోట్లతో గోదావరి తీరం వద్ద గోదావరి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో ఆధునీకరణ
- వీఎల్‌పురం వద్ద రూ.23 కోట్లతో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం
- రానున్న రూ.80 కోట్లతో అమృత్ స్కీమ్‌తో చేపట్టనున్న పనులకు ప్రతిపాదనలు సిద్ధం
- ఖేలో ఇండియా పథకం కింద రూ.40 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- రూ.3 కోట్లతో గాంధీపురం వద్ద గ్లో గార్డెన్ నిర్మాణాలు



వై-జంక్షన్‌లోని గ్రాండ్ ట్రంక్ రోడ్డు వాటర్ ఫౌంటేన్



గోదావరిపై విద్యుద్దీపాలంకరణలో హేవలాక్ బ్రిడ్జి

ప్రశాంత వాతావరణంలో జీవించాలి



ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలి. రోడ్లు, డ్రెయిన్లు, వీధి దీపాలు, పార్కులను ఆధునీకరించాం. పచ్చదనాన్ని పెంపొందిస్తున్నాం. తాగునీటి పనుల నిర్వహణకు పెద్దపీట వేస్తున్నాం. నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటాం.

– కె.మాధవీలత, కలెక్టర్, తూర్పు గోదావరి

హరిత నగరంగా తీర్చిదిద్దుతాం



సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. ఆహ్లాదకర ప్రదేశాలతో హరిత నగరంగా తీర్చిదిద్దుతున్నాం. న్యూయార్క్, ఇంగ్లండ్ దేశాల్లో ఓపెన్ ఆడిటోరియంలలో ఓపెన్ స్క్రీన్‌లపై చిత్రాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూస్తూ ఆనందంగా గడుపుతూంటారు. అలాంటి అనుభూతిని కల్పించేందుకు ఆనం కళాకేంద్రంలో ఓపెన్ స్క్రీనింగ్ ఆడిటోరియం తీర్చిదిద్దుతున్నాం

– కె.దినేష్ కుమార్, కమిషనర్, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ

అడ్డంగా దొరికిన 'రింగ్' మాస్టర్

▶ మొదటి పేజీ తరువాయి

పూర్తి ఆధారాలతో సహా వెలికి తీసి కేసు నమోదు చేసింది.

అలైన్‌మెంట్ బాబుది.. ముద్ర కన్సల్టెన్సీది

అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్ కోసం సీఆర్‌డీయే అధికారులు 94 కిలోమీటర్ల పొడవుతో అలైన్‌మెంట్ రూపొందించారు. ఆ ప్రకారం అమరావతిలోని చంద్రబాబు, లింగమనేని, నారాయణ కుటుంబాలకు చెందిన భూములకు 3 కి.మీ. దూరం నుంచి పెద్దమరిమి, నిడమర్రు, చిన వడ్లపూడి, పెద వడ్లపూడి మీదుగా ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మించాలి. దాంతో తమ భూముల విలువ పెరగదని గ్రహించిన చంద్రబాబు, నారాయణ.. సీఆర్‌డీయే అధికారులపై మండిపడ్డారు. వారిద్దరి ఆదేశాలతో సీఆర్‌డీయే అధికారులు ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో మార్పులు చేశారు. అలైన్‌మెంట్‌ను 3 కిలోమీటర్లు దక్షిణానికి జరిపి.. తాడికొండ, కంతేరు, కాజాలలోని చంద్రబాబు, లింగమనేని కుటుంబాలకు చెందిన 355 ఎకరాలు, హెరిటేజ్ ఫుడ్స్‌కు చెందిన 13 ఎకరాలను ఆనుకుని నిర్మించేలా ఖరారు చేశారు. ఆ విషయాన్ని గోప్యంగా ఉంచి చంద్రబాబు, నారాయణ తమ కుటుంబ సంస్థలు హెరిటేజ్, రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్‌లతో పాటు తమ బినామీ లింగమనేని రమేశ్ సంస్థల పేరిట ఇన్నర్ రింగ్ రోడ్డుకు అటూ ఇటూ భారీగా భూములు కొన్నారు. అనంతరం సింగపూర్‌కు చెందిన సుర్బానా జ్యూరాంగ్ కన్సల్టెన్సీని రంగంలోకి తెచ్చారు. అప్పటికే ఖరారు చేసిన ఇన్నర్ రింగ్ రోడ్ డిజైన్‌ను అమరావతి మాస్టర్ ప్లాన్‌లో చేర్చారు. అనంతరం ఎస్టీయూపీ అనే కన్సల్టెన్సీని నియమించారు. కానీ మాస్టర్ ప్లాన్‌లో పొందు పరిచిన అలైన్‌మెంట్‌కు అనుగుణంగానే ఉండాలని షరతు విధించారు. అంటే అప్పటికే సీఆర్‌డీయే అధికారుల ద్వారా తాము ఖరారు చేసిన అలైన్‌మెంట్‌నే ఎస్టీయూపీ కన్సల్టెన్సీ ద్వారా ఆమోదించేలా చేశారు.

'హెరిటేజ్ ఫుడ్స్'కు భూములు

- ఐఆర్‌ఆర్ అలైన్‌మెంట్‌ను మెలికలు తిప్పడం ద్వారా లింగమనేని కుటుంబానికి కల్పించిన ప్రయోజనానికి ప్రతిగా చంద్రబాబు హెరిటేజ్ ఫుడ్స్‌కు భూములు పొందారు. ఈ ప్రక్రియలో అప్పటి హెరిటేజ్ ఫుడ్స్ డైరెక్టర్ హోదాలో లోకేశ్ కీలక భూమిక పోషించారు. ఐఆర్‌ఆర్ అలైన్‌మెంట్‌ను ఆనుకుని ఉన్న కంతేరు గ్రామంలో హెరిటేజ్ ఫుడ్స్‌కు 10.4 ఎకరాలు పొందారు.
- 2014 జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య ఈ భూములను హెరిటేజ్ ఫుడ్స్ కొనుగోలు చేసినట్టు చూపించారు. అంతే కాకుండా లింగమనేని కుటుంబం నుంచి మరో 4.55 ఎకరాలు కొనుగోలు పేరిట హెరిటేజ్ ఫుడ్స్ దక్కించుకుంది. కానీ అప్పటికే ఈ కుంభకోణం గురించి బయటకు పొక్కడంతో ఆ సేల్ డీడ్‌ను రద్దు చేసుకున్నారు. ఐఆర్‌ఆర్ అలైన్‌మెంట్‌ను ఆనుకునే లింగమనేని కుటుంబానికి చెందిన 355 ఎకరాలతోపాటు హెరిటేజ్ ఫుడ్స్ భూములు ఉండటం గమనార్హం.
- క్విడ్ ప్రో కోలో భాగంగా లింగమనేని రమేశ్ కృష్ణా నది కరకట్ట మీద ఉన్న తమ బంగ్లాను చంద్రబాబుకు ఇచ్చారు. దీనిపై కేసు నమోదు కావడంతో ఈ వ్యవహారానికి మసి పూసేందుకు చేసిన యత్నాలు బెడిసికొట్టాయి. ఆ బంగ్లాను అద్దెకు ఇచ్చానని లింగమనేని రమేశ్ చెప్పారు. కానీ ఆయన అద్దె వసూలు చేసినట్టుగానీ చంద్రబాబు చెల్లించినట్టుగానీ ఆదాయ పన్ను వివరాల్లో లేవు.
- తర్వాత ఆ ఇంటిని ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చానని చెప్పారు. మరి అప్పటి చంద్రబాబు ప్రభుత్వం నుంచి హెచ్‌ఆర్‌ఏ ఎందుకు పొందారని ప్రశ్నించేసరికి జవాబే లేదు. దాంతో ఆ బంగ్లాను చంద్రబాబుకు వ్యక్తిగతంగా క్విడ్ ప్రో కో కింద ఇచ్చారన్నది స్పష్టమైంది.

ఐఆర్‌ఆర్ కేసులో నిందితులు

ఏ-1: చంద్రబాబు	ఏ-2: నారాయణ	ఏ-3: లింగమనేని రమేశ్
ఏ-4: లింగమనేని వెంకట సూర్య రాజశేఖర్	ఏ-5: కేపీవీ అంజని కుమార్ (రామకృష్ణ హౌసింగ్ కార్పొరేషన్)	
ఏ-6: హెరిటేజ్ ఫుడ్స్	ఏ-7: ఎల్‌ఈపీఎల్ ప్రాజెక్ట్స్	ఏ-14: లోకేశ్

రూ.177.50 కోట్ల నుంచి రూ.877.50 కోట్లు

ఎత్తుగడల వల్ల చంద్రబాబు, లింగమనేని రమేశ్ కుటుంబాలకు చెందిన భూముల విలువ భారీగా పెరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఖరారుకు ముందు ఆ ప్రాంతంలో ఎకరా భూమి మార్కెట్ ధర ప్రకారం ఎకరా రూ.50 లక్షలు ఉండేది. అంటే ఆ భూముల మార్కెట్ విలువ రూ.177.50 కోట్లుగా ఉండేది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ తర్వాత మార్కెట్ ధర ప్రకారం ఎకరా రూ.2.50 కోట్లు పలికింది. అంటే 355 ఎకరాల విలువ మార్కెట్ ధర ప్రకారం అమాంతం రూ.887.50 కోట్లకు పెరిగినట్టే. ఇక రాజధాని అమరావతి నిర్మాణం పూర్తయితే ఎకరా విలువ సీడ్ క్యాపిటల్ ప్రాంతంలో రూ.4 కోట్లకు చేరుతుందని ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు అప్పట్లోనే ప్రకటించారు. ఇన్నర్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న భూముల విలువ ఎకరా రూ.6 కోట్లకు చేరుతుందని అంచనా వేశారు. అంటే అమరావతి నిర్మాణం పూర్తయితే ఆ 355 ఎకరాల విలువ ఏకంగా రూ.2,130 కోట్లకు చేరుతుందని అంచనా. మార్కెట్ ధర ప్రకారం హెరిటేజ్ ఫుడ్స్ 9 ఎకరాల విలువ రూ.4.50 కోట్ల నుంచి రూ.22.50 కోట్లకు పెరిగింది. అమరావతి రాజధాని నిర్మాణం పూర్తయితే అది రూ.54 కోట్లకు చేరుతుందని లెక్క తేలింది. హెరిటేజ్ ఫుడ్స్ ఒప్పందం చేసుకున్న మరో 4 ఎకరాల విలువ కూడా రూ.24 కోట్లకు చేరుతుంది.

పవన్ కల్యాణ్‌కూ 2.40 ఎకరాల ప్యాకేజీ

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కూడా ఈ ఇన్నర్ రింగ్ రోడ్డు అవినీతి పాపంలో పడికెడు వాటా ఇచ్చారు. ఈ రోడ్డు అలైన్‌మెంట్‌కు సమీపంలోనే ఆయనకు 2.4 ఎకరాల భూమి ఉంది. లింగమనేని కుటుంబం నుంచి ఆ భూములను ప్రభుత్వ ధర ప్రకారం ఎకరా రూ.8 లక్షలు చొప్పున కొనుగోలు చేసినట్టు చూపించారు. ల్యాండ్ పూలింగ్ నుంచి మినహాయింపు కల్పించిన భూమినే పవన్ కల్యాణ్‌కు ఇవ్వడం గమనార్హం.

కృష్ణా నదికి ఇవతలా అవినీతి మెలికలే

- సీఆర్‌డీఏ అధికారులు మొదట రూపొందించిన అలైన్‌మెంట్ ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డును గుంటూరు జిల్లాలోని అమరావతి నుంచి కృష్ణా జిల్లాలోని నున్న మీదుగా నిర్మించాల్సి ఉంటుంది. అందుకోసం గుంటూరు జిల్లాలోని నూతక్కి – కృష్ణా జిల్లా పెద్దపులిపర్రు మధ్య కృష్ణా నదిపై వంతెన నిర్మించాలి. అక్కడి నుంచి తాడిగడప – ఎనికేపాడు మీదుగా నున్న వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు కొనసాగుతుంది. అలా నిర్మిస్తే ఆ ప్రాంతంలోని నారాయణ విద్యా సంస్థల భవనాలను భూ సేకరణ కింద తొలగించాల్సి వస్తుంది.
- దీంతో ఈ అలైన్‌మెంట్‌పై నారాయణ సీఆర్‌డీఏ అధికారులపై తీవ్ర స్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఆయన ఆదేశాలతో ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను 3 కి.మీ. తూర్పు దిశగా మార్చారు. ఆ ప్రకారం గుంటూరు జిల్లాలో రామచంద్రాపురం – కృష్ణా జిల్లా చోడవరం మధ్య వంతెన నిర్మిస్తారు. అక్కడి నుంచి పెనమలూరు మీదుగా నిడమానూరు నుంచి నున్న వరకు ఇన్నర్ రింగ్ రోడ్డును నిర్మిస్తారు. దాంతో నారాయణ కుటుంబానికి చెందిన 9 విద్యా సంస్థల భవనాలను ఆనుకుని ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు.

బాబు, నారాయణ ఆస్తుల అటాచ్‌మెంట్

క్విడ్ ప్రో కో కింద చంద్రబాబు పొందిన కరకట్ట నివాసాన్ని, నారాయణ కుటుంబ సభ్యులు సీడ్ క్యాపిటల్‌లో పొందిన 75,888 చదరపు గజాల ప్లాట్లు, కొలు మొత్తంగా పొందిన రూ.1.92 కోట్లను అటాచ్ చేయాలని సీఐడీ నిర్ణయించింది. ఈ మేరకు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.

నోరు పారేసుకున్న నిమ్మల

ఏకవచనంతో దళిత నాయకుడిపై ఆగ్రహం

- ప్రొటోకాల్ పాటించలేదంటూ డ్రామాలు
- నువ్వు కమిషనర్‌వా చేతకానివాడివా? అంటూ పరుష పదజాలం
- నేను జీతం ఇస్తాను రా.. అంటూ కమిషనర్‌పై ఫోన్‌లో అనుచిత వ్యాఖ్యలు
- టిడ్కో గృహాల పంపిణీపై ఎమ్మెల్యే అక్కసు
- కార్యక్రమం కవరేజీ చేస్తున్న 'సాక్షి' విలేకరిపై ఆగ్రహం

పాలకొల్లు సెంట్రల్: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు మరోసారి నోరు పారేసుకున్నారు. పట్టణ మునిసిపల్ కార్యాలయంలో శనివారం జరిగిన టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమం దీనికి వేదికైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ప్రసాదరాజు తనకు పని ఉందని ముందుగా సభలో మాట్లాడారు. తరువాత లబ్ధిదారునికి ఇంటి తాళం ఇచ్చి టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని నాయకులు సూచించడంతో ప్రసాదరాజు సిద్ధమయ్యారు. దీంతో తాను మాట్లాడేవరకూ ఇళ్లు ఇవ్వడానికి వీలు లేదంటూ రామానాయుడు వాగ్వివాదానికి దిగారు. ప్రసాదరాజు నచ్చజెప్పినా ఎమ్మెల్యే పెడచెవిన పెట్టారు. దీంతో ప్రసాదరాజు సభ నుంచి వెళ్లిపోయారు. ఇంతలో దళిత నాయకుడు చెల్లెం ఆనందప్రకాష్ మాట్లాడుతుండగా 'నువ్వు నాకు మైకు ఎందుకు ఇవ్వవు' అంటూ ఏకవచనంతో కించపరిచే విధంగా మాట్లాడారు. 'ఏకవచనంతో మాట్లాడతారా.. దళితులంటే మీకు అంత చులకనా' అంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో వాగ్వివాదం చేస్తూ రామానాయుడు స్టేజీ కిందకు దిగి కింద బైఠాయించారు. సభలో ఉన్న మహిళలు ఎవ్వరూ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును అనుసరించకపోవడంతో ఏం చేయాలో తోచక అనుచరగణంతో కలిసి వైఎస్సార్‌సీపీ నాయకులతో వాగ్వివాదానికి దిగారు.



సాక్షి విలేకరిని వేలు చూపించి బెదిరిస్తున్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

మునిసిపల్ కమిషనర్‌పై అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులు

'నువ్వు ఓవర్ యాక్షన్ చేస్తున్నావు.. ఇక్కడ సభ ఏర్పాటుచేసి ఎందుకూ పనిచేయని వాళ్లందరినీ వేదిక ఎక్కించావు.. ఎమ్మెల్యేని కింద కూర్చోబెట్టి మైకు ఇవ్వకుండా నీ ఇష్టమొచ్చినట్లు ఆడుతున్నావా.. నువ్వు కమిషనర్‌వా.. లేక ఏమి పని చేస్తున్నావు.. అంత చేతకానివాడివి నువ్వు ఎందుకయ్యా కమిషనర్‌గా. నీకు జీతం కావలసి ఉంటే రా.. ఆ లక్ష రూపాయలు నేనిస్తాను. అంతేగానీ ఇలాంటి తప్పుడు పనులు చేయకు. మీటింగ్ ఎవర్రా నడిపేది.. మీటింగ్ ఎవరు నడిపేది..' అంటూ ఫోన్‌లో మునిసిపల్ కమిషనర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు.

గతంలోనూ ఓ కమిషనర్‌ను దళితులతో కొట్టిస్తానని హెచ్చరికలు

గతంలో టీడీపీ అధికారంలో ఉండగా ఓ మునిసిపల్ కమిషనర్‌ను నిమ్మల ఇలానే బెదిరించారు. బీఆర్‌ఎంవీ బాలికోన్నత పాఠశాల వద్ద ఓ సమావేశంలో 'నేను చెప్పింది చేయకపోతే ఎందుకు నువ్వు.. నేను చెప్పినా చేయవా.. ఆ పని చేయకపోతే ఆ దళితులతోనే నిన్ను కొట్టిస్తా' అంటూ హెచ్చరించిన సంఘటనలు ఉన్నాయి.

'సాక్షి' విలేకరిపై అక్కసు

కమిషనర్‌ను ఫోన్‌లో తిడుతుండగా, ఫొటో తీస్తున్న సాక్షి విలేకరిపై ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తించారు. దాడి చేసే విధంగా మీద మీదకు వచ్చి.. 'నువ్వు సాక్షి.. నన్ను తీయనవసరం లేదు. వెళ్లిపో.. వార్డు కౌన్సిలర్‌గా కూడా గెలవలేని మీ వైఎస్సార్‌సీపీ నాయకులని, మీ జగన్‌మోహన్‌రెడ్డిని తీసుకో.. నా కూడా రాకు.. ఆగు.. నన్ను కత్తితో పొడుస్తావనే భయంగా ఉంది.. నీ వల్ల ప్రాణహాని ఉంది.. ముందు నువ్వు ఇక్కడి నుండి వెళతావా లేదా' అంటూ బెదిరిస్తూ దౌర్జన్యం చేసే ప్రయత్నం చేశారు. గన్‌మేన్, ఇతర అనుచరులు సాక్షి విలేకరిని చుట్టుముట్టి వెనక్కి వెళ్లాలని లాగే ప్రయత్నం చేశారు.

ఎమ్మెల్యే నిమ్మల ఫ్రస్టేషన్‌కు కారణం.. ఓటమి భయమేనా?

ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు నేరుగా చేరుతుండటంతో ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి వెంట ఉన్నారనే నిస్పృహ రామానాయుడులో కనిపిస్తోందని పరిశీలకులు అంటున్నారు. గతంలో స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ వద్ద తను చేస్తున్న ఓ నిరశన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడంతో వారిపై చూపించలేని ఆగ్రహాన్ని పక్కనే ఉన్న ఓ టీడీపీ దళిత నాయకుడిపై చూపించడం, తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులు నిరశన కార్యక్రమం చేస్తున్న సమయంలో పోలీసులు అడ్డుకున్నారని విధినిర్వహణలో ఉన్న సీఐని ఏకవచనంతో సంబోధించడం, గతంలో టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలోనూ ప్రొటోకాల్ పాటించడం లేదంటూ సభను రసాభాస చేయడం వంటి ఘటనలను ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తున్నారు.

ఖండించిన ప్రెస్‌క్లబ్

సాక్షి విలేకరిపై స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ప్రవర్తించిన తీరును ప్రెస్‌క్లబ్ తీవ్రంగా ఖండించింది. తాము వృత్తి ధర్మం పాటిస్తామని, ఇలా ఒక విలేకరిని టార్గెట్ చేసి మాట్లాడటం దారుణమని క్లబ్ అధ్యక్షుడు విన్నకోట వెంకటరమణ అన్నారు. ప్రజాప్రతినిధులు హుందాతనాన్ని నిలబెట్టుకోవాలని, తమ వృత్తి తమను చేసుకోనివ్వాలని కోరారు. ప్రెస్‌క్లబ్ సభ్యులు మద్దా లాజరస్, గోపరాజు గోపి, రామకృష్ణ, భాను, బండి శ్రీను, పీటీ వెంకటేశ్వరరావు, తోట రాంబాబు, అడ్డాల నరేష్, తాళ్ల రాఘవ, పప్పుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

బద్వేల్.. ఓ బలిపీఠం

- లక్కినేని నుంచి ఓబులాపురం వరకు.. టీడీపీ అభ్యర్థులంతా రాజకీయ బాధితులే
- వాడుకొని వదిలేస్తున్న చంద్రబాబు

సాక్షి ప్రతినిధి, కడప: వైఎస్సార్ జిల్లా బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు బలిపీఠంగా మారింది. ఉన్నత ఉద్యోగాలు వదులుకొని రాజకీయాల్లోకి వచ్చిన వారంతా క్రమేపీ తెరమరుగయ్యారు. అటు ఉద్యోగానికి దూరమై, ఇటు స్థానిక నాయకత్వాన్ని మెప్పించలేక రాజకీయాల్లో ఇమడలేకపోతున్నారు. ఆయా అభ్యర్థుల పట్ల అధినేత చంద్రబాబు సైతం ఆదరణ చూపకపోగా..వారిని కరివేపాకు చందంగా అవసరానికి వాడుకొని వదిలేశారు. ఇప్పటి వరకు ముగ్గురికి ప్రత్యక్షంగా ఎదురైన అనుభవమే ఇందుకు నిదర్శనం. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బద్వేల్ నియోజకవర్గంలో దివంగత నేత బిజివేముల వీరారెడ్డిదే ఆధిపత్యం. ఆయన మరణానంతరం 2001 ఉప ఎన్నికల్లో వీరారెడ్డి కుమార్తె కొనిరెడ్డి విజయమ్మ గెలుపొందారు. 2004 ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అరంగేట్రంతోనే విజయం సాధించారు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీదే హవా సాగింది. అనంతరం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావమయ్యాక..మరో పార్టీకి అవకాశం లేకుండా పోయింది. 2009లో బద్వేల్ ఎస్సీ రిజర్వుడు స్థానమైంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి ఒకసారి పోటీ చేసిన అభ్యర్థికి మరోమారు అవకాశం లేకుండా స్థానిక నాయకత్వం మోకాలడ్డుతోంది.

అమృత్‌కుమార్ నుంచి డాక్టర్ రాజశేఖర్ వరకూ..

అధ్యాపకునిగా స్థిరపడిన లక్కినేని అమృత్‌కుమార్ (చెన్నయ్య) 2009లో టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలవగా..ఆ ఎన్నికల్లో ఓటమి చెందారు. 2014 ఎన్నికల నాటికి లక్కినేని పార్టీలో కనుమరుగయ్యారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న ఎన్‌డీ విజయజ్యోతి 2014 టీడీపీ అభ్యర్థిగా తెరపైకి వచ్చారు. 2019 ఎన్నికల నాటికి విజయజ్యోతిని కూడా తెరమరుగు చేశారు. అప్పట్లో ప్రభుత్వ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఓబులాపురం రాజశేఖర్‌కు అవకాశం కల్పించారు. 2024 ఎన్నికల నాటికి డాక్టర్ రాజశేఖర్ రాజకీయ ప్రస్థానమూ ప్రశ్నార్థకంగా మారింది. తాజాగా నీటిపారుదల శాఖలో డీఈగా పనిచేస్తున్న బొజ్జా రోశన్నను తెరపైకి తీసుకువచ్చారు. బొజ్జాతో ఉద్యోగానికి రాజీనామా చేయించి టీడీపీ అభ్యర్థిగా శ్రేణులకు పరిచయం చేస్తున్నారు. ఇలా తెలుగుదేశం పార్టీ ఒక్కొక్కరిని అవసరానికి వాడుకొని వదిలేస్తుండటం రివాజుగా మారిపోయింది.




ఎస్.డి.విజయజ్యోతి



అమృత్‌కుమార్



రాజశేఖర్



జయరాములు

బాబుది సైతం అదే ధోరణి...

ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం కావడంతో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుటుంబానిదే టీడీపీలో ఆధిపత్యం. పార్టీలో క్రియాశీలకంగా పనిచేసినా విజయమ్మ మెప్పు లేకపోతే, ఆయా అభ్యర్థుల రాజకీయ ప్రస్థానం ప్రశ్నార్థకమే అన్నట్లు తలపిస్తోంది. లక్కినేని చెన్నయ్యతో మొదలు డాక్టర్ రాజశేఖర్ వరకూ చోటుచేసుకున్న పరిస్థితే ఇందుకు ఉదాహరణ. ఉన్నత ఉద్యోగాలను పణంగా పెట్టి రాజకీయాల్లోకి వచ్చిన టీడీపీ అభ్యర్థుల పట్ల చంద్రబాబు కూడా అలాంటి ధోరణినే అవలంబిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా ఎన్నికై 2021లో చంద్రబాబును నమ్మి పార్టీ తీర్థం పుచ్చుకున్న అప్పటి ఎమ్మెల్యే తిరువీధి జయరాములు కూడా తర్వాత రాజకీయంగా కనుమరుగయ్యారు. మొత్తంగా పరిశీలిస్తే బద్వేల్ టీడీపీ అభ్యర్థుల పాలిట బలిపీఠంగా మారందని రాజకీయ పరిశీలకులు వెల్లడిస్తున్నారు.

వలస పక్షులు గాలికే

సత్యసాయి జిల్లా టీడీపీలో అసమ్మతి గళం

సాక్షి, పుట్టపర్తి: టీడీపీలోకి వచ్చే వరకూ మొత్తం తానే చూసుకుంటానని చెప్పిన ఆ పార్టీ అధినేత చంద్రబాబు.. ఇప్పుడు వలస పక్షులను గాలికొదిలేశారు. దీంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పదవులు, డబ్బు ఆశజూపి పచ్చ కుండువా కప్పి ఇప్పుడు వారితో అంటీముట్టనట్లుగా ఉంటున్నారు. కనీసం సీటు విషయంలో హామీలు రాకపోవడంతో వారంతా మరోసారి జంప్ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సత్యసాయి జిల్లాలో కాంగ్రెస్, వైఎస్సార్‌సీపీ నుంచి కొనసాగిన కొందరు గత 2014–19 మధ్య ప్రలోభాలకు లొంగి టీడీపీ పంచన చేరారు. టీడీపీ ఓటమి అనంతరం ముందుగా ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు వారికి న్యాయం చేయలేదు. వచ్చే ఎన్నికల్లో తప్పక న్యాయం చేస్తామని కాలయాపన చేస్తూ వచ్చారు. ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని నిలదీస్తున్నా.. ఒక్కరికీ భరోసా ఇవ్వలేదు.

కదిరిలో అత్తార్ అవస్థలు

2014లో వైఎస్సార్‌సీపీ నుంచి గెలిచిన అత్తార్ చాంద్‌బాషా.. టీడీపీలో చేరారు. మంత్రివర్గంలో చోటు కల్పిస్తానని చెప్పి చివరకు హ్యాండిచ్చారు. 2019లో టికెట్ ఇవ్వలేదు. ఈ ఎన్నికల్లో కూడా అవకాశం లేదు. నకిలీ డీడీల కుంభకోణం కేసులో ఉన్న కందికుంట వెంకట ప్రసాద్‌కు టికెట్ ఖరారనే ప్రచారంతో చాంద్‌బాషా పునరాలోచనలో పడ్డారు.

హిందూపురంలో అంబిక కష్టాలు

కాంగ్రెస్ తరఫున 2009లో హిందూపురం నుంచి పోటీ చేసిన అంబికా లక్ష్మీనారాయణ ఆ తర్వాత టీడీపీలో చేరారు. హిందూపురం ఎంపీ లేదా అసెంబ్లీ సీటు ఇస్తామని హామీ ఇచ్చారు. 2014, 2019లో మొండిచేయి చూపారు. రానున్న ఎన్నికల్లో అవకాశం వస్తుందని ఎదురు చూడగా.. ఈసారీ నిరాశ తప్పదని తెలుస్తోంది.

ధర్మవరంలో పరిటాల తంటాలు

రాప్తాడులో ఓటమి తర్వాత పరిటాల శ్రీరామ్ ధర్మవరం ఇన్‌చార్జ్‌గా మారారు. టీడీపీ తరఫున వరదాపురం సూరి టికెట్ ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. నాలుగేళ్ల పాటు రాప్తాడు వదిలి ధర్మవరం వచ్చినా అధిష్టానం నుంచి సరైన గుర్తింపు లేదని పరిటాల వర్గీయులు వాపోతున్నారు.

పుట్టపర్తిలో 'పల్లె' కష్టాలు

కదిరికి చెందిన పల్లె రఘునాథరెడ్డి పుట్టపర్తి టీడీపీ ఇన్‌చార్జ్. స్థానికేతరుడు కావడంతో పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పల్లె రఘునాథరెడ్డిపై వ్యతిరేకత ఉంది. ఈ నేపథ్యంలో అధిష్టానం పునరాలోచనలో పడింది.

తేలని సీట్ల పంచాయితీ..

మూడు గంటలు భేటీ అయినా అస్పష్టతే..

- పవన్‌తో బాబు విందు సమావేశం
- 50 సీట్లు కావాలని కోరిన పవన్.. ఎటూ తేల్చని బాబు
- టీడీపీ నుంచి కొందరిని జనసేనకు పంపి అక్కడి సీట్లు ఇచ్చే ప్రతిపాదనలపైనా సమాలోచనలు



సాక్షి, అమరావతి: టీడీపీ, జనసేన పొత్తు చర్చలు ఎటూ తేలడంలేదు. ఇప్పటికే పలుసార్లు సమావేశమై సమాలోచనలు జరిపిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు శనివారం మరోసారి మూడు గంటల పాటు సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ఉండవల్లిలోని తన నివాసంలో శనివారం రాత్రి పవన్, నాదెండ్ల మనోహర్‌తో చంద్రబాబు విందు సమావేశం నిర్వహించారు. చంద్రబాబు, లోకేశ్.. పవన్, నాదెండ్ల మాత్రమే ఈ సమావేశంలో పాల్గొన్నారు. తొలుత నలుగురు సమావేశమై పలు అంశాలపై చర్చించగా, ఆ తర్వాత చంద్రబాబు, పవన్ ఒకచోట, నాదెండ్ల, లోకేశ్ మరోచోట విడివిడిగా సమావేశమయ్యారు. సీట్ల సర్దుబాటుపై ఈ సమావేశంలోనూ స్పష్టత రాలేదని తెలిసింది. ఇప్పటికే ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయాలని నిర్ణయించగా దాన్ని ఎప్పుడు, ఎక్కడ చేయాలనే దానిపై చర్చించారు. టీడీపీ గత మహానాడులో చెప్పిన ఆరు అంశాలతోపాటు జనసేన నుంచి మరిన్ని అంశాలతో కలిసి ఉమ్మడి మేనిఫెస్టో రూపొందించారు. సంక్రాంతి తర్వాత దీన్ని చంద్రబాబు, పవన్ కలిసి విడుదల చేయనున్నారు.

50 సీట్లు ఇవ్వండి..

అలాగే.. ఈ సమావేశంలో జనసేనకు ఇచ్చే సీట్లపైనే చర్చ జరిగింది. 50 సీట్లు కావాలని పవన్ చంద్రబాబును అడిగినట్లు సమాచారం. జిల్లాల వారీగా తాము కోరుతున్న సీట్లు, అక్కడ బలం, వచ్చే ఓట్ల గురించి పవన్ తన జాబితాను చంద్రబాబుకు ఇచ్చారు. కానీ, ఎన్ని సీట్లనే విషయాన్ని ఈ సమావేశంలోనూ చంద్రబాబు స్పష్టం చేయలేదు. సీట్ల సంఖ్య తేలకపోయినా ముందు ఉమ్మడి జాబితా ఇద్దామని ఆయన చెప్పినట్లు తెలిసింది. ఒకవైపు వైఎస్సార్‌సీపీ మూడు జాబితాలు విడుదల చేసి దూకుడుగా వెళ్తుండగా తాము వెనుకబడిపోయామని వారు చర్చించుకున్నారు. అందుకే వెంటనే ఏదో ఒక జాబితా విడుదల చేయాలని నిర్ణయించారు. 27 మందితో మొదట ఒక జాబితా విడుదల చేద్దామని చంద్రబాబు చెప్పినట్లు తెలిసింది. ఇందులోనే టీడీపీ తరఫున 20 మంది వరకు ఉండేలా చూసుకుని, మిగిలిన స్థానాల్లో జనసేన అభ్యర్థులను ప్రకటించాలని ఒక అంచనాకు వచ్చారు. జనసేనకు తొలి జాబితాలో ఇచ్చే ఆ సీట్లపైనా సమావేశంలో చర్చించారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ జాబితా విడుదల చేయనున్నారు. టీడీపీ నుంచి కొందరిని జనసేనకు పంపి అక్కడి సీట్లు ఇచ్చే ప్రతిపాదనలపైనా సమాలోచనలు జరిగాయి. బీజేపీతో పొత్తు అంశంపైనా మంతనాలు జరిపినట్లు సమాచారం. బీజేపీ ఇంకా ఏమీ తేల్చకపోవడంవల్ల సీట్ల సర్దుబాటు ఇబ్బందిగా మారిందని, దీనిపై త్వరలో నిర్ణయం వెలువడేలా చూడాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో చంద్రబాబు, లోకేశ్, పవన్, నాదెండ్ల మాత్రమే ఉండడం చర్చనీయాంశమైంది.

క్లుప్తంగా...

అంతర్వేదిలో హైకోర్టు సీజే ప్రత్యేక పూజలు



అంతర్వేది ఆలయంలో ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

సఖినేటిపల్లి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అంతర్వేది శ్రీలక్ష్మీనృసింహ స్వామివారిని ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ప్రధానార్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్, స్థానాచార్య వింజమూరి రామ రంగాచార్యులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు వారికి వేదాశీర్వచనాలు పలికారు. స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాలను ఆలయ సూపరింటెండెంట్ పి.విజయ సారథి అందజేశారు.

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి శేషసాయి



తిరుమల ఆలయం వెలుపల ఏపీ హైకోర్టు జస్టిస్ ఏ.వెంకట శేషసాయి

తిరుమల: తిరుమల శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలుకగా.. టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో తమిళనాడు, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వైద్యనాథన్, జస్టిస్ పీఎస్ దినేష్ కుమార్, జస్టిస్ వెంకటేష్ నాయక్ ఉన్నారు.

భృంగి వాహనంపై మల్లన్న దర్శనం



శ్రీశైలం టెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. రెండో రోజు శనివారం సాయంత్రం 6.30 గంటలకు ఆలయంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులను మేళతాళాల నడుమ తోడ్కొని వచ్చి భృంగి వాహనంపై ఆశీనులు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. అనంతరం భృంగి వాహనంపై స్వామివారు పుర వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

సింహాద్రిలో విద్యుదుత్పత్తి పునరుద్ధరణ

పరవాడ (పెందుర్తి): అనకాపల్లి జిల్లా పరవాడ సమీపంలోని సింహాద్రి ఎన్టీపీసీలో మొదటి యూనిట్‌లో సాంకేతిక సమస్యలతో గురువారం అర్ధరాత్రి ఒంటి గంటకు నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తిని మరమ్మతుల అనంతరం శనివారం మధ్యాహ్నం 12 గంటలకు పునరుద్ధరించారు. 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన మొదటి యూనిట్‌లో వార్షిక మరమ్మతుల అనంతరం ఇటీవలే విద్యుదుత్పత్తిని పునరుద్ధరించిన విషయం తెలిసిందే. మళ్లీ అదే యూనిట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడం వలన విద్యుదుత్పత్తి నిలిచిపోయింది. అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించారు. ప్రస్తుతం నాలుగు యూనిట్లు యథావిధిగా పనిచేస్తున్నాయని ఎన్టీపీసీ అధికార వర్గాలు వెల్లడించాయి.

వేటకు వెళ్లి.. తుపాకీ తూటాకు బలై..

యువకుడి దుర్మరణం



బంగారుపాళెం (చిత్తూరు జిల్లా): వేట కోసం వెళ్లి మరో వేటగాని నాటుతుపాకీ తూటాకు ఓ యువకుడు బలైన ఘటన బంబంగారుపాళెం మండలంలోని కేయం కండ్రిగ(కంతలచెరువు) గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ నాగరాజారావు కథనం మేరకు.. గ్రామానికి చెందిన బాబు కుమారుడు ఉమాపతి (22) నాగాల ఇండ్లు అటవీ ప్రాంతంలో అడవి జంతువుల కోసం వేటకు వెళ్లాడు. అదే గ్రామానికి చెందిన మరో వేటగాడు నాగరాజు అతని మిత్రులు వేటకోసం అప్పటికే అదే ప్రాంతంలో వేచి ఉన్నారు. అక్కడ కదలికల శబ్దం రావడంతో అడవి జంతువని భావించి నాగరాజు నాటు తుపాకీ కాల్చాడు. ఆ తూటా ఉమాపతికి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. సీఐ నాగరాజారావు శనివారం ఘటనా స్థలానికి చేరుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి 11

పెళ్ళిచూపులు

ఆదివారం 14-1-2024

వధువు కావలెను



2nd మ్యారేజ్ /CNB / 43y / 5'6"/ BA/Job/Salary: 50K/Hyd వరుడుకు అందమైన వధువు కావలెను. Ph: 9248011114 [H-801510]

మాల/29/5'9"/B.Tech(ECE) Group-1 Officer, Good Familybackground వరుడికి తగిన వధువు కావలెను. No brokers. 9493285326 [HA-14066]

కుల కట్న ప్రసక్తి లేదు/SC మాల లేటు/ 46/5'1"/B.Tech/MBA/LLB/PhD/40K PM కొంచెం శారీరక వైకల్యం కాలు/హైదరాబాద్‌లో స్థిరపడిన వరుడికి 1st/2nd వధువు కావలెను. డైరెక్ట్ ఫోన్. 7702438915 [HA-13010]

కుల కట్న ప్రసక్తి లేని 37 సం॥ల వయస్సు గల వరుడుకు వధువు కావలెను. వధువుకు మొదటి/ రెండవ, విడో పిల్లలు ఉన్న వారైనా సంప్రదించండి. జాతి ప్రసక్తి లేదు. Ph: 6301055248, 7396730091 [HA-30962]

రెడ్డి/32Y/ 5.4/ Fair నెలకు 1.5 లక్షల జీతం, దుబాయ్‌లో జాబ్ చేసే వరుడికి తగిన వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర: 98484 86244 [L-822308]

వరుడు కావలెను



బ్రాహ్మణ/27y/5'4"/డిగ్రీ "35y/5'3"/ఇంటర్ " 21y/5'4"/B.Sc" వధువులకు వరులు కావలెను. పురోహితులకు Pvt & Govt జాబ్, బిజినెస్, కట్నాలు ఆశించనివారికి (2nd మ్యారేజ్ Also ok) : 7993666235 [HA-14066]

రెడ్డి/38y/B.Tech/MBA/SWE/ 3 లక్షల (PM) తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను (కులంతో వయస్సుతో, ఆస్తితో సంబంధం లేదు) 2 మ్యారేజ్ మని సపోర్ట్ చేయబడును. సంప్ర : 8341454870 [H-801510]

కుల పట్టింపు లేదు/22y&24y& 26y& 28y& 29y&31y&33y&34y&35y&37y&39y&40y&41y&43y &45y&47y&49y&51y&53y&54y&55y&57y&58y&59 y"మా సేవ" (Since 1998) : PH/WA : 9291503949. [HA-14066]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి MBBS, MD, 29, 6' 1", PG Doctor, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి San Francisco, BE, MS, 28, 6' 1", SWE, 200 K, 80 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 30, 5' 10", Qualcomm, 300 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, USA, BS, 29, 6', Sr SWE, 200 K, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, MD, 27, 5' 6", PG Doctor, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 26, 5' 6", SWE, 200 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, Citizen, BS, 28, 5' 4", Analyst, 30 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (IIM), 28, 5' 7", 30 L P/A, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 10", Cloud Engineer, 30 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 30, 6', Software Developer, 140 K, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA, BE, MS, 30, 5' 7", 120 K, H1, 25 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 32, 5' 10", USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 28, 5' 8", Data Engineer, 100 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Seattle, BE, MS, 26, 5' 7", SWE, 130 K, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, 27, 5' 4", Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, Dallas, BE, MS, 32, 5' 5", SWE, 100 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER


2వ పెళ్లి/B.Tech/NIT/Govt. టాక్స్ అసిస్టెంట్/ఇన్‌కమ్‌టాక్స్ Dept/50000/- PM/5'5" ఎత్తు/30 సం॥ల వధువుకి వరుడు కావలెను. Ph: 9963757612 [HA-14066]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/1 Lakh PM/ 5'5" ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. 8897389698 [HA-14066]

ఆస్తి, కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను/60y/5'4"/విడో/Govt.పెన్షనర్/5 0K/PM/ఆంధ్రాలో కొబ్బరితోట/పిల్లలు లేరు/2 సొంత ఇల్లులు. Ph: 9063539575 [H-801510]

(కుల పట్టింపు లేదు) రెడ్డి/30y/5'3"ఎత్తు పెద్ద ప్రాపర్టీ కలిగి తండ్రి లేని వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను (ఆస్తి పట్టింపు లేదు) Photos Whatsapp Send me. Ph: 9885492498 [H-801510]

వేదికలు



గౌడ, ఈడిగ, శెట్టిబలిజ, యాత, శ్రీశైవ మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు. "శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో, DSNR, Hyd. వ్యవస్థాపకులు స్వర్గీయ S.శారదా గౌడ్. S.వామయ్య గౌడ్. Ph: 8790690309 [H-801510]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14076]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14076]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14076]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14076]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles తో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7093969457/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14076]

పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారా! వ్యక్తిగతంగా పెళ్లి సంబంధాలు చూడాలా!! సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్,VIP అన్ని కులాలకు Fast Settelment పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-1985]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 28-1-2024వ తేదీ ఉ॥ 9 గం॥లకు 64వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయం వేదిక మరియు మ 2॥లకు 19వ పునర్వివాహ పరిచయ వేదిక, విజయవాడ, K.B.N. కాలేజీలో జరుగును. ✆ 99895 00130 [B-1234]

15లో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriagelines.com ✆ 94920 33897, 94904 16355, 94407 85888 [B-610]

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

ఆదాయ పన్ను చెల్లించే మహిళల్లో రాష్ట్రం నాలుగో స్థానం

ఆంధ్రప్రదేశ్‌లో ఇన్‌కం టాక్స్ చెల్లిస్తున్న స్త్రీలు 15.20 శాతం



- దేశం మొత్తం పన్ను చెల్లించే మహిళలు 15 శాతం
- తొలి మూడు స్థానాల్లో కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, పంజాబ్
- ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక వెల్లడి

సాక్షి, అమరావతి: మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయన్న భావనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో అక్కచెల్లెమ్మలకు అనేక విధాలుగా చేయూతనిస్తున్నారు. డ్వాక్రా సభ్యులు సహా రాష్ట్రంలోని మహిళల కోసం పలు పథకాలు ప్రవేశపెట్టారు. సీఎం జగన్ అందించిన చేయూతను మహిళలు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా బలోపేతమవుతున్నారు. పేదరికం నుంచి ఆదాయ పన్ను చెల్లించే స్థాయికి చేరుతున్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లించే మహిళల్లో దేశంలో ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో ఉంది. తొలి మూడు స్థానాల్లో కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, పంజాబ్ ఉన్నాయి. దేశం మొత్తం వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లించే మహిళల శాతం కన్నా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా ఉంది. ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక వెల్లడించిన తాజా లెక్కలివి. దేశం మొత్తం వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లించే మహిళలు దాదాపు 15 శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 15.20 శాతం మంది ఉన్నారని ఆ నివేదిక వెల్లడించింది. మరో పక్క దేశంలో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం 2017–18తో పోలిస్తే 2022–23లో భారీగా పెరిగిందని నివేదిక వెల్లడించింది. 2017–18లో దేశంలో మహిళా శ్రామిక శక్తి 23.3 శాతం ఉండగా 2022–23లో ఏకంగా 13.7 శాతం పెరిగి 37 శాతానికి చేరిందని పేర్కొంది. వ్యవసాయ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరుగుతోందని, పురుషుల భాగస్వామ్యం తగ్గుతోందని తెలిపింది. వ్యవసాయ రంగంలో మహిళల భాగస్వామ్యం 2017–18లో 57 శాతం ఉండగా 2022–23లో 64.3 శాతానికి పెరిగినట్లు వివరించింది. అత్యధికంగా జార్ఖండ్, ఒడిశా, గుజరాత్ రాష్ట్రాల్లో వ్యవసాయ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరిగినట్లు పేర్కొంది. వ్యవసాయ రంగంలో 2017–18లో పురుషుల భాగస్వామ్యం 40.2 శాతం ఉండగా 2022–23లో 37.1 శాతానికి తగ్గినట్లు నివేదిక తెలిపింది.

వివిధ రాష్ట్రాల్లో వ్యక్తిగత ఆదాయ పన్ను రిటర్న్‌లు దాఖలు చేసిన మహిళల శాతం

రాష్ట్రం	ఐటీ రిటర్న్‌లు దాఖలు చేసిన మహిళల శాతం
కేరళ	22.26
తమిళనాడు	21.25
పంజాబ్	16.9
పశ్చిమ బెంగాల్	16.9
ఆంధ్రప్రదేశ్	15.20
తెలంగాణ	15.19
ఢిల్లీ	14.16
కర్ణాటక	13.7
గుజరాత్, మహారాష్ట్ర	12.6
ఛత్తీస్‌గఢ్	10.5
హరియాణ	10.12

15న గిరిజనులతో ప్రధాని మోదీ ముఖాముఖి

బుట్టాయగూడెం: ఏలూరు జిల్లా కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని కొండరెడ్డి గిరిజనులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ఈ నెల 15వ తేదీన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారని ఐటీడీఏ పీవో ఎం.సూర్యతేజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఎం జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం జన్‌మన్) కార్యక్రమం అమలులో భాగంగా ప్రధానమంత్రి కొండరెడ్డి గిరిజనులతో మాట్లాడతారని పేర్కొన్నారు. పీఎం జన్‌మన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ఎంపిక చేసిన గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి గిరిజన ప్రాంతంలోని కొండరెడ్డి గిరిజన లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.

రిటైర్డ్ అడిషనల్ డీజీపీ బాబూరావుకు అవార్డు

సాక్షి, అమరావతి: మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ అడిషనల్ డీజీపీ కూచిపూడి బాబూరావుకు ప్రతిష్టాత్మక ఫ్రాన్స్ ఎకోల్ సుపీరియర్ రాబర్ట్ డీసోర్బన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలతో బాబూరావు పోలీస్ అధికారిగా ప్రజలకు చేసిన సేవలను గుర్తించిన ఈ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ఈనెల 12న దుబాయ్‌లో ప్రదానం చేసింది. బాబురావుది గుంటూరు జిల్లా, అమృతలూరు మండలం, పెదపూడి గ్రామం. తల్లిదండ్రులు కూచిపూడి అనంతమ్మ–ప్రకాశం ఇద్దరూ ఉపాధ్యాయులే. బాబురావు ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ఎంఏ పట్టా అందుకున్నారు. 1991లో మధ్యప్రదేశ్ కేడర్‌లో ఐపీఎస్‌కు సెలెక్ట్ అయ్యారు. వివిధ హోదాల్లో 36 ఏళ్ల పాటు పోలీసు అధికారిగా, మచ్చలేని వ్యక్తిగా ప్రజాసేవలో మమేకం అయ్యారు.

మీడియా అకాడమీ చైర్మన్ పదవికి కొమ్మినేని రాజీనామా

పూర్తిగా సహకరించిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తున్నానని సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 వరకు ప్రభుత్వ సెలవులు ఉన్నందున 17వ తేదీ నుంచి రాజీనామా అమల్లోకొస్తుందని వెల్లడించారు. తనపై నమ్మకంతో కేబినెట్ మంత్రి హోదాతో మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమించి పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 2022 నవంబర్ 10న బాధ్యతలు చేపట్టానని, వర్కింగ్ జర్నలిస్టుల కోసం చేసిన కార్యక్రమాలు తనకు సంతృప్తినిచ్చాయని పేర్కొన్నారు. సీఎం ప్రవేశపెట్టిన పాలనా సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు పత్రికా ముఖంగా ప్రజలకు వివరించడంతో పాటుగా అనంతపురం నుంచి శ్రీకాకుళం జిల్లా ఉద్దానం వరకు జరిపిన పర్యటనల్లో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మొదలైన ప్రాజెక్టులు, ఉద్దానం కిడ్నీ వ్యాధుల పరిశోధనా కేంద్రం వంటి వాటి అభివృద్ధిని స్వయంగా పరిశీలించి ప్రజలకు మీడియా ద్వారా వివరించగలిగినట్టు కొమ్మినేని వివరించారు.

చెమటతో షుగర్ టెస్ట్

- సరికొత్త పరికరాన్ని తయారు చేసిన డాక్టర్ శ్రీనివాసరావు
- పేటెంట్ హక్కు కూడా ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం
- ఇక నొప్పి లేకుండా చక్కెర పరీక్షలు

ఉంగుటూరు: యూరిన్ నుంచి షుగర్ టెస్ట్ చేయడం చూశాం.. రక్తం నుంచి బ్లడ్‌లో గ్లూకోజ్ లెవల్స్ కనుగొనడం చూశాం. కానీ, ఓ వ్యక్తి చెమట నుంచి ఆ వ్యక్తి శరీరంలోని షుగర్ లెవల్స్ కనుక్కోవడం ఎప్పుడన్నా చూశామా? ఆ అద్భుతాన్ని సాకారం చేశారు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన డాక్టర్ పూసా చిరంజీవి శ్రీనివాసరావు. రక్త నమూనా తీసి బ్లడ్ షుగర్ పరీక్షలు చేసే విధానానికి స్వస్తి పలికి కేవలం చెమటను పరీక్షిస్తే షుగర్ ఫలితాలు తెలిపే యంత్రాన్ని కనుగొన్నారు. ఈ పరికరానికి కేంద్ర ప్రభుత్వం పేటెంట్ హక్కు కూడా ఇచ్చింది. శ్రీనివాసరావు కనుగొన్న యంత్రం ద్వారా సూదితో పొడిచే పని ఉండదు.



ఇలా కనిపెట్టారు..

ఉంగుటూరు మండలం నారాయణపురానికి చెందిన డాక్టర్ పూసా చిరంజీవి శ్రీనివాసరావు ప్రస్తుతం కాన్పూరు ఐఐటీలో సీనియర్ ప్రాజెక్టు సైంటిస్టుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో అందుబాటులో అతి తక్కువ ధరతో షుగర్ పరీక్ష చేసే పరికరాన్ని తయారు చేయాలని సంకల్పించారు. మార్కెట్లలో ఉన్న చాలా పరికరాల కంటే సౌకర్యవంతమైన, చౌకైన, వేగవంతమైన పునర్వినియోగపరచదగిన, స్థిరమైన పరికరాన్ని ఆయన కనుగొన్నారు. అదే నాన్ ఎంజైమాటిక్ ఎలక్ట్రో కెమికల్ స్వెట్ గ్లూకోస్ ఎనలిటిక్ డివైజ్. ఈ పరికరం స్వేద నమూనాల ద్వారా మధుమేహాన్ని గుర్తిస్తుంది. తద్వారా రోగికి ఎలాంటి నొప్పీ లేని సౌకర్యవంతమైన విధానం అందుబాటులోకి వచ్చింది. ఈ పరికరంలో సెన్సార్ అనే పరికరం కీలక భాగంగా ఉంటుంది. అది స్వేదాన్ని గుర్తించడానికి ఒక నిమిషం పడుతుంది. విశ్లేషించి ఫలితాలను అందించడానికి మరో నిమిషం తీసుకుంటుంది. ఇప్పటివరకు షుగర్ పరీక్షలకు సంబంధించి ఉన్న పరికరాల్లో ఇదే అత్యంత వేగవంతమైన, సౌకర్యవంతమైన, చౌకైన పరికరంగా చెబుతున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



ప్రభుత్వం జారీ చేసిన పేటెంట్ సర్టిఫికెట్

నాలుగున్నరేళ్ల తర్వాత వచ్చినా స్పందన కరువు

- సంక్రాంతి పేరిట భీమవరానికి ఎంపీ రఘురామకృష్ణరాజు



సాక్షి, భీమవరం/పాలకొల్లు సెంట్రల్: నాలుగున్నరేళ్లుగా సొంత నియోజకవర్గానికి దూరంగా ఉంటూ ప్రచారం కోసం పాకులాడుతున్న ఎంపీ రఘురామ కృష్ణరాజు ఎట్టకేలకు శనివారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం వచ్చారు. గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున నరసాపురం ఎంపీగా గెలుపొందిన రఘురామకృష్ణరాజు ఆ తర్వాత ప్లేటు ఫిరాయించారు. ప్రతిపక్ష పార్టీలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో సొంత నియోజకవర్గానికి ముఖంచాటేసిన ఆయన సంక్రాంతి పండుగ పేరిట నాలుగున్నరేళ్ల తర్వాత వచ్చారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటం వల్లే ఆయన వచ్చారని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ప్రచార ఆర్భాటం కోసం జిల్లా ముఖద్వారమైన ఆచంట నియోజకవర్గం నుంచి పాలకొల్లు, భీమవరం మీదుగా కాళ్ల మండలం పెద అమిరంలోని తన నివాసం వరకు టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన వారితో కార్లు, బైక్ ర్యాలీ ఏర్పాటుచేసుకున్నారు. భారీ ఎత్తున జనం, 600 కార్లతో ర్యాలీగా తరలిరావాలని సన్నాహాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో స్థానికుల నుంచి స్పందన కరువైంది. ఆయన ఆరోపిస్తూ వచ్చినట్టుగా పోలీసులు ఎక్కడా అడ్డుకునే ప్రయత్నం చేయకపోగా, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు కల్పించారు. పాలకొల్లులో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ఎంపీ రఘురామకృష్ణరాజు పూలమాల వేశారు. ఈ క్రమంలో చుట్టూ జనం లేకపోయినా ఆయన కారు దిగి బౌన్సర్ల వలయంలోనే రోడ్డు దాటి వెళ్లడం గమనార్హం.

స్టీల్ ప్లాంట్ బీఎఫ్–3లో అగ్ని ప్రమాదం

ఎటువంటి నష్టం జరగలేదన్న యాజమాన్యం

ఉక్కునగరం (గాజువాక): స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్–3కు చెందిన స్లాగ్ పిట్‌లో శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. కార్మిక నాయకుల కథనం ప్రకారం.. బ్లాస్ట్ ఫర్నేస్‌లో తయారయ్యే స్లాగ్‌ను సాధారణంగా స్లాగ్ గ్రాన్యులేషన్ ప్లాంట్ (ఎస్‌జీపీ)కు పంపుతారు. ఎస్‌జీపీలో సమస్యలు తలెత్తినప్పుడు ఆ స్లాగ్‌ను బయట ఉన్న ఓపెన్ పిట్‌కు పంపుతారు. ఫర్నేస్‌లో ఉత్పత్తి ప్రక్రియ కొనసాగుతుండగా తయారైన స్లాగ్‌ను ఓపెన్ పిట్‌కు తరలించారు. బీఎఫ్–3 ఓపెన్ పిట్ గత కొన్నాళ్లుగా నిరుపయోగంగా ఉండటంతో మొదటి సారి స్లాగ్‌ను ఒంపడంతో పిట్ నుంచి కొద్దిపాటి పేలుడు సంభవించి అందులోంచి మంటలు ఎగిసి పడ్డాయి. వెంటనే సమాచారం అందుకున్న సీఐఎస్‌ఎఫ్ ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో ఎక్విప్‌మెంట్‌కు గానీ, ఉత్పత్తికి గానీ, కార్మికులకు గానీ ఎటువంటి నష్టం వాటిల్లలేదని ఉక్కు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.



బ్లాస్ట్‌ఫర్నేస్ స్లాగ్ పిట్‌లో అంటుకున్న మంటలు

జూన్ నుంచి కర్నూలు కేంద్రంగా 'ఏపీఈఆర్‌సీ'

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి ఆదేశాలు

కర్నూలు (అగ్రికల్చర్): ఈ ఏడాది జూన్ నెల నుంచి కర్నూలు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ బాధ్యతలు నిర్వర్తిస్తుందని చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి వెల్లడించారు. ఈ ఏడాది మే నెల 15 నాటికి కర్నూలులో నిర్మిస్తున్న ఏపీఈఆర్‌సీ ప్రధాన కార్యాలయ భవన సముదాయం పనులు పూర్తవుతాయని చెప్పారు. కర్నూలు నగర శివారులో నిర్మిస్తున్న ఏపీఈఆర్‌సీ భవన నిర్మాణ పనుల పురోగతిపై శనివారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏపీఈఆర్‌సీ సభ్యుడు (ఫైనాన్స్) రామకృష్ణారెడ్డి, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ భాస్కరరెడ్డి పాల్గొన్నారు.



ఏపీఈఆర్‌సీ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాగార్జునరెడ్డి

పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ప్రతాప్ తీవ్ర అసంతృప్తి

కేసు నమోదు చేయకుండా ట్యాబ్ ఇచ్చేయడంపై ఆగ్రహం

నూజివీడు: ఏలూరు జిల్లా నూజివీడు రూరల్ ఎస్ఐ, సీఐ, డీఎస్పీల తీరుపై ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం నూజివీడు మండలంలోని పోతురెడ్డిపల్లిలో టీడీపీ కార్యకర్తలు ట్యాబ్‌లు తీసుకొని వెళ్లి ఓటీపీలు చెప్పవలసిందిగా ప్రజలను అడిగారు. దీనిని గుర్తించిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్వాధీనం చేసుకున్న ఓ ట్యాబును పోలీసులకు అప్పగించారు. అయితే పోలీసులు కేసు నమోదు చేయకపోగా, ట్యాబ్‌ను టీడీపీ కార్యకర్తలకు ఇచ్చేశారు. విషయం తెలిసి ఎమ్మెల్యే శనివారం సాయంత్రం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ తలారి రామకృష్ణను, సీఐ బాల సురేష్‌బాబును నిలదీశారు. టీడీపీ మూకలు కేవలం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఇళ్లకు మాత్రమే వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని, దీంతో ఓట్లను తొలగిస్తే దానికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. కేసు ఎందుకు నమోదు చేయలేదో చెప్పాలన్నారు. ఓటీపీలు అడిగేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను హెచ్చరిస్తున్నామని, ఇంత జరుగుతున్నా పోలీసు అధికారులు సీరియస్‌గా తీసుకోవడం లేదని అన్నారు.



డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్‌ను వివరాలు అడుగుతున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

ట్యాబ్‌ను ఇచ్చేయడం తప్పే: డీఎస్పీ

విషయం తెలుసుకున్న డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్ స్టేషన్‌కు రాగా, ఎమ్మెల్యే ప్రతాప్ ఆయన్ని కూడా ఈ అంశంపై నిలదీశారు. డీఎస్పీ బదులిస్తూ కేసు నమోదు చేయకుండా ట్యాబ్‌ను ఇచ్చేయడం తప్పేనని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని, ఇచ్చిన ట్యాబ్‌ను మరల తీసుకుంటామని చెప్పారు. ప్రతాప్‌తో పాటు వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యుడు రామిశెట్టి మురళీకృష్ణ, నాయకులు షేక్ గబ్బర్, పాట్లూరి అశోక్, పాలడుగు నాని తదితరులు ఉన్నారు.

బ్యాంకు గ్యారెంటీపై ఏపీఎండీసీకి తీపి కబురు

సాక్షి, అమరావతి: ఛత్తీస్‌గఢ్‌లోని మదన్‌పూర్ సౌత్ కోల్‌బ్లాక్ కోసం ఏపీఎండీసీ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన రూ.186 కోట్ల బ్యాంకు గ్యారెంటీ విడుదలకు మార్గం సుగమం అయింది. దీనిపై ఏపీఎండీసీ వీసీ అండ్ ఎండీ వీజీ వెంకటరెడ్డి తాజాగా కేంద్ర బొగ్గు, న్యాయశాఖ ఉన్నతాధికారులతో చేసిన సంప్రదింపులు ఫలించాయి. బ్యాంకు గ్యారెంటీని వెనక్కి ఇచ్చేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. 2016లో నాన్ హోస్ట్ కేటగిరిలో ఛత్తీస్‌గఢ్‌లోని మదన్‌పూర్ సౌత్ కోల్‌బ్లాక్‌ను కేంద్రం ఏపీఎండీసీకి కేటాయించింది. అనివార్య పరిస్థితుల్లో నిర్దిష్ట సమయంలో ఉత్పత్తి ప్రారంభించకపోతే కోల్‌బ్లాక్ దక్కించుకున్న సంస్థలు ఇచ్చిన బ్యాంకు గ్యారెంటీని కేంద్ర ప్రభుత్వం వసూలు చేసుకోవచ్చనే నిబంధనలున్నాయి. దీంతో ఏపీఎండీసీ కేంద్రానికి ఇచ్చిన రూ.186 కోట్ల బ్యాంక్ గ్యారెంటీ కేంద్రం పరిధిలోకి వెళ్లిపోయింది. ఏపీఎండీసీ ఈ మొత్తాన్ని నష్టపోవాల్సిన పరిస్థితి ఎదురైంది. తాము మదన్‌పూర్ బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి చేపట్టలేకపోతున్నామని, దీన్ని పరిగణనలోకి తీసుకుని అంతకుముందు ఇచ్చిన బ్యాంకు గ్యారెంటీని విడుదల చేయాలని ఏపీఎండీసీ పలుమార్లు కోరగా.. ఎట్టకేలకు తమ పరిధిలోని రూ.186 కోట్ల బ్యాంక్ గ్యారెంటీని వెనక్కి ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించింది..

బాధితులకు సత్వర న్యాయం అందించాలి

- డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సుదర్శన్ రెడ్డి
- ఏపీపీపీ టెన్యూర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

పట్నంబజారు (గుంటూరు): బాధితులకు సత్వర న్యాయం అందించడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ అంకితభావం పనిచేసి నేరస్తులను కఠినంగా శిక్షించడానికి కృషితో చేయాలని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ (డీఓపి) జె.సుదర్శన్ రెడ్డి సూచించారు. గుంటూరు క్లబ్‌లో శనివారం ఏపీ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ టెన్యూర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వృత్తి నైపుణ్యం పెంచుకోవడానికి ప్రత్యేక చట్టాలపై మరింత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. వైఎస్సార్‌సీపీ లీగల్ విభాగం అధ్యక్షుడు ఎం. మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో వస్తున్న తీర్పులతోపాటు నూతనంగా వస్తున్న చట్టాలు, వాటిలో వస్తున్న నూతన సవరణలతో కూడిన మార్పులను ఏపీపీలు ఎప్పటికప్పుడు తెలుసుకుని న్యాయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమావేశంలో ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు, ఏపీపీ వీ బ్రహ్మారెడ్డి, ఆచంట వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. అనంతరం జె. సుదర్శన్ రెడ్డి, లీగల్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. మనోహర్‌రెడ్డిలను శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ టెన్యూర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. రాష్ట్ర అధ్యక్షుడిగా వజ్రాల రాజశేఖరరెడ్డి (గుంటూరు), ప్రధాన కార్యదర్శిగా ఎండీ ఇందాద్ (హిందూపురం) ఎన్నికయ్యారు.



నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న డీఓపీ సుదర్శన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులు

క్లుప్తంగా...

జూనియర్ కాలేజీల్లో 'ఎన్నికల' వసతులు కల్పించండి

సర్క్యులర్ జారీ చేసిన పాఠశాల విద్యా శాఖ

సాక్షి, అమరావతి: సార్వత్రిక ఎన్నికల కోసం గుర్తించిన జూనియర్ కాలేజీల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యా శాఖ అధికారులకు ఆ శాఖ మౌలిక వసతుల కమిషనర్ కె.భాస్కర్ సర్క్యులర్ జారీ చేశారు. ఎన్నికల కమిషన్ పోలింగ్ నిర్వహణ కోసం గుర్తించిన జూనియర్ కళాశాలలు అన్నింటిలో తాగునీటి, టాయిలెట్, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, కిచెన్ షెడ్లు, విద్యుద్దీకరణ పనులను వెంటనే చేపట్టి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. వికలాంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల కోసం కేటాయించిన గదుల్లో అవసరమైన మరమ్మతులు చేయాల్సిందిగా సూచించారు.

బోధనా నైపుణ్యాలు పెంచుకోవాలి

సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి

సాక్షి, అమరావతి: మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అధ్యాపకులు నైపుణ్యాలను పెంచుకుని, ఉత్తమ బోధన అందించాలని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి సూచించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్, సాంకేతిక విద్యా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పాలిటెక్నిక్ అధ్యాపకులకు ఎస్ఆర్ఎం విశ్వ విద్యాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా కమిషనర్ నాగరాణి మాట్లాడుతూ కళాశాలల్లో యాడ్ ఆన్ కోర్సులను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించేలా నూతన ఆవిష్కరణలపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ పునశ్చరణ తరగతులకు 123 మంది అధ్యాపకులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, కార్యక్రమ సమన్వయకర్తలు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

100 శాతం జీఈఆర్‌పై సర్వే

- క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు బాధ్యతలు
- పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: బడి ఈడు పిల్లలంతా ఏదో ఒక పాఠశాల, కాలేజీలో ఉన్నారో, లేదో తెలుసుకోవడానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్)పై సర్వే చేపట్టనుంది. ఈ బాధ్యతలను క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(క్యూసీఐ)కి అప్పగించింది. ఈ సంస్థ నిర్వహించిన సర్వే ద్వారా దేశంలో 100 శాతం జీఈఆర్ సాధించిన జిల్లాగా నంద్యాల గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోనూ సర్వే చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, రాష్ట్రంలో బడి ఈడు పిల్లలంతా పాఠశాలల్లో ఉండేందుకు గతంలోనే విద్యాశాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. సెప్టెంబర్ 1, 2005 నుంచి 31 ఆగస్టు, 2018 మధ్య జన్మించిన ప్రతి ఒక్కరూ రాష్ట్రంలోని ఏదో ఒక పాఠశాలలో, కళాశాలలో నమోదై ఉండాలి. అలాగే గత రెండు విద్యా సంవత్సరాల్లో పది, ఇంటర్మీడియెట్ తప్పినవారు సైతం ఓపెన్ స్కూల్లోనైనా నమోదవ్వాలి. దీనిపై జిల్లాల్లోని అన్ని గ్రామాలు, వార్డుల వారీగా వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేశారు. 5–18 ఏళ్ల వారి డేటాను సేకరించారు. మొదట 100 శాతం జీఈఆర్ సాధించినట్టు ప్రకటించిన నంద్యాల జిల్లాలో క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(క్యూసీఐ) సిబ్బంది సర్వే చేయనున్నారు.

పల్లె బాటలో పట్నం

ప్రయాణికుల వాహనాలతో నిండిపోయిన జాతీయ రహదారులు



తుమ్మలచెరువు టోల్ ప్లాజా వద్ద రద్దీ

పిడుగురాళ్ల రూరల్/చౌటుప్పల్: పొరుగు రాష్ట్రాల్లో స్థిరబడ్డ తెలుగువారు సంక్రాంతి పండగను సొంతూళ్లలో ఘనంగా జరుపుకొనేందుకు పల్లెబాటపట్టారు. దీంతో ప్రయాణికుల వాహనాలతో జాతీయ రహదారులన్నీ నిండిపోయాయి. హైదరాబాద్ –విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారితో పాటు అద్దంకి నార్కెట్‌పల్లి హైవేపై వాహనాలు బారులు తీరాయి. శనివారం తెల్లవారుజామునుంచి అర్ధరాత్రి వరకు ఇదే పరిస్థితి నెలకొంది. 80 వేల పైచిలుకు వాహనాలు రాకపోకలు సాగించినట్లు అధికారులు తెలిపారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద ఉన్న 12 టోల్ కౌంటర్లకు 8 కౌంటర్లను విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు కేటాయించారు. ఈ మార్గంలో దాదాపు 40 వేల వాహనాలు వెళ్లినట్లు అధికారులు వెల్లడించారు. గుంటూరు, నర్సరావుపేట, అద్దంకి, ఒంగోలు వంటి నగరాలు వైపు వెళ్తున్న వారి వాహనాలతో అద్దంకి– నార్కెట్‌పల్లి హైవేపై నిండిపోయింది. దీంతో పిడుగురాళ్ల పట్టణంలోని తుమ్మలచెరువు టోల్ ప్లాజా వద్ద ఒక్కసారిగా వాహనాల రద్దీగా పెరిగింది. ఐదు గేటుల ద్వారా వాహనాలు వెళ్లాయి. 33వఇక భారీగా తరలి వస్తున్న ప్రయాణికులతో జాతీయ రహదారుల వెంట ఉన్న హోటళ్ల వద్ద సందడి నెలకొంది.



బరిలో బౌన్సర్లు

కోడి పందేల బరుల్లోను కాపలా

కండలు తిరిగిన యువతకు ఉపాధి మార్గం

పందెం పుంజుల మాదిరిగానే ఏడాదిపాటు కఠోర శిక్షణ

జిమ్ నిర్వాహకుల పర్యవేక్షణలో ఏజెన్సీలు

ఖరీదైన పందాల్లో గలీజు గొడవలకు అడ్డుకట్ట

ఉభయ గోదావరి, విశాఖ, విజయవాడలో బౌన్సర్లు రెడీ

సాక్షి, అమరావతి: సంక్రాంతి బరిలో పందెం కోళ్లతోపాటు బౌన్సర్లు సైతం దిగబోతున్నారు. సెలబ్రిటీలకు రక్షణ కవచంగా ఉండే బౌన్సర్లను షాపింగ్ మాల్స్ ప్రారంభోత్సవాలు, వివాహాలు, వేడుకల సందర్భాల్లో మాత్రమే బౌన్సర్లను ఉపయోగిస్తూ వస్తున్నారు. ఇకపై ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పెద్దఎత్తున సాగే కోడి పందాల జాతరలో ప్రైవేటు సైన్యంగా బౌన్సర్లు సైతం రంగంలోకి దిగనున్నారు. ఇందుకోసం రాష్ట్రంలో ప్రధాన జిమ్ సెంటర్ల నిర్వాహకుల పర్యవేక్షణలో ఏజెన్సీలు సిద్ధమయ్యాయి. శిక్షణ పొందిన బౌన్సర్లు సిద్ధంగా ఉన్నారని, కోడి పందాల నిర్వాహకులు అవసరమైతేనే తమను సంప్రదించాలని సామాజిక మాధ్యమాల్లో ప్రచారానికి తెరలేపారు. బలిష్టమైన శరీరాకృతి, ప్రత్యేక డ్రెస్ కోడ్‌తో బరుల్లో కలియ తిరిగే వారిని చూస్తే పందాల రాయుళ్లు సైతం గొడవలకు వెనుకడుగు వేస్తారు. వారి సహకారంతో బరుల్లో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా ప్రశాంతంగా కోడి పందేలు నిర్వహిస్తారు. ప్రధానంగా భీమవరంలో 70 మంది, పాలకొల్లులో 20 మంది, రాజమండ్రిలో 300 మంది, విజయవాడలో 200 మంది, విశాఖపట్నంలో 300 మంది శిక్షణ పొందిన బౌన్సర్లు ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్నారు. వీరికి రోజువారీ వేతనాన్ని మాట్లాడుకుని బరిలో దించితే ఖరీదైన కోడి పందాల్లో సైతం గలీజు గొడవలకు అడ్డుకట్ట పడుతుంది.

ఏడాదిపాటు కఠోర తర్ఫీదు



సంక్రాంతి కోడి పందేల కోసం పుంజులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. పుంజుల పోరులో శాంతిభద్రతల సమస్య రాకుండా బౌన్సర్లను వినియోగిస్తున్నారు. ఇందు కోసం బౌన్సర్లకు కూడా ఏడాదిపాటు కఠోర శిక్షణ ఇస్తాం. వారికి ప్రత్యేకమైన ఆహారం, క్రమశిక్షణతో కూడిన జీవనం, తర్ఫీదులో కూడా అత్యంత శ్రద్ధ తీసుకుంటాం.

– ఎస్కే ఖాసీం, కే12 జిమ్ అధినేత, భీమవరం

స్టేటస్ సింబల్‌గా బౌన్సర్



సెలబ్రిటీ అయినా, ఎటువంటి ఈవెంట్ అయినా నలుగురు బౌన్సర్లు ఒకేచోట యూనిఫామ్‌తో క్రమశిక్షణతో నడిచి రావడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. బాడీ బిల్డింగ్ పోటీల కోసం తర్ఫీదు పొందుతున్న యువత ఇప్పుడు కోడి పందాల బరుల్లో పహారా కాసేందుకు కూడా వెళ్తున్నారు. సంక్రాంతి మూడు రోజులు పందాల బరుల్లో గస్తీ కాస్తూ ఉపాధి పొందుతారు.

– షేక్ నాగూర్, బౌన్సర్, ఉండి

బరిలో బౌన్సర్లకు ఉపాధి



బౌన్సర్ వృత్తిని యువత ఉపాధి మార్గంగా ఎంచుకుంటున్నారు. పెళ్లిళ్లు, వేడుకల్లో రోజుకు రూ.వెయ్యి నుంచి రూ.1,500 ఇస్తున్నారు. సెలబ్రిటీల రక్షణకు వెళితే రూ.2,500 నుంచి రూ.3 వేలు ఇస్తున్నారు. తాజాగా కోడి పందాల బరుల్లో బౌన్సర్ల కోసం ఏజెన్సీలను సంప్రదించి ఒప్పందాలు చేసుకుంటున్నారు. వీటిలో చిన్న పందాల బరిలో రోజుకు రూ.1,500, భారీ పందాల్లో అయితే రూ.3 వేల చొప్పున ఇచ్చేలా ఒప్పందాలు చేసుకుంటున్నారు.

– అడిదెల రవీ, సీనియర్ కోచ్, భీమవరం

కోడి పందేలు జరగడానికి వీల్లేదు

- ఆ దిశగా గట్టి చర్యలు తీసుకోండి
- చట్టాలు ఉల్లంఘిస్తే కలెక్టర్లు, ఎస్పీలు బాధ్యత వహించాలి
- హైకోర్టు ధర్మాసనం తీర్పు

సాక్షి, అమరావతి: కోడి పందేల నిర్వహణ జీవుల పట్ల క్రూరంగా ప్రవర్తించడం కిందకే వస్తుందని హైకోర్టు తేల్చి చెప్పింది. రాష్ట్రంలో కోడి పందేలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేసింది. ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. జంతు హింస నిరోధక, జూద నిరోధ చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిందేనని వారికి తేల్చి చెప్పింది. లేని పక్షంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఇతర అధికారులు అందుకు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. కోడి పందేలను నిలువరించేందుకు హైకోర్టు ధర్మాసనం గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పునరుద్ఘాటిస్తూ, వాటి అమలును నొక్కి చెప్పింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. సంక్రాంతికి రాష్ట్రంలో కోడి పందేలు నిర్వహించకుండా తగిన చర్యలు తీసుకునేలా అధికార యంత్రాంగాన్ని ఆదేశించాలని కోరుతూ కృష్ణా జిల్లాకు చెందిన హనుమ అయ్యప్ప హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై సీజే ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు న్యాయవాది కేవీ ఆదిత్య చౌదరి వాదనలు వినిపిస్తూ, జంతు హింస నిరోధక చట్ట నిబంధనలకు విరుద్ధంగా కోడి పందేలు నిర్వహిస్తున్నారని, ఈ విషయంలో అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున హోంశాఖ న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ధర్మాసనం ఆదేశాల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విషయంలో ఇప్పటికే పోలీసులు చర్యలు ప్రారంభించారని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, రాష్ట్రంలో కోడి పందేలు జరగడానికి వీల్లేదని, ఈ దిశగా చర్యలు తీసుకోవాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ విషయంలో గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు చట్ట నిబంధనల గురించి తెలియచేయాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను హైకోర్టు ఆదేశించింది. కోడి పందేల నిర్వహణకు బరులు ఏర్పాటు సమాచారం తెలిసిన వెంటనే తగిన విధంగా స్పందించాలంది.

ప్రాంతానికో ప్రత్యేకం

- గోదావరి జిల్లాల్లో కోడి పందేలు
- కోనసీమ ప్రభల తీర్థం
- కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎడ్ల పందేలు
- చిత్తూరు జిల్లాలో జల్లికట్టు

సాక్షి, అమరావతి: సంక్రాంతి సంబరాలను ఒక్కో ప్రాంత ప్రజలు ఒక్కో తరహాలో నిర్వహిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. గోదావరి జిల్లాల్లో కోడి పందేలు.. కోనసీమలో ప్రభల తీర్థం.. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎడ్ల పందేలు.. చిత్తూరు జిల్లాలో జల్లికట్టు విన్యాసాలు.. కొన్నిచోట్ల పతంగులు ఎగురవేయడం వంటివి నిర్వహిస్తుంటారు.

హోరాహోరీ తలపడే పందెం కోళ్లు

సంక్రాంతి వచ్చిందంటే గోదావరి జిల్లాల్లో కోడి పందేల జాతర మొదలవుతాయి. భోగి రోజున మొదలై సంక్రాంతి, కనుమ వరకు మూడు రోజుల పాటు ఊరువాడా పెద్దఎత్తున జరిగే కోడి పందేల్లో రూ.కోట్లు చేతులు మారతాయి. కోడి పందేల బరుల పక్కనే పేకాట, కోతాట, గుండాట వంటివి ఏర్పాటు చేయడంతో జూదాల జాతరను తలపిస్తాయి. ఏడాదిపాటు పహిల్వాన్ తరహాలో కోళ్లను మేపి.. వాటికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన పందేల బరిలో దించుతారు.

కోనసీమ ప్రభల తీర్థం



సంక్రాంతి వేళ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ప్రభల తీర్థం కనుల పండువగా జరుగుతుంది. కోనసీమలో 80 వరకు ప్రభల తీర్థాలు నిర్వహిస్తుండగా.. జగ్గన్న తోట ప్రభల తీర్థానికి జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. గతేడాది దేశ రాజధానిలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లోనూ ఇక్కడ ప్రభలను ప్రదర్శించారు.

బండ్ల లాగుడు.. పరుగు పందెంలో ఎడ్లు

కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎడ్ల పందేలు, బండ లాగుడు పందేలను రైతులు ఉత్సాహంగా నిర్వహిస్తారు. వ్యవసాయంలో ఉపయోగించే ఎడ్ల జతకు బరువైన బండలు కట్టి నిర్దేశించిన ప్రాంతానికి ఏది ముందు చేరితే ఆ ఎడ్ల జతను విజేతగా ప్రకటిస్తారు. దీంతోపాటు పలు విభాగాల్లో ఎడ్లను పరిగెట్టించి ముందుగా గమ్యానికి చేరుకున్న వాటిని విజేతగా ప్రకటిస్తారు. ఉభయ గోదావరి జిల్లాల్లోనూ అక్కడక్కడా ఈ పందేలు జరుగుతాయి. అనకాపల్లి, విజయనగరం జిల్లాల్లోను ఈ తరహా పోటీలు భోగి రోజున ప్రారంభించి మార్చి వరకు కొనసాగిస్తారు.

'జల్లికట్టు'తో పశువుల పండుగ



తమిళనాడులోని జల్లికట్టు మాదిరిగా చిత్తూరు జిల్లాలో పశువుల పండుగ ఉత్సాహంగా జరుపుకుంటారు. రంకెలేస్తూ పరుగులు తీసే కోడె గిత్తలను పట్టుకోవడానికి యువత ఉత్సాహంగా ఉరకలేస్తుంటారు. ఆ సంస్కృతి చిత్తూరు జిల్లాలోనూ ఎక్కువగా కన్పిస్తుంది. తమిళనాడులో కనుమ రోజున జల్లికట్టు నిర్వహిస్తే.. మన రాష్ట్రంలో సంక్రాంతి ముందు నుంచి పశువుల పండుగ జరపడం ఆనవాయితీగా వస్తోంది.

కొనుగోలుదారులతో రద్దీగా మారిన అమలాపురం మెయిన్ రోడ్డు



సంతోషాల మకరందం

ఆనందాలు ముంగిళ్లలో రంగవల్లులై మెరిసినట్టు.. ఉత్సాహధ్వానాలు హరిదాసుల కీర్తనలై మార్మోగినట్టు.. సంక్షేమ సిరులు పాలపొంగళ్లై పొంగినట్టు.. "నవరత్నాలు" పొదిగిన నవ్వుల ఇంద్రధనస్సులు భోగిమంటల వెలుగులో దేదీప్యమానమై శోభిల్లినట్టు.. ధాన్యలక్ష్మి బసవన్నలతో కలిసి లయబద్ధంగా నర్తించినట్టు.. ప్రతిపతాక గగనాన పతంగులై సగర్వంగా రెపరెపలాడినట్టు.. "గడపగడపా" సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలుకుతోంది. సంతోషాల 'మకర'ందాలు గ్రోలుతోంది. పండగ కళతో ఉట్టిపడుతోంది.

పల్లెల్లో సంక్రాంతి శోభ | సొంతూళ్ల బాట పట్టిన ప్రజలు

రహదారుల్లో వాహనాల రద్దీ • కిటకిటలాడిన షాపులు

• రికార్డు స్థాయి దిగుబడులతో కళకళలాడుతున్న రైతుల లోగిళ్లు

• వరుస నోటిఫికేషన్స్‌తో నిరుద్యోగ యువతలో జోష్

సాక్షి, అమరావతి: పల్లెలు సంక్రాంతి కాంతులతో తళుకులీనుతున్నాయి. దూరప్రాంతాల నుంచి బంధుమిత్రుల మిత్రుల రాకతో జన తరంగమై పరవళ్లు తొక్కుతున్నాయి. సంప్రదాయ కోడిపందేలు, ఎద్దుల ప్రదర్శనలకు సిద్ధమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది రికార్డు స్థాయి పంటల దిగుబడులు రావడంతో కర్షకుల ఇంట ఆనందం తొణికిసలాడుతోంది. పెద్ద పండగను అట్టహాసంగా జరుపుకునేందుకు ప్రజలు ఉవ్విళ్లూరుతున్నారు. కొత్త దుస్తులు, కొత్తవస్తువుల కొనుగోళ్లకు తరలివెళ్తున్నారు. ఫలితంగా దుకాణాలు, షాపింగ్ మాల్స్ కిటకిటలాడుతున్నాయి. మరొక వైపు రాష్ట్ర ప్రభుత్వం వరుస ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇస్తుండడంతో నిరుద్యోగ యువతలో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఇప్పటికే గ్రూప్–1, గ్రూప్–2, జూనియర్, పాలిటెక్నిక్, డిగ్రీ లెక్చరర్స్, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్స్‌తోపాటు ఆర్బీకేల్లో ఖాళీగా ఉన్న పశుసంవర్ధక సహాయక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయడంతోపాటు త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నట్టు సర్కారు ప్రకటించడంతో యువతరంలో కొత్త జోష్ కనిపిస్తోంది.

సంక్షేమ 'సిరి'నవ్వులు

గడిచిన నాలుగున్నరేళ్లల్లో వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో మొత్తం రూ.2.46 లక్షల కోట్లు జమ చేసింది. దాదాపు ప్రతినెలా ఏదో పథకం రూపంలో ప్రభుత్వం చేయూతనివ్వడంతో పేదలు ఆర్థిక సాధికారత సాధించారు. పేదలతోపాటు మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. కొనుగోలు శక్తి గణనీయంగా పెరిగింది. ఫలితంగా ఇంటింటా చిరునవ్వులు వెల్లివిరుస్తున్నాయి.

సేద్యలక్ష్మి కటాక్షం

ఖరీఫ్ సీజన్ ఆరంభంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఆ తర్వాత మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలు రైతన్నలను కలవరపెట్టినప్పటికీ సాగైన విస్తీర్ణంలో మాత్రం రికార్డు స్థాయి దిగుబడులు రావడం రైతుల ఆనందానికి అవధుల్లేకుండా ఉంది. వరి ఎకరాకు గతేడాది సగటున 30–35 బస్తాల దిగుబడి రాగా, ఈ ఏడాది ఏకంగా ఎకరాకు సగటున 35–40 బస్తాల దిగుబడి వచ్చింది. దీంతో రైతన్నల గాదెలన్నీ ధాన్యపురాశులతో నిండిపోయాయి.

వస్త్ర వ్యాపారంలో 20 శాతం వృద్ధి

సంక్రాతి అమ్మకాల్లో వస్త్ర వ్యాపారం, ఎలక్ట్రానిక్స్ అమ్మకాలదే అగ్రస్థానంగా ఉంది. వస్త్ర వ్యాపారం గతేడాదితో పోలిస్తే 20 శాతం వృద్ధిని అంచనా వేస్తున్నట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. ఎలక్ట్రానిక్ ఉపకరణాల అమ్మకాలు గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 30 శాతం వృద్ధిని నమోదు చేస్తాయని అంచనా వేస్తున్నారు.

- ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఈ సంక్రాంతికి రూ.వెయ్యి కోట్ల వ్యాపారం జరుగుతుందని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వస్త్ర, బంగారం దుకాణాల ద్వారా రూ.300 కోట్ల మేర వ్యాపారం జరిగే అవకాశం నెలకొందని వ్యాపారులు చెబుతున్నారు.
- ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సంక్రాంతి సందర్భంగా మార్కెట్లు కళకళలాడుతున్నాయి. వస్త్ర, బంగారం, కిరాణా దుకాణాల్లో మొత్తం రూ.250 కోట్ల మేర వ్యాపారం జరుగుతుందని విక్రయదారుల అంచనా.

వాహనాల అమ్మకాల జోరు

మరొక వైపు కొత్త అల్లుళ్ల రాకతో రాష్ట్రంలో ద్విచక్ర వాహనాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ద్విచక్ర వాహనాల అమ్మకాల్లో పురోగతి నమోదవుతుందన్న విక్రయదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కోవిడ్‌కు ముందు ప్రతి నెలా దేశ వ్యాప్తంగా సగటున 18 లక్షల వాహనాలు అమ్ముడవుతుంటే కోవిడ్ తర్వాత పది లక్షలకు పడిపోగా, గతేడాది 12 లక్షల వాహనాలు అమ్మకాలు జరిగాయి. కాగా ఈ ఏడాది కనీసం 15 లక్షలకు పైగా జరుగుతాయని అంచనా వేస్తున్నారు. కార్ల అమ్మకాలు. కోవిడ్‌కు ముందు ప్రతి నెలా దేశ వ్యాప్తంగా 2.7 లక్షల కార్లు విక్రయం అవుతుంటే, ఆ తర్వాత 3.5 లక్షలకు చేరినట్టుగా చెబుతున్నారు. ప్రస్తుతం 4లక్షలకు పైగా కార్ల అమ్మకాలు జరుగుతాయని అంచనా వేస్తున్నారు.

వాణిజ్య కార్యకలాపాల్లో 25 శాతం వృద్ధిరేటు

పొరుగు రాష్ట్రాలు, పట్టణాల నుంచి సొంతూళ్ల బాట పట్టే వారితో బస్సులు, రైళ్లు, విమానాలు కిటకిటలాడుతున్నాయి. సొంత వాహనాలతో వచ్చే ప్రయాణికులతో టోల్ గేట్ల వద్ద వాహనాలు బారులు తీరాయి. కొత్త దుస్తులు, కొత్త వస్తువుల కొనుగోలుదారులతో అన్ని షాపులూ కిక్కిరిసిపోతున్నాయి. నూతన వస్త్రాల దగ్గర నుంచి కార్లు, బంగారం వరకు ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారు కొనుగోళ్లు చేస్తున్నారు. ఫలితంగా గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో వాణిజ్య కార్యకలాపాల్లో 25 శాతానికి పైగా వృద్ధి నమోదవుతుందని అంచనా వేస్తున్నారు.

కొత్త అల్లుళ్లు, బంధువులతో కళకళ

బంధువులు, కొత్త అల్లుళ్లతో పల్లెలు కళలాడుతున్నాయి. వారి కోసం సంప్రదాయ పిండివంటల తయారీ చేయడంతో ఇళ్లన్నీ ఘుమఘుమలాడుతున్నాయి. ముగ్గులు, వివిధ క్రీడా పోటీలు, బొమ్మల కొలువులతో గ్రామీణ ప్రాంతాల్లో సందడి నెలకొంది. కొన్ని చోట్ల పూర్వ విద్యార్థులంతా సమావేశాలు ఏర్పాటు చేసుకుని, నాటి రోజులను గుర్తు చేసుకుంటున్నారు. కోనసీమ గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా జరిగే ప్రభల తీర్థాలు, సంప్రదాయ కోడి పందాలను చూడటానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాలకు క్యూ కడుతున్నారు.

రైతు శాస్త్రవేత్తల గ్రాడ్యుయేషన్ కోర్సు

- ఇండో–జర్మన్ అకాడమీలో..
- ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి ఆరంభం
- సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న వారికే ప్రవేశం
- రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయకుమార్



తెనాలి: ఇంటర్మీడియెట్ చదివి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న యువ రైతుల్లో ఆసక్తి గలవారు రైతు శాస్త్రవేత్త కోర్సుల్లో చేరొచ్చని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయకుమార్ సూచించారు. నాలుగేళ్ల కోర్సులో సొంత పొలంలో సమర్థంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, కోర్సు తర్వాత నెలకు రూ.50 వేల నుంచి రూ.60 వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ధనుర్మాసం సందర్భంగా గుంటూరు జిల్లా కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో భూమి భారతి సంస్థ, ఒంగోలుకు చెందిన గ్రామ భారతి సంస్థ సంయుక్తంగా శనివారం నిర్వహించిన విష్ణుహారతికి హాజరైన విజయకుమార్ రైతు శాస్త్రవేత్త కోర్సుపై ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం విస్తరణకు ఇక్కడ ఒక ప్రత్యేక విభాగం నడుస్తోందని గుర్తుచేశారు. ప్రకృతి విధానాన్ని మరింత శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు ఫెడరల్ గవర్నమెంట్ ఆఫ్ జర్మనీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా కడప జిల్లా పులివెందులలోని ఇండో–జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ అగ్రికాలజీ, రీసెర్చ్ అండ్ లెర్నింగ్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ అకాడమీలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి రైతు శాస్త్రవేత్తల కోర్సును ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.నాలుగేళ్ల తర్వాత బీఎస్సీ నాచురల్ ఫార్మింగ్ పట్టాను ఇండియా, జర్మన్ యూనివర్సిటీలు ఇస్తాయని చెప్పారు. తమ సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తుండే రైతులకు ప్రవేశం ఉంటుందన్నారు. తమతో పాటు మరో 10 నుంచి 12 మందిని ఏటా ప్రకృతి సాగులోకి తీసుకురావాల్సి ఉందని చెప్పారు. కోర్సు పూర్తయ్యాక శిక్షకులుగా అవకాశం కల్పిస్తామని విజయకుమార్ తెలిపారు. నైపుణ్యం కలిగిన 300 మందిని ఇప్పటికే 14 రాష్ట్రాలకు శిక్షకులుగా పంపుతున్నట్టు చెప్పారు. కోర్సు పూర్తి చేసిన వారికి విదేశాలలో ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.ప్రకృతి వ్యవసాయం పీఎం రాజకుమారి పాల్గొన్నారు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 14 । జనవరి । 2024



పెద్దింట్లమ్మ సేవలో జిల్లా జడ్జి

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ, కైకలూరు శ్యామలాంబ అమ్మవార్ల ఆలయాలను కృష్ణా జిల్లా జడ్జి అరుణ సారిక శనివారం దర్శించుకున్నారు.



కొనసాగుతున్న ఎడ్ల పోటీలు

గుడివాడ కె.కన్వెన్షన్ ప్రాంగణంలో ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి.

-IIలో▸



క్రీడలతో బంగారు భవిష్యత్తు

మొవ్వ: క్రీడలతో బంగారు భవిష్యత్తు ఉంటుందని సినీ నటుడు, హీరో సంపూర్ణేష్ బాబు తెలిపారు. పెదపూడి గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ పోటీల్లో ఆయన పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

జాతీయ పారా అథ్లెటిక్స్ పోటీల్లో 18 పతకాలు



విజయవాడస్పోర్ట్స్: జాతీయ 22వ పారా అథ్లెటిక్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు 18 పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ నెల 11వ తేదీన గోవాలో ప్రారంభమైన ఈ పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 30 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించి ఐదు గోల్డ్, తొమ్మిది సిల్వర్, నాలుగు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి.కోటేశ్వరరావు, వి.రామస్వామి అభినందించారు. జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులకు ముందస్తుగానే టీఏ, డీఏలను అందజేసి ప్రోత్సహించిన ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఎండీ ధ్యాన్‌చంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

లక్కీ డిప్ విజేత విజయవాడవాసి



సత్తెనపల్లి: రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా సత్తెనపల్లిలో లక్కీ డిప్ నిర్వహించిన విషయం తెలిసిందే. లక్కీ డిప్‌లో మొదటి బహుమతి రూ. 16 లక్షలు విలువ చేసే డైమండ్ నెక్లెస్ విజయవాడకు చెందిన మోలగోళ్ల సుబ్బారెడ్డికి దక్కింది. ఆయనకు శనివారం వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతాహసంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, షేక్ మౌలాలి, కొణతం స్వాతి, దేవతి సుబ్బారావు, శిరిగిరి వెంకట్రావు, హైదరాబాద్ సుభాని పాల్గొన్నారు.

బ్రదర్ జోసఫ్ తంబి తిరునాళ్ల ప్రారంభం



ఉంగుటూరు(గన్నవరం): మండలంలోని పెద అవుటపల్లిలో ఉన్న ప్రసిద్ధ కతోలిక పుణ్యక్షేత్రమైన తంబి పుణ్యక్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగే బ్రదర్ జోసఫ్ తంబి 79వ వర్ధంతి మహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. మేరిమాత కపూచిన్, ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా ప్రావెన్షియల్ ఫాదర్ ప్రత్తిపాటి మరియదాసు దివ్యపూజాబలి సమర్పణతో మహోత్సవాలు ప్రారంభించారు. తంబి ఆదర్శమైన జీవితం గొప్ప సాక్ష్యంగా నిలిచిందని ఫాదర్ మరియదాసు పేర్కొన్నారు. తంబి చూపిన ఆధ్యాత్మిక మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. మరణించిన తరువాత కూడా తంబి మధ్యస్థ ప్రార్థనల ద్వారా ఎన్నో మేలు, అద్భుతాలు చేస్తున్నారని పేర్కొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు కపూచియన్ జూబిలేరియన్స్ సమష్టి దివ్య పూజాబలిని సమర్పించారు. పూజానంతరం జూబిలేరియన్స్ అయిన ఫాదర్లు బసంత్, ప్రతాప్, సుధాకర్ కేక్ కట్ చేశారు. పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ పాలడుగు జోసఫ్, విచారణ గురువు అభిలాష్ ఇతర గురువులతో కలసి సన్మానం చేశారు. అస్సీసి ఆశ్రమం, ఎనికేపాడు గాయక బృందం ఫాదర్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో స్తుతి గీతాలను ఆలపించారు. రాత్రి ఎనిమిది గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంసోను డెలీల బుర్రకథను, జోసఫ్ తంబి నాట్యమండలి వారు శిలువదారి క్రైస్తవనాటకాన్ని ప్రదర్శించారు.





సంక్రాంతి సందడి...

- గ్రామాల్లో పండుగ కోలాహలం
- సొంతూళ్లు చేరుకుంటున్న ప్రజలు
- భోగి మంటలతో సంక్రాంతికి స్వాగతం



విజయవాడ బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

పల్లె సీమలు సంక్రాంతి పండుగకు ముస్తాబయ్యాయి. జిల్లాలోని గ్రామాలన్నీ పండుగ సందడి సంతరించుకున్నాయి. ఏ పల్లె లోగిళ్లు చూసినా పండుగకు వచ్చిన పిల్లలు, పెద్దలు, పుట్టింటికి వచ్చిన ఆడపిల్లలు, బంధువులతో కళకళలాడుతున్నాయి. ఇళ్ల ముందు వేసిన సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు, పిండి వంటల సువాసనలతో గ్రామాలన్నీ కోలాహలంగా మారాయి. తెల్లవారుజామునే భోగి మంటలు వేసి పల్లెవాసులు పండుగకు ఆహ్వానం పలికారు. హరిలో రంగా హరి.. శ్రీమద్రామాయణో గోవిందా అంటూ హరిదాసులు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆధ్యాత్మిక తన్మయత్వంలో ముంచెత్తుతున్నారు. గంగిరెద్దులను సుందరంగా అలంకరించి మేళతాళాలతో ఆడిస్తూ ఆకట్టుకుంటున్నారు. చిన్నారులు బొమ్మల కొలువులు పెట్టుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కొత్త ధాన్యపు పొంగళ్ల ప్రసాదం, గతించిన పెద్దలకు నూతన దుస్తులు సమర్పణ లాంటి అచ్చ తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. సొంతూళ్లు చేరుకునేందుకు బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో ఎక్కడెక్కడి నుంచో వస్తున్న ప్రయాణికులతో రహదారులన్నీ రద్దీగా మారాయి. ఆర్టీసీ బస్టాండ్‌లు సైతం కిటకిటలాడుతున్నాయి. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. – సాక్షి నెట్‌వర్క్



కలెక్టర్ ఢిల్లీరావు గృహంలో సంక్రాంతి పూజలు



జగ్గయ్యపేట డాంగేనగర్‌లో గంగిరెద్దుల సందడి



గాలిపటాలు కొనుగోలు చేస్తున్న చిన్నారులు



పిండి వంటలు చేస్తున్న మహిళలు

సమస్యలకు టాటా
సంతోషాల బాట

ఆనందంలో ఆర్టీసీ ఉద్యోగి
- ప్రభుత్వంలో విలీనంతో తీరిన కష్టాలు
- సీఎం జగన్ సాహసోపేత నిర్ణయంతో ఉద్యోగ భద్రత
- ఉమ్మడి కృష్ణా జిల్లాలో 5,308 కుటుంబాల్లో ఆనందం
- ప్రభుత్వంలో విలీనమై నాలుగేళ్లు పూర్తి



సాక్షి, మచిలీపట్నం: ఆర్టీసీ ప్రభుత్వ రంగ సంస్థే అయినా కార్మికులకు అడుగడుగునా అవస్థలు తప్పేవి కాదు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు అన్న మాటే లేదు. సంస్థ నష్టాల్లో ఉన్నా, ఏవైనా ఒడుదొడుకులు ఎదురైనా సకాలంలో వేతనాలు అందేవి కావు. సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తే జీతంలో కోతలు విధించేవారు. ఇదంతా గతం. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయంతో సంస్థ కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాయి. వారికి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు వచ్చింది. ఉద్యోగ భద్రత లభించింది.

విలీనమై నాలుగేళ్లు

ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసి నాలుగేళ్లు పూర్తయ్యాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఆచరణలోకి పెట్టేందుకు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లోనే కమిటీ వేశారు. ఆరు నెలల్లోనే ఆచరణలో పెట్టారు. 2020 జనవరి ఒకటో తేదీ నుంచి అమల్లోకి తేవడంతో కార్మికులంతా ప్రజా రవాణా శాఖ ప్రభుత్వ ఉద్యోగులుగా మారారు. దశాబ్దాల తరబడి ఎవరూ చేయని సాహసవంతమైన నిర్ణయాన్ని ముఖ్యమంత్రి అమల్లోకి తీసుకొచ్చారు.

ఎన్టీఆర్ జిల్లాలో ఉద్యోగులు ఇలా

డిపో	మొత్తం ఉద్యోగులు	డ్రైవర్ల సంఖ్య	కండక్టర్ల సంఖ్య	ఇతరులు
జగ్గయ్యపేట	303	98	133	72
తిరువూరు	278	104	109	65
విజయవాడ	594	305	134	155
గవర్నర్‌పేట-1	436	173	174	89
గవర్నర్‌పేట-2	540	199	237	104
ఇబ్రహీంపట్నం	397	152	161	84
విద్యాధరపురం	620	265	262	93
ఆటోనగర్	286	211	3	72
పండిట్‌నెహ్రూ బస్‌స్టేషన్, డీపీటీఓ	141	3	36	102
మొత్తం	3,595	1,510	1,249	836

అప్పటి నుంచి ఉద్యోగుల కష్టాలు తొలగిపోయాయి. నాలుగేళ్లుగా వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు, బెనిఫిట్స్, అలవెన్స్ అందుతున్నాయి. ఈ నిర్ణయంతో ఉమ్మడి కృష్ణా జిల్లాలో 5,308 కుటుంబాల్లో సంతోషాలు నిండాయి.

నాడు సమ్మెలు చేస్తే జీతాలు కట్

ఆర్టీసీ ఇస్తున్న వేతనాలు చాలక డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర కార్మికులు ఎన్నోసార్లు సమ్మెలు, పోరాటాలు చేశారు. అయినా తగిన ప్రతిఫలం దక్కలేదు. గత టీడీపీ ప్రభుత్వం కార్మికులను వేధించి, సమ్మె కాలానికి జీతాలు కోసి ఉక్కు పాదం మోపింది. ఉద్యోగ భద్రత కరువై కార్మికులు రోజులు లెక్కపెట్టుకున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకే తమ సమస్యలకు పరిష్కారం లభించిందని ఆర్టీసీ ఉద్యోగులు స్పష్టం చేస్తున్నారు.

లాక్‌డౌన్‌లోనూ ఠంచన్‌గా జీతాలు

కరోనా సమయంలో లాక్ డౌన్ కారణంగా రెండేళ్లలో సుమారు నాలుగు నెలలకు పైగా బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. ఆ పరిస్థితులు గతంలో ఎదురైతే కార్మికుల వేతనాల్లో కోతలు పడేవి. అప్పటికే ప్రభుత్వంలో విలీనం చేయడంతో ఎన్ని కష్టాలు ఉన్నా ఒకటో తేదీన ఠంచన్‌గా జీతాలు అందాయి. ఇలా జీతాలు చెల్లించడం చరిత్రలో మొదటి సారి అని ఉద్యోగులు పేర్కొన్నారు.

మాట తప్పని ముఖ్యమంత్రి



ఆర్టీసీ కార్మికుల సమస్యలకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి శాశ్వత పరిష్కారం చూపారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ఆర్టీసీ విలీనం ప్రక్రియ పూర్తి చేసి మాట నిలుపుకొన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ జీతాలకు బ్రేక్ లేకుండా చూశారు. ఆర్టీసీ కార్మికుల మేలు కోరిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.

– చల్లా చంద్రయ్య, రాష్ట్ర అధ్యక్షుడు, పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్

ప్రభుత్వ ఉద్యోగులతో సమానం



ఆర్టీసీ ఉద్యోగులుగా ఉన్నప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. చాలీచాలని వేతనాలు, ఎలవెన్స్‌లు, జీతాల పెంపు కోసం సంఘాలు ఆందోళన చేసినా మాకు సరైన న్యాయం జరిగేది కాదు. అయితే ఇప్పుడు ప్రజా రవాణా శాఖలో విలీనం చేయడంతో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు, అలవెన్స్‌లు అందుతున్నాయి.

– గొడవర్తి నరసింహాచార్యులు, కండక్టర్

భరోసా వచ్చింది



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులుగా ఉన్నప్పుడు మాకు ఉద్యోగ భద్రత ఉండేది కాదు. ఎద్దైనా పొరపాటు జరిగినా.. ఆర్టీసీ సంఘాలు చేపట్టే ఆందోళనలో పాల్గొన్నా ఒత్తిళ్లు, బెదిరింపులు ఉండేవి. ఇప్పుడు ఆ సమస్య లేదు. ప్రభుత్వంలో విలీనం చేయడంతో జీతభత్యాలపై భరోసా వచ్చింది. ఉద్యోగ భద్రత లభించింది.

– ఎ. వెంకటేశ్వరరావు, డ్రైవర్

బందరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా సుందరాచారి



గుంటూరు మెడికల్: మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ నాగార్జునకొండ వెంకట సుందరాచారిని నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం డాక్టర్ సుందరాచారి గుంటూరు జీజీహెచ్ న్యూరాలజీ వైద్య విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా డాక్టర్ సుందరాచారికి ఉద్యోగోన్నతి ఇచ్చి మచిలీపట్నం వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీ చేశారు. గుంటూరు వైద్య కళాశాలలో 1981లో ఎంబీబీఎస్ చదివి, అనంతరం న్యూరాలజీలో పీజీ చేశారు. 2001లో జీజీహెచ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఆయన విధుల్లో చేరారు. అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా గుంటూరు జీజీహెచ్‌లో డాక్టర్ సుందరాచారి ఉద్యోగోన్నతులు పొంది పనిచేశారు. గత ఏడాది రాష్ట్ర ఉత్తమ టీచర్ అవార్డును అందుకున్నారు. న్యూరాలజీ విభాగాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ విభాగంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గుంటూరు జీజీహెచ్ న్యూరాలజీ వార్డులో స్లీప్ ల్యాబ్, స్ట్రోక్ యూనిట్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నాణ్యమైన వైద్య సేవలతో 2018లో ఐఎస్‌ఓ గుర్తింపు సైతం న్యూరాలజీ వార్డుకు లభించడంలో డాక్టర్ సుందరాచారి కృషి ఎనలేనిది. 2022లో ఫెలో ఆఫ్ ది అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీగా ఎన్నికై అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు.

వాస్తవ ఘటనల సమాహారం సాక కథా సంపుటి



విజయవాడ కల్చరల్: వాస్తవ సంఘటనల సమాహారం సాక దళిత కథా సంపుటి అని యువ కవి అనిల్ డ్యానీ అన్నారు. జాషువా సాహిత్యవేదిక ఆధ్వర్యంలో బందరురోడ్డులోని బాలోత్సవ భవన్‌లో శనివారం దళిత కథా వార్షిక 2023 ఆవిష్కరణ సభ నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన అనిల్ డ్యానీ మాట్లాడుతూ సాహిత్యం సమాజ హితాన్ని కోరాలని సూచించారు. విద్యావేత్త డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ సాక కథల్లో దళితులల సామాజిక పరిస్థితి, సమాజంలో వారు ఎదుర్కొంటున్న వివక్ష తదితర అంశాలను వివరంగా చూపించినట్లు తెలిపారు. కథా వార్షిక కోసం సంపాదకులు చేసిన కృషిని అభినందించారు. కథా రచయిత వేంపల్లి షరీఫ్ సంపుటి విశేషాలు వివరించారు. కథా వార్షిక సంపాదకులు సిద్దెంకి ఆదగిరి, గుడిపల్లి నిరంజన్, తప్పెట ఓదయ్య, సాహితీ స్రవంతి బాధ్యులు వొరా ప్రసాద్, సత్యరంజన్, బండ్ల మాధవరావు ప్రసంగించారు.

బాలోత్సవాన్ని విజయవంతం చేయండి



గుంటూరు ఎడ్యుకేషన్ : గుంటూరు నగరంలోని హిందూ కళాశాలలో ఫిబ్రవరి 17,18వ తేదీల్లో నిర్వహిస్తున్న గుంటూరు జిల్లా బాలోత్సవాన్ని విజయవంతం చేయాలని బాలోత్సవం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. శనివారం బ్రాడీపేటలోని యూటీఎఫ్ కార్యాలయంలో బాలోత్సవం బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యతో పాటు అభిరుచి, ఆసక్తి, సృజన, జ్ఞానతృష్ణను ప్రోత్సహించేందుకు తలపెట్టిన బాలోత్సవంలో పాల్గొనే విధంగా పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలను పంపాలని సూచించారు.

క్లుప్తంగా

ఎస్‌జీఎఫ్ జాతీయ టీటీ పోటీలకు అర్షియ



విజయవాడ స్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) అండర్–19 జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలకు విజయవాడ క్రీడాకారిణి పి.అర్షియ అర్హత సాధించింది. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపి జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించి జట్టులో చోటు దక్కించుకుంది. క్రీడాకారిణి అర్షియ ఇందిరాగాంధీ స్టేడియంలో కృష్ణా జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కోచ్‌లు షేక్ షారుక్‌అక్రమ్, షేక్ గౌస్‌బాషా వద్ద శిక్షణ తీసుకుంటున్నారు. అర్షియను ఏపీ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు కె.వి.ఎస్.ప్రకాష్, పి.విశ్వనాథ్ అభినందించారు.

నేటి నుంచి సంక్రాంతి సంబరాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు సంక్రాంతి సంబరాలను నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.

సాధారణ చార్జీలతో స్పెషల్

- భారం లేని ప్రయాణం
- సంక్రాంతి ప్రత్యేక సర్వీసుల్లో మామూలు చార్జీలే
- ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి 1,272 ప్రత్యేక సర్వీసులు



సాక్షి, మచిలీపట్నం: సంక్రాంతి పండగ సమయంలో ప్రయాణికుల రద్దీ మేరకు ప్రత్యేక బస్సులు నడపడానికి ప్రజా రవాణ సంస్థ చర్యలు చేపట్టింది. ఈ బస్సుల్లో ఒకవైపు రద్దీ (ఒన్ వే ట్రాఫిక్) పేరుతో గత ప్రభుత్వం సాధారణ బస్సు చార్జీలపై 50 శాతం అదనంగా కలిపి వసూలు చేసేది. అయితే రాష్ట్ర ప్రభుత్వం సొంత ఊళ్లకు వచ్చే ప్రయాణికులకు సాధారణ చార్జీలతోనే 'స్పెషల్' ప్రయాణ సౌకర్యం కల్పిస్తోంది. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని డిపోల నుంచి 1,272 ప్రత్యేక సర్వీసులు నడపడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో దూర ప్రాంత సర్వీసులకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారు. ప్రత్యేక బస్సుల వివరాలు ఏపీఎస్‌ఆర్‌టీసీ.ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేశామని, ప్రయాణికులు తమ టికెట్లను ఆన్‌లైన్ ద్వారా ముందుగానే రిజర్వేషన్ చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. సాధారణ చార్జీలతో ప్రత్యేక సర్వీసులు నడుపుతామని ప్రకటించడంతో ప్రయాణికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

ప్రత్యేక బస్సులు ఇలా..

ప్రత్యేక బస్సుల్లో హైదరాబాదు నుంచి విజయవాడ, మచిలీపట్నం జిల్లాలోని ఇతర ప్రాంతాలకు వచ్చే ప్రయాణికులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నారు. హైదరాబాదుకు 483, రాజమండ్రికి 269, విశాఖపట్నంకు 155, బెంగళూరుకు 10, చెన్నైకి 33, ఇతర ప్రాంతాలకు 272 చొప్పున ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు. రద్దీ మేరకు అదనంగా సర్వీసులు పెంచడానికి చర్యలు తీసుకున్నారు.

ప్రభుత్వ నిర్ణయం సంతోషకరం



పండగ సమయంలో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుంది. ఇలాంటి సమయాల్లో నడిపే ప్రత్యేక బస్సుల్లో గతంలో సాధారణ చార్జీల కంటే అదనంగా వసూలు చేసేవారు. కానీ ప్రభుత్వం ఇప్పుడు భారం లేకుండా మామూలు చార్జీలు వసూలు చేసేందుకు నిర్ణయించడం సంతోషకరం.

– భట్రాజు కొండబాబు, ప్రయాణికుడు

చార్జీల భారం లేకుండా..



పండక్కి వచ్చే ప్రయాణికులపై చార్జీల భారం ఉండకూడదని ప్రభుత్వం ఆదేశించింది. సంక్రాంతి ప్రత్యేక బస్సుల్లో 'స్పెషల్' చార్జీలు వసూలు చేయడం లేదు. సాధారణ బస్సు చార్జీలే ఈ బస్సుల్లోనూ అమలు అవుతాయి. ఎన్టీఆర్ జిల్లా నుంచి 1,122 నడుపుతున్నాం. దూర ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.

–ఎం.వై. దానం, జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి, ఎన్టీఆర్ జిల్లా

ప్రయాణికులు వినియోగించుకోవాలి



ఆర్టీసీ సురక్షిత ప్రయాణాలకు అధిక ప్రాధాన్యమిస్తోంది. వీరి కోసం కృష్ణా జిల్లా డిపోల నుంచి 152 ప్రత్యేక బస్సుల వరకు నడపడానికి చర్యలు చేపట్టాం. రద్దీ ఉంటే అదనంగా నడుపుతాం. గతంలో ప్రత్యేక బస్సుల్లో 1.5 శాతం అదనంగా చార్జీలు వసూలు చేసేవారు. ఇప్పుడు నడిపే బస్సులకు అదనపు చార్జీలు ఉండవని ప్రయాణికులు వినియోగించుకోవాలి.

– ఎ. వాణిశ్రీ, జిల్లా ప్రజా రవాణాశాఖాధికారి, కృష్ణా

శ్రీవీరాంజనేయ స్వామివారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు

భవానీపురం(విజయవాడపశ్చిమ): వైఎస్సార్ కడప జిల్లా మార్లెళ్లమడక గ్రామం చక్రాయపేట మండలంలోని శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం (గండి క్షేత్రం) ట్రస్ట్ బోర్డ్‌ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దేవస్థానం బోర్డ్ ఆఫ్ ట్రస్టీలుగా కావలి కృష్ణ తేజ, కొప్పాల మునేశ్వరి, సుబ్బారెడ్డిగారి జయమ్మ, ముద్ది కుమారి, బుక్కె లలితమ్మ, కలమాల సోమ కళావతి, బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి, పబ్బతి బిందు సాగర్, బొరెడ్డిగారి వెంకట్రామిరెడ్డి, రాసినేని మధు, నారుబోయిన సుగుణమ్మ నియమితులయ్యారు. ట్రస్ట్ చైర్మన్‌గా కావలి కృష్ణ తేజను ఎన్నుకోనున్నారు. త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కృష్ణ తేజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మార్చి 2, 3 తేదీల్లో టైప్ రైటింగ్ పరీక్షలు

రేపల్లె రూరల్: స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ మంగళగిరివారిచే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న టైప్‌రైటింగ్ పరీక్షలు మార్చి 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఏపీ టైప్ రైటింగ్ అండ్ షార్ట్‌హ్యాండ్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు సీవీ మోహన రావు అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ మార్చి 2, 3తేదీలలో ఇంగ్లిష్, తెలుగు, హిందీ భాషలలో లోయర్, హయ్యర్ గ్రేడ్‌లలో టైప్‌రైటింగ్ పరీక్షలు, ఏడవ తరగతి పాస్ అయిన వారికి ఇంగ్లిష్‌లో జూనియర్ గ్రేడ్ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 35 పరీక్ష కేంద్రాలలోను నిర్వహిస్తున్నారన్నారు. అదేవిధంగా తెలుగు షార్ట్ హ్యాండ్ లోయర్, హయ్యర్ గ్రేడ్, హై స్పీడ్ పరీక్షలను మార్చి 9వ తేదీన, ఇంగ్లిష్ షార్ట్ హ్యాండ్ లోయర్, ఇంటర్మీడియట్, హయ్యర్ గ్రేడ్, హై స్పీడ్ పరీక్షలను మార్చి 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 6 కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు పరీక్షల నోటిఫికేషన్ జారీ అయ్యిందన్నారు.

వేగంగా స్మృతివనం ప్రారంభోత్సవ ఏర్పాట్లు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నగరంలో ఈ నెల 19న నిర్వహించే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ ఏర్పాట్లు వేగంగా చేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయలక్ష్మికి వివరించారు. 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం, స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జరగనున్న నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను శనివారం ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్రమానికి ఏలూరు, పల్నాడు, కృష్ణ, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల నుంచి సుమారు 80 వేల మందికి పైగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. వారి కోసం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బారికేడ్లతోపాటు కూడళ్లలో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇతర అంశాలను వివరించారు.

కోలాహలంగా ఎడ్ల బండలాగుడు పోటీలు



జ్ఞాపిక అందజేస్తున్న వల్లూరిపల్లి సుధాకర్



బండలాగుతున్న ఎడ్ల జతలు

గుడివాడ టౌన్: స్థానిక లింగవరం రోడ్డులోని కె.కన్వెన్షన్ ప్రాంగణంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 2 వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు మూడో రోజు శనివారం కొనసాగాయి. వ్యాపారవేత్త వల్లూరుపల్లి సుధాకర్.. ఎడ్ల జత యజమానులకు జ్ఞాపికను అందజేసి ప్రారంభించారు. పోటీల్లో ఆరు పళ్ల విభాగం, సేద్యపు విభాగాలకు పోటీలు జరిగాయి. ఆరుపళ్ల విభాగంలో 10 జతలు, సేద్యపు విభాగంలో 9 జతలు పాల్గొన్నాయి.

- మూడో రోజు జరిగిన ఆరు పళ్ల విభాగంలో మొత్తం 10 జతల ఎడ్లు పోటీల్లో పాల్గొనగా మొత్తం 9 విభాగాల్లో బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి(రూ.40 వేలు)పుచ్చకాయల శేషాద్రి చౌదరి, రామినేని రత్తయ్య చౌదరి, రెండవ బహుమతి(రూ. 35 వేలు) గూడవల్లి లక్ష్మీ దీక్షితాచౌదరి, మూడవ బహుమతి (రూ. 30 వేలు)గూడవల్లి లక్ష్మీ దీక్షితాచౌదరి, నాలుగో బహుమతి(రూ. 25 వేలు) పమిడి అంజయ్య చౌదరి, డొప్పలపూడి వినోద్ కుమార్, ఐదో బహుమతి(రూ. 22 వేలు) గౌతుకట్ల వెంకటకృష్ణ యాదవ్, ఆరో బహుమతి(రూ. 18 వేలు) మొండ్రు శివప్రసాద్, ఏడో బహుమతి(రూ. 15 వేలు) గుంటూరు బుల్లి కోటయ్య, ఎనిమిదో బహుమతి(రూ. 13 వేలు) పమిడి అంజయ్య చౌదరి, తొమ్మిదవ బహుమతి (రూ.10వేలు) గౌతుకట్ల వెంకట కృష్ణ యాదవ్,తమలపాకుల అంకమరావులకు చెందిన ఎడ్లు కైవసం చేసుకున్నాయి.
- మూడో రోజు జరిగిన సేద్యపు విభాగంలో మొత్తం 8 జతల ఎడ్లు పాల్గొనగా మొత్తం 8 విభాగాల్లో బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి(రూ.50 వేలు) మేకా ప్రతాప్, రెండో బహుమతి (రూ. 45 వేలు) అక్కినేని ముకుల్ సత్యచౌదరి, మూడో బహుమతి (రూ. 40. వేలు) దేవభక్తుని శ్రీకాంత్ చౌదరి, నాలుగో బహుమతి(రూ. 35 వేలు) పమిడి అంజయ్య చౌదరి, వల్లీల సూర్యయాదవ్, సుబ్రహ్మణ్య యాదవ్, ఐదో బహుమతి (రూ. 30 వేలు) బొంతు శ్రీనివాసరెడ్డి, బందాపు తానూషారెడ్డి, ఆరోబహుమతి(రూ. 25 వేలు) గరికపాటి శ్రీధర్, ఏడో బహుమతి(రూ. 20 వేలు) కట్టకోలు వీరేంద్ర రెడ్డి, ఎనిమిదో బహుమతి(రూ. 15 వేలు) నీలం వెంకటేశ్వర్లుకు చెందిన ఎడ్లు కైవసం చేసుకున్నాయి.

వాహన తనిఖీలు

పలు వాహనాల్లో తరలిస్తున్న రూ.13 లక్షల నగదు స్వాధీనం



కంచికచర్ల మండలం కీసర వద్ద కారులో తరలిస్తున్న నగదును పరిశీలిస్తున్న రూరల్ సీఐ

నందిగామ: ఎన్నికలు, సంక్రాంతి పండగ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు ఏసీపీ జనార్దన్‌నాయుడు తెలిపారు. కంచికచర్ల మండలం కీసర టోల్ ప్లాజా వద్ద శనివారం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఎటువంటి ఆధారాలు లేకుండా ఓ కారులో తరలిస్తున్న రూ.11 లక్షల నగదును నందిగామ రూరల్ సీఐ నాగేంద్ర కుమార్ స్వాధీనం చేసుకున్నారు. దీనికి ఎటువంటి ఆధారాలు చూపలేదని సీఐ తెలిపారు. నందిగామ మండలం జొన్నలగడ్డ చెక్‌పోస్ట్ వద్ద ఓ కారులో తరలిస్తున్న రెండు లక్షల రూపాయల నగదును టౌన్ ఇన్‌స్పెక్టర్ హనీష్ స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు పలుచోట్ల మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో గత కొద్ది రోజులుగా డివిజన్ పరిధిలోని ఎనిమిది ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా చెక్ పోస్టుల వద్ద ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీల్లో రూ.95.31 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. 300 లీటర్లకు పైగా మద్యం సీసాలను ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికలతో పాటు సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న ప్రతి వాహనాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. నగదు తరలిస్తున్నప్పుడు తప్పకుండా ఆధారాలను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

అపార్టుమెంట్‌పై నుంచి దూకి మతిస్థిమితం లేని మహిళ మృతి

పెనమలూరు: కానూరులో మతిస్థిమితం లేని మహిళ అపార్టుమెంట్‌పై నుంచి దూకి మరణించింది. ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం పెదపూడి ప్రభాకర రావు, భార్య విజయలక్ష్మి (48), వారి ఇద్దరు కుమారులు హేమంత్, హరీష్ కానూరులో నివసిస్తున్నారు. ప్రభాకర రావు, కుమారులు భవన నిర్మాణ పనులు చేస్తుంటారు. అయితే విజయలక్ష్మి మానసిక పరిస్థితి సరిగా లేక వైద్యం చేయిస్తున్నారు. వారు శుక్రవారం పనికి వెళ్లి రాత్రి తిరిగి వచ్చారు.ఇంట్లో విజయలక్ష్మి కనిపించలేదు. ఆమె కోసం వెదుకుతుండగా వారికి బల్లెంవారి వీధిలో ఉన్న అపార్టుమెంట్‌పై నుంచి దూకినట్లు సమాచారం తెలిసింది. వారు వెళ్లి చూడగా విజయలక్ష్మి అప్పటికే మరణించింది. తన తల్లి మానసిక పరిస్థితి బాగోక అపార్టుమెంట్ పైనుంచి దూకిందని కుమారుడు పెదపూడి హరీష్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

సొంతూరికెళ్తూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం

ఉంగుటూరు: స్వగ్రామంలో సంక్రాంతి పండుగ చేసుకోవడానికి వెళ్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన సంఘటన తేలప్రోలులో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లా రాయవరం మండలం పసర్లపూడి గ్రామానికి చెందిన సత్తి నాగసాయి శ్రీరామరెడ్డి, రాయవరం గ్రామానికి చెందిన బొప్పన చాందిని(24) ఇద్దరూ చిన్ననాటి స్నేహితులు. నాగసాయి శ్రీరామిరెడ్డి హైదరాబాద్‌లో యూఎస్‌టీ కంపెనీలో, చాందిని టీసీఎస్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. సంక్రాంతి పండగ పురస్కరించుకుని తమ స్వగ్రామాలకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోకి వచ్చారు. ఉదయం వేళ మంచు ఎక్కువగా ఉండటంతో ఆగి ఉన్న కంటైనర్ లారీని ఢీకొన్నారు. ఘటనలో వెనుక కూర్చున్న చాందిని కింద పడటంతో తలకు తీవ్ర గాయమై ఘటనా స్థలంలోనే మృతి చెందింది. ఆత్కూరు ఎస్ఐ టి.సూర్యశ్రీనివాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధ ప్రభంజనం



గుంటూరు ఎడ్యుకేషన్: సీఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ఆలిండియా టాప్ మార్కులతో పాటు అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించారని సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు. కొత్తపేటలోని శ్రీమేధ విద్యాసంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. నందకిషోర్ మాట్లాడుతూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) ఈనెల 11న ప్రకటించిన ఫలితాల్లో ప్రతిభ చూపినట్లు వివరించారు. గత 19 ఏళ్లగా సీఏ, సీఎంఏ కోర్సుల్లో తమ సంస్థ 400కు పైగా ఆలిండియా ర్యాంకులను సాధించినట్లు చెప్పారు. ప్రస్తుత ఫలితాల్లో తమ విద్యార్థిని ఆలివ్ గ్లోరియానా 400 మార్కులకు గాను 356 మార్కులు, కె.యోగితారెడ్డి 352, టి.నందిని దుర్గ 342, ఏ సాయి వెంకట ధీరజ్ 340 వంటి టాప్ మార్కులను కైవసం చేసుకున్నట్లు వివరించారు. వీరిలో ఏ సాయి వెంకట ధీరజ్ మాథ్స్, స్టాటిస్టిక్స్ సబ్జెక్టుల్లో 100కు వంద మార్కులు సాధించినట్లు తెలిపారు. సీఎంఏ ఫౌండేషన్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఫౌండేషన్ క్రాష్ బ్యాచ్ తరగతులు ఈనెల 22 నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను నందకిషోర్‌తో పాటు డైరెక్టర్ శ్రీలక్ష్మి అభినందించారు.

నాట్కో క్యాన్సర్ సెంటర్ సేవలు అద్భుతం

గుంటూరు మెడికల్: నాట్కో క్యాన్సర్ సెంటర్ సేవలు అద్భుతం అని, వాటిని కొనసాగించాలని గుంటూరు మెడికల్ కాలేజీ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా అధ్యక్షుడు(జింకాన), అమెరికాకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వేములపల్లి లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. గుంటూరు జింకానా సమన్వయకర్త డాక్టర్ వెనిగండ్ల బాల భాస్కర రావుతో కలసి గుంటూరు జీజీహెచ్ నాట్కో క్యాన్సర్ సెంటర్‌ను శనివారం పరిశీలించారు. క్యాన్సర్ రోగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వైద్య పరికరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాట్కో ఫార్మా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నన్నపనేని సదాశివరావు, క్యాన్సర్ సెంటర్ సమన్వయ కర్త యడ్లపాటి అశోక్‌కుమార్ పాల్గొని నాట్కో ట్రస్ట్ అందిస్తున్న సేవలు వివరించారు.

క్లుప్తంగా

సంక్రాంతి శుభాకాంక్షలు



గుణదల(విజయవాడ తూర్పు): సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో సుఖశాంతులు నింపాలని వైఎస్సార్‌ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగర ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అన్ని వర్గాల ప్రజలు ధన ధాన్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా దీవించాలని కోరారు.

అంబేడ్కర్‌ స్మృతివనం పరిశీలన



పటమట(విజయవాడతూర్పు): నగరంలోని స్వరాజ్‌మైదాన్‌లో ఈ నెల 19వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభంకానున్న డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ స్మృతివనం నిర్మాణ పనులను వీఎంసీ కమిషనర్‌ స్వప్నిల్‌దినకర్‌ పుండ్కర్‌ శనివారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అంబేడ్కర్‌ స్మృతివనం రాష్ట్రానికి మైలురాయి కాబోతుందని, ఇప్పటికే నగరానికి మకుటంలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి ప్రారంభించి జాతికి అంకితమిస్తారని చెప్పారు. ప్రారంభ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. స్మృతివనంలో ఏర్పాటు చేసిన ఫౌంటేన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చెప్పారు.

సాయి ప్రజ్ఞకు ఆత్మీయ సత్కారం



విజయవాడకల్చరల్‌: బహుముఖ ప్రతిభాశాలి సాయి ప్రజ్ఞ అని బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణమూర్తి అన్నారు. డ్రీమ్‌ ఆడియో ఆధ్వర్యంలో గాంధీనగర్‌ హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం సంగీత కళాకారిణి సాయి ప్రజ్ఞకు ఆత్మీయ సత్కారం, సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ సాయి ప్రజ్ఞ బాల్యం నుంచే శాస్త్రీయ సంగీతంలో ప్రతిభను కనబర్చారన్నారు. డ్రీమ్‌ ఆడియో అధినేత చావా నరసింహారావు మాట్లాడుతూ.. సంస్థ విలువలతో కూడిన కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు పరచూరి విజయలక్ష్మి, బోడి ఆంజనేయరాజు, కొప్పుల ఆనంద్‌ తదితరులు ప్రసంగించారు. నిర్వాహకులు సాయి ప్రజ్ఞను ఆత్మీయంగా సత్కరించారు. సినీ సంగీత విభావరి కార్యక్రమంలో భాగంగా గాయనీ గాయకులు విష్ణు ప్రియ, రూపశ్రీ, జయప్రభ, శ్రీధర్‌, రాజు, సత్యవర్ధన్‌, రసూల్‌ బాబు, దిలీప్‌ పలు క్లాసికల్‌ గీతాలను ఆలపించారు.

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్‌

చిట్టినగర్‌(విజయవాడపశ్చిమ): మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరిని కొత్తపేట పోలీసులు శనివారం అరెస్ట్‌ చేశారు. నిందితుల నుంచి 39 క్వార్టర్‌ బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాత రాజరాజేశ్వరిపేటలో ఓ మహిళ మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు పేటలో తనిఖీ నిర్వహించగా, కోలా సరోజిని అనే మహిళ మద్యం విక్రయిస్తున్నట్లు తెలిసింది. దీంతో ఆమెను అరెస్ట్‌ చేసి 9 క్వార్టర్‌ బాటిల్స్‌ స్వాధీనం చేసుకున్నారు. ఇక వైఎస్సార్‌ కాలనీలో మద్యం విక్రయిస్తున్న కొణదల సుబ్బారావు అనే వ్యక్తిని అరెస్ట్‌ చేసి 30 క్వార్టర్‌ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

కనులపండువగా తోటోత్సవం

చిట్టినగర్‌(విజయవాడపశ్చిమ): ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గోదా, రంగనాథుల తోటోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. చిట్టినగర్‌లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవస్థాన ఆవరణలోని ఆస్థాన కళ్యాణ మండపంలో నిర్వహించిన తోటోత్సవంలో శారదా నృత్య కళా పీఠంకు చెందిన పలువురు చిన్నారులు గోదా వైభవం నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన ఉత్సవ మూర్తులకు ఆలయ కమిటీ పాలక వర్గ సభ్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు వినుకొండ రామరత్నమాచార్యులు గోదా, రంగనాథ స్వాములకు పూజా కార్యక్రమాలను జరిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారికి సుప్రభాత సేవ అనంతరం పంచామృత అభిషేకాలు నిర్వహించగా ఉభయదాతలు, భక్తులు తరలివచ్చారు. భక్తులు పూజలు జరిపించుకున్నారు.

అధునాతన భవనాలు.. అత్యున్నత సేవలు

- రూ.4 కోట్లతో మూడు భవనాల నిర్మాణం
- ఇతర యూపీహెచ్‌సీల్లో రూ.50 లక్షలతో పరికరాల ఏర్పాటు
- పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం
- తూర్పులో అందుబాటులో 12 యూపీహెచ్‌సీలు



ఏపీఐఐసీ కాలనీలోని యూపీహెచ్‌సీ భవనం



యూపీహెచ్‌సీలో పరీక్షలు చేస్తున్న వైద్యులు



సమగ్రంగా మందులతో యూపీహెచ్‌సీ ఫార్మసీ

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. రూ.కోట్లు వెచ్చించి అధునాతన భవనాలు నిర్మించడమే కాకుండా, ఆధునిక పరికరాలను సమకూర్చింది. దీంతో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయి. గత ప్రభుత్వంలో ఫస్ట్‌ ఎయిడ్‌ కేంద్రాలుగా ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాలు నేడు సంపూర్ణ వైద్య సేవలకు నిలయాలుగా మారాయి. విజయవాడలో ప్రతి 25 వేల మంది జనభాకు ఒక యూపీహెచ్‌సీ ఏర్పాటు చేయగా, తూర్పులో 12 ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిలో నేడు ఆధునిక వైద్య సేవలు అందుతున్నాయి.

రూ.10 కోట్లతో ఆధునికీకరణ

విజయవాడ తూర్పు నియోజకవర్గంలో గుణదల గంగిరెద్దుల దిబ్బ, ఏపీఐఐసీ కాలనీ, కృష్ణలంక భ్రమరాంబపురంలలో రూ.4 కోట్లు వెచ్చించి అధునాతన భవనాలు నిర్మాణం చేశారు. అంతేకాకుండా ఆ మూడింటితో పాటు, కృష్ణలంక, రాణిగారితోట, రామలింగేశ్వరనగర్‌, బాలాజీనగర్‌, పటమటలంక, దర్శిపేట, లబ్బీపేట, గులాంమొహిద్దీన్‌నగర్‌, కారిమ్కనగర్‌లలోని యూపీహెచ్‌సీల్లో ఒక్కో యూపీహెచ్‌సీలో రూ.50 లక్షలు వెచ్చించి అధునాతన వ్యాధి నిర్ధారణ పరికరాలు సమకూర్చారు. దీంతో ఇప్పుడు అన్ని రకాల జబ్బులను నిర్ధారించడమే కాకుండా సమగ్ర సేవలు అందిస్తున్నారు.

పూర్తి స్థాయిలో సిబ్బంది..

ప్రతి యూపీహెచ్‌సీలో వైద్యుడు, ఇద్దరు స్టాఫ్‌నర్సులు, ఒక ఫార్మసిస్ట్‌, ఒక ల్యాబ్‌ టెక్నీషియల్‌, డేటా ఎంట్రీ ఆపరేటర్‌, లాస్ట్‌ గ్రేడ్‌ వర్కర్‌లు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు, చిన్నారులకు వ్యాక్సిన్‌ వంటి సేవలు సకాలంలో అందుతున్నారు. రక్తహీనత ఉన్న వారికి గుర్తించి వైద్యం అందిస్తున్నారు. మధుమేహం ఉన్న వారికి వారంలో ఒక రోజు ఉదయం 7.30 నుంచే వైద్య సేవలు అందిస్తున్నారు. ఇలా ప్రతి జబ్బుకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చింది. అంతేకాకుండా 182 రకాల మందులు, 63 రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు.

రూపురేఖలు మారిపోయాయి..



ఒకప్పుడు పట్టణ ఆరోగ్య కేంద్రాలంటే మందులు ఉండేవి కాదు, రక్త పరీక్షలు చే యించుకోవాలంటే పెద్దాస్పత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పు డు అధునాతన భవనాలతో పాటు అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారు. మధుమేహం, కిడ్నీ, లివర్‌ పనితీరు, రక్తంలో కొల్రస్టాల్‌ స్థాయిలు వంటి అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారు. ఇంటి సమీపంలోనే అధునాతన సౌకర్యాలతో సేవలు అందిస్తుండటంతో ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు.

– ఎండీ రిజ్వాన్‌, అయ్యప్పనగర్‌

వైద్య సేవలపై నమ్మకం పెరిగింది



లబ్బీపేటలోని అర్బన్‌ హెల్త్‌ సెంటర్‌లో రోగులను బాగా చూస్తున్నారు. అక్కడ అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారు. జ్వరంతో వెళితే డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌ వంటి వాటితో పాటు, ఇతర వ్యాధులకు ఇక్కడే నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఒకప్పుడు ఏదైనా పరీక్ష చేయించుకోవాలంటే, పెద్దాస్పత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం లేదు. కిడ్నీ, లివర్‌, కొలస్ట్రాల్‌ పరీక్షలు కూడా చేసి, రిపోర్టులు ఇస్తున్నారు. అక్కడ అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం పెరిగింది. దీంతో వైద్య పరీక్షల కోసం యూపీహెచ్‌సీలకు వెళ్తున్నాం.

– బి.రమాదేవి, లబ్బీపేట

రోగులకు నాణ్యమైన సేవలు అందించండి

యూపీహెచ్‌సీ వైద్యులతో డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ సుహాసిని



అయోధ్యనగర్‌లో వైద్య సేవలను అడిగి తెలుసుకుంటున్న డీఎంహెచ్‌ఓ సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): జబ్బు చేసి చికిత్స కోసం వచ్చిన ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్‌ మాచర్ల సుహాసిని ఆదేశించానే. ఆమె శనివారం నగరంలోని లబ్బీపేట, గిరిపురం, గులాంమొహిద్దీన్‌నగర్‌, అయోధ్యనగర్‌ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వైద్యులు విధుల్లో ఉన్నారా, సేవలు ఎలా అందిస్తున్నారు వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత కాలంలోగా టీకాలు వేసుకునేలా చూడాలన్నారు. ఎవరూ వ్యాక్సిన్‌ వేసుకోకుండా పెండింగ్‌ ఉండకుండా చూడాలని ఆదేశించారు. రోగులకు వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యం తగదని, రెగ్యులర్‌గా విధుల్లో లేని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట పలువురు ప్రోగ్రామ్‌ అధికారులు ఉన్నారు.

సీఎం సహాయనిధి పేదల పాలిట వరం



చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో అవినాష్‌

గుణదల(విజయవాడతూర్పు): పేదరికం కారణంగా ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని వైఎస్సార్‌ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌ అన్నారు. గుణదలలోని ఆయన కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్‌ మాట్లాడుతూ.. పేద ప్రజల నాడి తెలిసిన వ్యక్తిగా సీఎం వైఎస్‌ జగన్‌ పాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పాలన అందించడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు సాధించారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు జనరంజకంగా ఉన్నాయని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను లబ్ధిదారులుగా చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతో మంది రోగులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఏదైనా కారణాల చేత ఆరోగ్య శ్రీ అమలు జరుగకపోతే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. పేదలకు కార్పొరేట్‌ తరహా వైద్యం అందించే దిశగా సీఎం వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం తూర్పు నియోజకవర్గం పరిధిలోని పలువురు లబ్ధిదారులకు 10 లక్షల 80 వేల రూపాయల చెక్కులను అందజేశారు. 4వ డివిజన్‌కు చెందిన దాసం ఉమామహేశ్వరరాజుకు రూ.7 లక్షలు, 19వ డివిజన్‌కు చెందిన వరికొండ సూర్యకళకు రూ.2.50 లక్షలు, 22 డివిజన్‌కు చెందిన కసిరెడ్డి పేరెడ్డికి 1.30 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. తమ వైద్యం నిమిత్తం ప్రభుత్వం అందజేసిన సాయానికి లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్‌ కార్పొరేటర్‌ రెహానా నాహీద్‌, 4వ డివిజన్‌ ఇన్‌చార్జి గల్లా రవికుమార్‌, నాయకులు సొంగా రాజ్‌కమల్‌ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి



అంబేడ్కర్‌ చిత్రపటాలను ప్రదర్శిస్తున్న శరత్‌బాబు

పాయకాపురం(విజయవాడరూరల్‌): సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 19వ తేదీన ప్రారంభించనున్న డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్టీఆర్‌ జిల్లా వైఎస్సార్‌ సీపీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు పోలిమెట్ల శరత్‌బాబు పేర్కొన్నారు. 62వ డివిజన్‌ ఎల్‌బీఎస్‌ నగర్‌లోని మూడుబొమ్మల సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్‌ విగ్రహానికి స్థానిక కార్పొరేటర్‌ అలంపూరు విజయలక్ష్మితో కలిసి శనివారం ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరం నడిఒడ్డున 125 అడుగుల అంబేడ్కర్‌ విగ్రహాన్ని రూ. 404 కోట్లతో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఏకతాటిపై నడిపిస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌ చేతుల మీదుగా ఆవిష్కరించనున్న ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. అనంతరం అంబేడ్కర్‌ చిత్రపటాలను స్థానికులతో కలిసి ప్రదర్శించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌ సీపీ నాయకులు హైమావతి, నాగిరెడ్డి, దుర్గా, కె.జ్యోతి, ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేళ్ల సంగీతబాబు, సహాయ కార్యదర్శి థామస్‌, మిట్ట నాగార్జున, యోహాను తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన తప్పనిసరి



రహదారి భద్రతా వారోత్సవాల సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌ఐ దుర్గారావు

గన్నవరంరూరల్‌: యువత రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాలని గన్నవరం ట్రాఫిక్‌ ఎస్‌ఐ దుర్గారావు సూచించారు. చిన అవుటపల్లి డాక్టర్‌ సి.శోభనాద్రి సిద్ధార్థ నర్సింగ్‌ కళాశాలలో రహదారి భద్రతా వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం సదస్సు జరిగింది. నెహ్రూ యువకేంద్రం, స్థానిక ఎన్‌ఎస్‌ఎస్‌ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. అవగాహనతో రహదారి దుర్ఘటనలను నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ ధరించడం, సీట్‌ బెల్టు పెట్టుకోవడం, మొబైల్‌ మాట్లాడుతూ డ్రైవింగ్‌ చేయకపోవడం, మద్యం తాగి వాహనాలు నడపకుండా ఉండటం పాటించాలన్నారు. తమ కుటుంబం పట్ల బాధ్యతతో ట్రాఫిక్‌ పోలీసుల సూచనలు పాటించాలని చెప్పారు. ట్రాఫిక్‌ కూడళ్లలో మై భారత్‌ టీ షర్టు, క్యాప్‌, బ్యాడ్జీ ధరించిన వలంటీర్లకు సహకరించాలన్నారు. నర్సింగ్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ జె.వందన, ఎన్‌ఎస్‌ఎస్‌ ఆఫీసర్‌ ప్రశాంతి, నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి సుంకర రాము పాల్గొన్నారు.

కిక్‌ బాక్సింగ్‌ పోటీల్లో జంక్షన్‌ క్రీడాకారుల ప్రతిభ



పతకాలు సాధించిన క్రీడాకారులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్‌: నేషనల్‌ కిక్‌ బాక్సింగ్‌ చాంపియన్‌షిప్‌ పోటీల్లో హనుమాన్‌జంక్షన్‌కు చెందిన టైగర్‌ పవర్‌ కిక్‌ బాక్సింగ్‌ అండ్‌ కరాటే స్కూల్‌ క్రీడాకారులు 11 పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు ఢిల్లీలోని తల్కటోరా ఇండోర్‌ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కిక్‌ బాక్సింగ్‌ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌ తరఫున ప్రాతినిధ్యం వహించిన టైగర్‌ పవర్‌ కిక్‌ బాక్సింగ్‌ అండ్‌ కరాటే స్కూల్‌ క్రీడాకారులు సబ్‌ జూనియర్‌ విభాగంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారని కోచ్‌ కట్టా సుధాకర్‌ శనివారం వివరించారు. సబ్‌ జూనియర్స్‌ సెమీ కాంటాక్ట్‌ ఫైట్స్‌ కేటగిరిలో కట్టా మనోజ్‌, హారికా ధనలక్ష్మి సిల్వర్‌ మెడల్స్‌ సాధించారని చెప్పారు. జాతీయస్థాయిలో అత్యధిక పతకాలను సాధించి ఏపీ తరఫున ప్రాతినిధ్యం వహించిన టైగర్‌ పవర్‌ కిక్‌ బాక్సింగ్‌ అండ్‌ కరాటే స్కూల్‌ విద్యార్థులను పలువురు పుర ప్రముఖులు అభినందించారు.

36వ డివిజన్‌లో సంక్రాంతి సంబరాలు



గాంధీనగర్‌(విజయవాడసెంట్రల్‌): గాంధీనగర్‌ 36వ డివిజన్‌ కార్పొరేటర్‌ బాలి గోవింద్‌ కార్యాలయం వద్ద సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలను సెంట్రల్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలంపల్లి శ్రీనివాసరావు, ఎంపీ కేశినేని నాని, మేయర్‌ రాయన భాగ్యలక్ష్మి ప్రారంభించారు. పోటీల్లో పాల్గొన్న మహిళలను అభినందించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బంకా భాస్కర్‌, ఉద్దంటి సురేష్‌, బెవర నారాయణ, ఎస్సీ కమిషన్‌ సభ్యులు కాలే పుల్లారావు, డివిజన్‌ నాయకులు కృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మండల దీక్ష పారాయణం ప్రారంభం

గన్నవరం: స్థానిక పాతగన్నవరంలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో శ్రీలలిత సహస్ర నామ మండల దీక్ష పారాయణం శనివారం ప్రారంభమైంది. ఫిబ్రవరి 23వ తేదీన జరగనున్న అమ్మవారి వార్షిక కల్యాణాన్ని పురస్కరించుకుని మండల దీక్షను చేపట్టారు. తొలుత కాసరనేని బాబూరావు, బేబిసరోజిని దంపతులతో కలశ స్థాపన ద్వారా మండల దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీతిరుపతమ్మ సమేత గోపయ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన జరిపారు. రోజూ సాయంత్రం ఏడు గంటలకు శ్రీతిరుపతమ్మ మాతృమండలి సభ్యులతో శ్రీలలిత సహస్ర నామ పారాయణం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్‌ తెలిపారు.



పేరంటాలమ్మ ఉత్సవాలు ప్రారంభం

రామవరప్పాడు: విజయవాడ రూరల్‌ మండలం రామవరప్పాడులోని శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో శనివారం నుంచి సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. భోగి పండగను ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేకువజాము నుంచే ఆలయ దర్శనం ప్రారంభమైంది. ఉదయం నుంచి భక్తులు వాహన పూజలు, మొక్కుబడులు సమర్పించుకున్నారు. గ్రామంలో పాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మి, శ్రీ వెంకమ్మ తల్లి, శ్రీ వినుకొండ వెంకమ్మ తల్లి విగ్రహాలకు భోగి పండ్లను పోశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ పాతూరి లోకేశ్వరి, చైర్మన్‌ బోయిన భాను ప్రదీప్‌ మాట్లాడుతూ మకర సంక్రాంతి, కనుమ పండగను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఆలయం సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరం వద్ద వాహన పూజలకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

ఏఎంసీ చైర్‌పర్సన్‌కు పలువురి అభినందన



కరుణకు అభినందనలు తెలియజేస్తున్న శివరామయ్య

గన్నవరంరూరల్‌: గన్నవరం వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్‌పర్సన్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తోట కరుణను శనివారం పలువురు అభినందనలు తెలిపారు. సూరంపల్లి వైఎస్సార్‌ సీపీ నాయకుడు బండి శివరామయ్య, తులాబందుల సత్యనారాయణ, పలువురు నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి బాటలో ఏఎంసీ ద్వారా మెరుగైన సేవలందించాలని ఆకాంక్షించారు. వారికి చైర్‌పర్సన్‌ కృతజ్ఞతలు తెలియజేశారు.

వైఎస్సార్‌ సీపీలోకి భారీగా చేరికలు



నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దేవినేని అవినాష్‌

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్రంలో వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు ఇతర పార్టీలకు చెందిన వారు క్యూ కట్టడం శుభపరిణామమని వైఎస్సార్‌ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌ అన్నారు. తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో కృష్ణలంక, 20వ డివిజన్‌కు చెందిన వైఎస్సార్‌ సీపీ నాయకుడు కేక రఫీ ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌ సీపీలో చేరారు. వారందరికీ అవినాష్‌ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అవినాష్‌ మాట్లాడుతూ.. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి నాయకత్వానికి మద్దతూ తెలుపుతూ పార్టీలో చేరడం చాలా సంతోషకరమన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో జనరంజక పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు మద్దతుతో త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌ సీపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొత్త, పాత నాయకులు, కార్యకర్తల కలయికలో నియోజకవర్గంలో వైఎస్సార్‌ సీపీ జెండా ఎగురవేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో కొండ్రు ఆనంద్‌, విజయ్‌, దడ, సైదా, దుర్గారావు, పూర్ణ, కదిర, అవినాష్‌, మల్లికార్జునరావు, భార్గవ్‌, సపాయి, లక్ష్మణ్‌, రామ్‌నాయుడు తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సంక్రాంతి ముగ్గు



ముగ్గు వేస్తున్న మహిళ

ఆటోనగర్‌(విజయవాడతూర్పు): సంక్రాంతి పండుగ సందర్భంగా వెటర్నరీ కాలనీ పార్క్‌ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌ కాలనీ, వెటర్నరీ కాలనీతో పాటు సెంట్రల్‌ ఎక్సైజ్‌ కాలనీ మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. కాలనీ వాసులను ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ స్నేహానికి ప్రతిబింబమన్నారు. అంతే కాకుండా ఒకే చోట కలిసి ముగ్గులు వేయడం అనేది సంతోషదాయకమని చెప్పారు. సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వెటర్నరీ కాలనీ పార్క్‌ అభివృద్ధి కమిటీ సభ్యులు సుదర్శనరెడ్డి, జంపాల విజయ్‌కుమార్‌, ఎం.గోపాలకృష్ణ, కడియాల నాగేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.



రన్నరప్‌గా బోపన్న జోడి

కొత్త ఏడాదిని టైటిల్‌తో ప్రారంభించాలనుకున్న భారత వెటరన్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్నకు నిరాశే ఎదురైంది. అడిలైడ్ ఇంటర్నేషనల్ ఏటీపీ -250 టోర్నీలో బోపన్న - మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడి రన్నరప్‌గా నిలిపెట్టుకుంది. శనివారం జరిగిన ఫైనల్లో మూడో సీడ్ రాజీవ్ రామ్ (అమెరికా) - జో సాలిస్‌బరీ ద్వయం 7-5, 5-7, 11-9తో రెండో సీడ్ బోపన్న - ఎబ్డెన్‌పై విజయం సాధించింది. బోపన్న జంట 12 ఏస్‌లు సంధించినా లాభం లేకపోయింది. తొలి సెట్‌లో ఒక దశలో 4-0తో ఆధిక్యంలో ఉండి కూడా బోపన్న టీమ్ దానిని చేజార్చుకుంది. రెండో సెట్‌లో స్కోరు 5-5తో సమంగా ఉన్న సమయంలో ప్రత్యర్థి గేమ్‌ను బ్రేక్ చేసి ముందంజ వేసిన రోహన్ - ఎబ్డెన్ ఆ తర్వాత సెట్‌ను గెలుచుకున్నారు. మూడో సెట్ టైబ్రేకర్‌తో చివరకు రాజీవ్ - సాలిస్‌బరీదే పైచేయి అయింది. ఒక గంటా 38 నిమిషాల పాటు సాగిన ఈ హోరాహోరీ పోరులో 5 డబుల్ ఫాల్ట్‌లు చేసి కూడా ఈ జంట గట్టెక్కింది.

ఆరు గేమ్ పాయింట్లు కాపాడుకొని...



- ఫైనల్లో సాత్విక్ - చిరాగ్ జోడి
- మలేసియా ఓపెన్ బ్యాడ్మింటన్

కౌలాలంపూర్: అంతర్జాతీయ బ్యాడ్మింటన్ వేదికపై మరో టైటిల్ సాధించేందుకు భారత ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్ - చిరాగ్ శెట్టి అడుగు దూరంలో నిలిచారు. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ -1000 టోర్నీ మలేసియా ఓపెన్‌లో ఈ జోడి ఫైనల్లోకి అడుగు పెట్టింది. ఆరు గేమ్ పాయింట్లు కాపాడుకోవడంతో పాటు ఆపై మరో రెండు పాయింట్లు గెలుచుకొని విజయాన్ని సొంతం చేసుకుంది. రెండో సీడ్ సాత్విక్ - చిరాగ్ 21-18, 22-20 స్కోరుతో ఆరో సీడ్, కొరియాకు చెందిన కాంగ్ మిన్ హ్యూక్ - సియో స్యూంగ్ జాను చిత్తు చేశారు. 47 నిమిషాల పాటు సాగిన మ్యాచ్ సాగింది.

తొలి గేమ్ ఆరంభంలో భారత ఆటగాళ్ల ఆధిక్యం సాగింది. చక్కటి ర్యాలీలతో వీరిద్దరు 9-5తో ముందంజ వేయగా వరుసగా నాలుగు పాయింట్లతో కొరియా ద్వయం స్కోరును సమం చేసింది. అయితే 11-9తో, ఆపై 13-12తో మన జట్టు ఆధిక్యం ప్రదర్శించింది. వరుస పాయింట్లతో 17-13 వరకు దూసుకెళ్లిన చిరాగ్ - సాత్విక్ దానిని కొనసాగించారు. రెండో గేమ్ మాత్రం హోరాహోరీగా సాగింది. అనంతరం 9-4తో...11-6తో ఆధిక్యం చూపించిన కొరియా ఆటగాళ్లు ఒక దశలో 17-11తో గేమ్‌పై పట్టు బిగించారు. ఈ సమయంలో భారత్ కోలుకునే ప్రయత్నం చేసినా 20-14తో గేమ్ గెలిచే స్థితికి కొరియా చేరింది. అయితే ఇక్కడే మ్యాచ్ మలుపు తిరిగింది. ఒకటి కాదు రెండు కాదు...వరుసగా ఎనిమిది పాయింట్లు సాధించిన సాత్విక్ - చిరాగ్ సంచలనం సృష్టించారు. నేడు జరిగే ఫైనల్లో చైనాకు చెందిన టాప్ సీడ్ జంట లియాంగ్ వి కెంగ్ - వాంగ్ చాంగ్‌తో సాత్విక్ - చిరాగ్ తలపడతారు. గతంలో ఈ రెండు జోడీల మధ్య 4 మ్యాచ్‌ల జరగ్గా...భారత ద్వయం 1 మ్యాచ్‌లో గెలిచి 3 మ్యాచ్‌లలో ఓడింది.


రోహిత్, దూబే

సిరీస్ గెలిచే లక్ష్యంతో...

- నేడు భారత్, అఫ్గనిస్తాన్ రెండో టి20
- బరిలోకి దిగనున్న విరాట్ కోహ్లి
- రా.7 గం.నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

ఇండోర్: బ్యాటింగ్‌కు బాగా అనుకూలమైన పిచ్, వేగవంతమైన అవుట్‌ఫీల్డ్, చిన్న బౌండరీలు...ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో పరుగుల వరదకు రంగం సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నేడు ఇక్కడ జరిగే రెండో టి20 మ్యాచ్‌లో భారత్, అఫ్గనిస్తాన్ తలపడనున్నాయి. తొలి మ్యాచ్‌ను గెలిచి 1-0తో ముందంజలో ఉన్న భారత్ ఈ మ్యాచ్‌నూ సొంతం చేసుకొని సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది.

భారత తుది జట్టులో స్వల్ప మార్పులు జరగనున్నాయి. గత మ్యాచ్ ఆడని విరాట్ కోహ్లి ఇప్పుడు బరిలోకి దిగుతున్నాడు. మరో 35 పరుగులు చేస్తే కోహ్లి టి20 క్రికెట్‌లో 12 వేల పరుగులు పూర్తి చేసుకున్న తొలి భారత ఆటగాడిగా నిలుస్తాడు. కోహ్లి రాకతో గిల్‌ను పక్కన పెట్టడం ఖాయం. అయితే ఓపెనర్ యశస్వి గాయంనుంచి కోలుకుంటే జట్టులోకి వస్తాడు. లేదంటే గిల్‌కు మరో అవకాశం దక్కుతుంది. బౌలింగ్‌లో కూడా లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌కు బదులుగా కుల్దీప్ యాదవ్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. పేస్ విభాగంలోనూ మార్పు అవసరం అనుకుంటే ముకేశ్‌ను పక్కన పెట్టి టీమ్ మేనేజ్‌మెంట్ అవేశ్‌కు చాన్స్ ఇవ్వవచ్చు. మరో వైపు అఫ్గనిస్తాన్ మరో సారి తమ స్పిన్‌నే బలంగా నమ్ముకుంటోంది. ముజీబ్, నబీలు కొనసాగనుండగా ముగ్గురు పేసర్లు ఫజల్, నవీన్, గుల్బదిన్‌లు భారత్ బలమైన బ్యాటింగ్ లైనప్‌ను ఎంత వరకు నిలువరిస్తారనేది చూడాలి. మిడిలార్డర్‌లో రహ్మత్ స్థానంలో దూకుడైన బ్యాటర్ అయిన హజ్రతుల్లా జట్టులోకి వస్తాడు. సంచలన ప్రదర్శనతో సిరీస్‌ను సమం చేయాలని అఫ్గన్ జట్టు భావిస్తోంది.

భారత్ పరాజయం



రాంచీ: మహిళల హాకీ ఒలింపిక్ క్వాలిఫయింగ్ టోర్నీని భారత జట్టు ఓటమితో మొదలు పెట్టింది. శనివారం జరిగిన తమ తొలి మ్యాచ్‌లో భారత్ 0-1 తేడాతో అమెరికా చేతిలో పరాజయంపాలైంది. అమెరికా తరపున 16వ నిమిషంలో తామెర్ అబిగైల్ ఏకైక గోల్ నమోదు చేసింది. తొలి క్వార్టర్ హోరాహోరీ సాగి ఒక్క గోల్ కూడా నమోదు కాకపోగా, రెండో క్వార్టర్ ఆరంభంలోనే యూఎస్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత భారత మహిళలు ఎన్ని ప్రయత్నాలు చేసినా స్కోరును సమం చేయలేకపోయారు. దురదృష్టవశాత్తూ ఆరు పెనాల్టీ అవకాశాలు వచ్చినా... ఒక్కదానిని కూడా గోల్‌గా మలచలేక భారత్ వృథా చేసుకుంది. నేడు జరిగే తమ తర్వాతి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతుంది.

జైపూర్ పాంథర్స్ గెలుపు

జైపూర్: సొంతగడ్డపై జైపూర్ పింక్ పాంథర్స్ వరుసగా రెండో విజయంతో సత్తా చాటింది. ప్రొ కబడ్డీ లీగ్‌లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్‌లో జైపూర్ 36-34 స్కోరుతో పుణేరీ పల్టన్‌ను ఓడించింది. జైపూర్ తరపున కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ 16 పాయింట్లతో చెలరేగాడు. పుణేరీ ఆటగాళ్లలో కెప్టెన్ అస్లామ్ ముస్తఫా 8 పాయింట్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

పాయింట్ల పట్టిక PKL

జట్టు	ఆ	గె	ఓ	టై	పా
పుణేరి పల్టన్	12	10	2	0	52
జైపూర్ పింక్ పాంథర్స్	12	8	2	2	48
దబంగ్ ఢిల్లీ	11	7	3	1	40
గుజరాత్ జెయింట్స్	12	7	5	0	39
యు ముంబా	11	6	4	1	35
హరియాణా స్టీలర్స్	11	6	4	1	34
బెంగళూరు బుల్స్	12	5	7	0	31
పట్నా పైరేట్స్	11	5	6	0	29
బెంగాల్ వారియర్స్	11	4	5	2	28
యూపీ యోధాస్	12	3	8	1	21
తమిళ్ తలైవాస్	11	3	8	0	19
తెలుగు టైటాన్స్	12	1	11	0	10

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు

ఆసీస్ చేతిలో భారత్ ఓటమి

ఆసియాన్ కప్ ఫుట్‌బాల్


ఇర్విన్

దోహా (ఖతర్): ఆసియాన్ కప్ ఫుట్‌బాల్ టోర్నీని భారత జట్టు పరాజయంతో ప్రారంభించింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 2-0 గోల్స్ తేడాతో భారత్‌ను ఓడించింది. ఆసీస్ తరఫున 50వ నిమిషంలో జాక్సన్ ఇర్విన్, 73వ నిమిషంలో జోర్డాన్ బాస్ గోల్స్ సాధించారు. ఆసీస్ ఆటను దూకుడుగా ప్రారంభించింది. ఆరంభంలోనే అజీజ్ బెహిచ్ కొట్టిన షాట్ గోల్ పోస్ట్‌కు దూరంగా వెళ్లిపోగా, గుడ్‌విన్ ఇచ్చిన ఫ్రీకిక్‌ను హెడర్‌తో గోల్ చేయడంలో డ్యూక్ విఫలమయ్యాడు. 16వ నిమిషంలో భారత్‌కు గోల్ చేసేందుకు మంచి అవకాశం లభించింది. నిఖిల్ పుజారి క్రాసింగ్ పాస్ అందించగా, కెప్టెన్ సునీల్ ఛెత్రి దానిని గోల్‌గా మలచడంలో విఫలమయ్యాడు. తొలి అర్ధ భాగంలో ఆసీస్‌ను నిలువరించడంలో భారత గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ సఫలమయ్యాడు. తమకు లభించిన 11 కార్నర్ కిక్‌లలో ఆసీస్ సఫలం కాలేదు. అయితే రెండో అర్ధభాగం ప్రారంభమైన కొద్ది సేపటికే ఆస్ట్రేలియా పైచేయి సాధించింది. మార్టిన్ బాయెల్ కొట్టిన షాట్‌ను గుర్‌ప్రీత్ ఆపగలిగినా...అక్కడే ఉన్న ఇర్విన్ దానిని గోల్‌గా మలిచాడు. 69వ నిమిషంలో కూడా గోల్ చేసేందుకు చేరువైన భారత్ మళ్లీ విఫలమైంది. స్కోరు సమం చేసేందుకు ఎంత ప్రయత్నించినా లాభం లేకపోయింది. కొద్ది సేపటికే సుభాషిష్ బోస్‌ను తప్పించి ర్యాన్ మెక్‌గ్రీ బంతితో దూసుకెళ్లగా...పోస్ట్‌కు దగ్గరలోనే ఉన్న బాస్ దానిని అందుకొని సునాయాసంగా గోల్ సాధించాడు. తమ తర్వాతి మ్యాచ్‌లో గురువారం ఉజ్బెకిస్తాన్‌తో తలపడుతుంది.

హైదరాబాద్ ఘన విజయం

ఇన్నింగ్స్, 81 పరుగులతో మేఘాలయ చిత్తు


మిలింద్

షిల్లాంగ్: రంజీ ట్రోఫీ 'ప్లేట్' గ్రూప్‌లో హైదరాబాద్‌లో వరుసగా రెండో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. గత మ్యాచ్‌లాగే ఈ సారి కూడా రెండు రోజుల్లోనే ముగిసిన పోరులో హైదరాబాద్ జట్టు ఇన్నింగ్స్, 81 పరుగుల తేడాతో మేఘాలయాను చిత్తు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 182/4తో శనివారం ఆట కొనసాగించిన హైదరాబాద్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 7 వికెట్ల నష్టానికి 346 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. రోహిత్ రాయుడు (216 బంతుల్లో 124 నాటౌట్; 12 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ పూర్తి చేసుకోగా, దూకుడుగా ఆడిన సీవీ మిలింద్ (38 బంతుల్లో 50 నాటౌట్; 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ సాధించాడు. హైదరాబాద్‌కు 235 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. అనంతరం మేఘాలయ తమ రెండో ఇన్నింగ్స్‌లో 36.1 ఓవర్లలో 154 పరుగులకే కుప్పకూలింది. జస్కిరత్ సింగ్ (53), కిషన్ లింగ్డో (47) రాణించారు. తనయ్ త్యాగరాజన్ 3 వికెట్లు పడగొట్టగా...రవితేజ, మిలింద్ చెరో 2 వికెట్లు తీశారు.

ఆంధ్ర 98/3

ముంబై: 'ఎలైట్' డివిజన్‌లో భాగంగా ముంబైతో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్ర తడబడింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆంధ్ర తమ తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు కోల్పోయి 98 పరుగులు చేసింది. జ్ఞానేశ్వర్ (23), విహారి (6), షేక్ రషీద్ (3) వెనుదిరగ్గా...ప్రశాంత్ కుమార్ (59 నాటౌట్), రికీ భుయ్ (4 నాటౌట్) క్రీజ్‌లో ఉన్నారు. అంతకు ముందు 281/6తో ఆట కొనసాగించిన ముంబై తమ మొదటి ఇన్నింగ్స్‌లో 395 పరుగులకు ఆలౌటైంది. తనుష్ కొటియన్ (54), మోహిత్ అవస్థి (53) అర్ధ సెంచరీలు చేశారు. ఆంధ్ర బౌలర్లలో నితీశ్ కుమార్ రెడ్డి 5 వికెట్లు పడగొట్టగా...షోయబ్, లలిత్ చెరో 2 వికెట్లు తీశారు. ప్రస్తుతం ఆంధ్ర మరో 297 పరుగులు వెనుకబడి ఉంది.


ఒలింపిక్ బెర్త్ నంబర్ 17

- షూటర్ విజయ్‌వీర్‌కు రజతం
- ఆసియా ఒలింపిక్ క్వాలిఫయింగ్



జకార్తా: పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ విభాగంలో భారత్‌నుంచి మరో బెర్త్ ఖాయమైంది. పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ ఈవెంట్‌లో విజయ్‌వీర్ సిద్ధూ ఈ కోటాను ఖాయం చేశాడు. దీంతో భారత్ నుంచి పాల్గొనే షూటర్ల సంఖ్య 17కు పెరిగింది. ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్స్ టోర్నీలో విజయ్‌వీర్ శనివారం రజత పతకం గెలుచుకున్నాడు. అయితే పతకం గెలుచుకోవడానికి ముందే అతనికి ఒలింపిక్ బెర్త్ ఖాయమైంది. క్వాలిఫయింగ్ దశలో 577 పాయింట్లు సాధించిన విజయ్‌వీర్ నాలుగో స్థానంలో నిలిచాడు. ఫైనల్‌కు చేరిన ఆరుగురిలో నలుగురికి ఒలింపిక్స్‌కు అర్హత సాధించే అవకాశం ఉండగా అతనికి ఈ చాన్స్ లభించింది. చండీగఢ్‌కు చెందిన 21 ఏళ్ల వీర్ గత ఏడాది హాంగ్జూ ఆసియా క్రీడల్లో కాంస్యం సాధించాడు. మరో వైపు మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు 2 పతకాలు లభించాయి. ఈ ఈవెంట్‌లో సిఫ్ట్‌కౌర్ రజతం గెలుచుకోగా, ఆషి చౌక్సీకి కాంస్యం దక్కింది.

సినిమా




● సన్నీ డియోల్

లోహ్రీ రోజు దానం చేయాలి

- అమితాబ్ బచ్చన్

సంక్రాంతి పండగ సంబరాలు ఆరంభమయ్యాయి. కొందరు బాలీవుడ్ స్టార్స్ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

''అందరికీ లోహ్రీ (భోగి పండగ) శుభాకాంక్షలు. లోహ్రీ అంటే నాకు చాలా విషయాలు గుర్తుకొస్తాయి. లోహ్రీ రోజు జానపద కళాకారులు 'లోహ్రీ దా టక్కా దే, రబ్ యానూ బచ్చా దే' అంటూ పాటలు పాడుకుంటూ ఇంటింటికీ వచ్చినప్పుడు వారికి దానం ఇవ్వడం ఆనవాయితీ. నా చిన్నప్పుడు మా అమ్మగారు ఇలా పండగ తాలూకు విషయాలు చెప్పేవారు'' అని సోషల్ మీడియా ద్వారా అమితాబ్ బచ్చన్ షేర్ చేశారు. ''లోహ్రీ తాలూకు వెచ్చదనాన్ని, పండగ సందర్భంగా మా అమ్మగారు చేసిన స్వీట్స్‌ని తలుచుకుంటున్నాను. ఇరుగు పొరుగుతో పంచుకున్న నవ్వులతో నా మనసు నిండిపోయేది. నేటి బిజీ జీవితంలో అప్పటి ఆనందకర సాధారణ రోజులను తలచుకుని, ఆనందిస్తున్నాను. అందరి జీవితాల్లో లోహ్రీ ఆనందం నింపాలని కోరుకుంటున్నా'' అని సన్నీ డియోల్ పేర్కొన్నారు. ఇంకా అక్షయ్ కుమార్, సంజయ్ దత్, విక్కీ కౌశల్, ఇషా డియోల్, నేహా ధూపియా వంటి తారలు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.


● అల్లు అర్జున్

టార్గెట్ ఫిక్స్

టార్గెట్ ఫిక్స్ చేశాడు పుష్పరాజ్. హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కలయికలో రూపొందుతున్న తాజా చిత్రం 'పుష్ప'. ఈ సినిమా తొలి భాగం 'పుష్ప: రైజ్' ఘనవిజయం సాధించడంతో, మలి భాగం 'పుష్ప: ది రూల్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్‌తో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్, సుకుమార్. యాభై శాతానికి పైగా సినిమా పూర్తయింది. బ్యాలెన్స్ షూటింగ్‌ను మే నెలాఖరుకల్లా పూర్తి చేసేలా టార్గెట్ ఫిక్స్ చేసుకుని, అందుకు అనుగుణంగా సుకుమార్ షూటింగ్ ప్లాన్ సిద్ధం చేశారని సమాచారం. వీలైనంత త్వరగా షూటింగ్ పూర్తి చేసి, ఈ సినిమా వీఎఫ్ఎక్స్, ఎడిటింగ్ వర్క్స్‌పై మరింత ఫోకస్ పెట్టాలని సుకుమార్ భావిస్తున్నారట. 'పుష్ప' సినిమాలో పుష్పరాజ్ పాత్రలో నటిస్తున్న అల్లు అర్జున్‌కు జోడీగా శ్రీవల్లి పాత్రలో రష్మికా మందన్నా నటిస్తున్నారు. ఫాహద్ ఫాజిల్, జగపతిబాబు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 15న విడుదల కానుంది.

బాగుండే ఏ సినిమానీ ఎవరూ ఆపలేరు

- నిర్మాత 'దిల్' రాజు


● నాగవంశీ, 'దిల్' రాజు

''ఇండస్ట్రీలో ఎవరికి ఎవరూ శత్రువులు కాదు.. మిత్రులు కాదు. సినిమా అంటే వ్యాపారం. వ్యాపార కోణంలో కొన్ని సమీకరణాలు ఉంటాయి. ప్రతి సంక్రాంతికి మా మధ్య వార్స్ జరగడం సాధారణమే. అయితే బాగుండే ఏ సినిమానీ ఎవరూ ఆపలేరు'' అని నిర్మాత 'దిల్' రాజు అన్నారు. మహేశ్‌బాబు హీరోగా నటించిన చిత్రం 'గుంటూరు కారం'. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో మీనాక్షీ చౌదరి, రమ్యకృష్ణ, ప్రకాశ్‌రాజ్, జయరాం కీలక పాత్రలు పోషించారు. సూర్యదేవర రాధాకృష్ణ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 12న విడుదలైంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన ఈ సినిమా విలేకర్ల సమావేశంలో నిర్మాత, పంపిణీదారుడు 'దిల్' రాజు మాట్లాడుతూ– ''గుంటూరు కారం' నైట్ షోలకు కాస్త నెగటివ్ టాక్ వచ్చింది. కానీ షో బై షో పాజిటివ్‌గా మారుతోంది. సినిమాలో మహేశ్‌బాబుగారి క్యారెక్టరైజేషన్ బాగుంది. తల్లీకొడుకుల ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ 'గుంటూరు కారం'. నేను థియేటర్‌లో సినిమా చూశాను. ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారు. 'బాగోలేదంట' అనే టాక్ విని ప్రేక్షకులు ఆ సినిమాకు వెళ్లి, చూసిన తర్వాత అవి బ్లాక్‌బస్టర్స్ అయిన సినిమాలు కొన్ని ఉన్నాయి. ఓ సినిమాకు ఉన్న నెగటివ్ టాక్స్ కలెక్షన్స్ చూసిన తర్వాతే పోతాయి. ఫైనల్ నంబర్స్‌ని పండగ తర్వాత చెబుతాం'' అన్నారు. ''ఈ పండక్కి ఫ్యామిలీతో కలిసి థియేటర్స్‌లో 'గుంటూరు కారం' చూడండి. ప్రేక్షకులు ఎంటర్‌టైన్ అవుతారన్న గ్యారంటీ నాది'' అన్నారు సూర్యదేవర నాగవంశీ.

ఆస్కార్ లైబ్రరీలో జోరమ్


● 'జోరమ్'లో మనోజ్ బాజ్‌పాయ్

హిందీ చిత్రం 'జోరమ్' చరిత్ర సృష్టించింది. ప్రతిష్ఠాత్మకమైన ఆస్కార్ లైబ్రరీలో ఈ సినిమాకు చోటు దక్కింది. దేవాశిష్ మఖిజా దర్శకత్వంలో మనోజ్ బాజ్‌పాయ్, మొహమ్మద్ జీషన్ అయ్యూబ్, తన్నిష్ఠ ఛటర్జీ ప్రధాన పాత్రధారులుగా ఈ సినిమా రూపొందింది. జీ స్టూడియోస్, మఖిజా ఫిలింస్ ఈ సినిమాను నిర్మించాయి. గత ఏడాది ఫిబ్రవరిలో జరిగిన రోటర్‌డామ్ ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, జూన్‌లో సిడ్నీ ఫిల్మ్ ఫెస్టివల్, జూలైలో డర్బన్ ఫిల్మ్ ఫెస్టివల్, అక్టోబరులో 28వ బూసాన్ ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, 59వ చికాగో ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమా ప్రదర్శితమైంది. థియేటర్స్‌లో గత ఏడాది డిసెంబరు 8న విడుదలైంది. ఈ సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కినప్పటికీ బాక్సాఫీస్ వద్ద మాత్రం మెరుగైన ఫలితం దక్కలేదు. అయితే తాజాగా ఈ సినిమా వందేళ్ల చరిత్ర ఉన్న ఆస్కార్ లైబ్రరీలో చోటు దక్కించుకుంది. ఈ విషయాన్ని 'ఎక్స్'లో షేర్ చేశారు మనోజ్ బాజ్‌పాయ్. ''నా చిత్రానికి ఇలాంటి గౌరవం దక్కడం సంతోషంగా ఉంది. ఇది యూనిట్ సమష్టి విజయం. మనం ఎంత చేయగలమో మనకే తెలుసు'' అని పేర్కొన్నారు మనోజ్. ఇక ఈ చిత్రకథ విషయానికి వస్తే.. తన కుమార్తె ప్రాణాలను కాపాడటం కోసం ఓ తండ్రి చేసే పోరాటం నేపథ్యంలో సాగే సర్వైవల్ డ్రామాగా 'జోరమ్' తెరకెక్కింది. 2016లో 'తాండవ్' షార్ట్ ఫిల్మ్, 2020 జూన్‌లో 'భోంస్లే' (ఇండియా రిలీజ్) చిత్రాల తర్వాత హీరో మనోజ్ బాజ్‌పాయ్, దర్శకుడు దేవాశిష్ మఖిజా కాంబినేషన్‌లో రూపొందిన మూడో చిత్రం 'జోరమ్'.


● ఆలియా భట్


● జాన్వీ కపూర్

ఆలియా అవుట్.. జాన్వీ ఇన్?

హిందీలో 'దుల్హనియా' ఫ్రాంచైజీలో వచ్చిన 'హంప్టీ శర్మా కీ దుల్హనియా', 'బద్రీనాథ్ కీ దుల్హనియా' చిత్రాల్లో వరుణ్ ధావన్, ఆలియా భట్ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రాలకు శశాంక్ కేతన్ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ ఫ్రాంచైజీలో మూడో భాగానికి కేతన్ ప్రయత్నాలు మొదలు పెట్టారని బాలీవుడ్ సమాచారం. వరుణ్ ధావన్, ఆలియా భట్‌లను కూడా సంప్రదించారట. అయితే వరుణ్ ధావన్ సుముఖంగానే ఉన్నా, ఇప్పటికే అంగీకరించిన చిత్రాల కారణంగా ఆలియా మాత్రం ఈ సినిమాలో నటించలేకపోతున్నారట. ఈ నేపథ్యంలో ఈ చాన్స్ జాన్వీ కపూర్‌కు వెళ్లిందట. ఈ సినిమాకు జాన్వీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ ఊపందుకున్నాయని టాక్. వేసవిలో షూటింగ్ ఆరంభించాలనుకుంటున్నారని సమాచారం.

ఐదు రోజులు గాల్లోనే ఉన్నాను

- తేజ సజ్జా



"ప్రతి యాక్టర్ కెరీర్‌లో ఓ బెంచ్ మార్క్ ఫిల్మ్ ఉంటుందంటుంటారు. నా కెరీర్‌లో 'హను-మాన్'ని నా బెంచ్ మార్క్ ఫిల్మ్‌గా ఫీలవుతున్నాను. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాను. క్లైమాక్స్‌లో ఓ సన్నివేశం కోసం రోప్ సాయంతో ఐదు రోజులు గాల్లోనే ఉన్నాను. రెండున్నరేళ్లు ఏ సినిమా ఒప్పుకోలేదు. యాక్టర్‌గా నా కెరీర్ పరంగా, నా వయసు పరంగా ఈ రెండున్నరేళ్ల కాలం చాలా కీలకమైనది. 'హను-మాన్' సక్సెస్ కావడం సంతోషంగా ఉంది" అని తేజ సజ్జా అన్నారు. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందిన సినిమా 'హను-మాన్'. కె. నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 12న విడుదలైంది. 'హను-మాన్'కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందని చెబుతూ, శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో తేజ సజ్జా పంచుకున్న విశేషాలు.

- తెలుగుతో పాటు హిందీ, కన్నడ వంటి భాషల్లో కూడా 'హను-మాన్' బాగా ఆడుతున్నందుకు సంతోషంగా ఉంది. గత ఏడాది నుంచి ఇప్పటివరకు ఏ తెలుగు సినిమాకీ రానంత స్పందన ఈ సినిమాకు హిందీలో వస్తోందని చెబుతున్నారు. మా సినిమాకు కాస్త సింపతీ వర్కౌట్ అయ్యిందని అనడం కరెక్ట్ కాదు. ఎందుకంటే మా సినిమా ట్రైలర్, టీజర్ చూసి హిందీ, కన్నడవారు మమ్మల్ని అడిగి సినిమా తీసుకున్నారు. ఏం జరిగినా అంతిమంగా సినిమానే మాట్లాడుతుంది. సినిమానే నిలబడుతుంది. నిర్మాత నిరంజన్‌రెడ్డి గారు, ప్రశాంత్‌వర్మ 'హను-మాన్' సినిమాను బాగా చేశారు.
- 'హను-మాన్' సినిమా సమయంలో నేను ఇతర సినిమాలు ఒప్పుకోకపోవడానికి కారణం ఆ సినిమాల ఇంపాక్ట్ 'హను-మాన్'పై పడకూడదని. ఈ సినిమా సక్సెస్ మా అందరిదీ. ఈ సినిమా యూనిట్ సభ్యులు వారి వారి డిపార్ట్‌మెంట్స్‌లోనే కాక, ఇతర క్రాఫ్ట్స్‌లో కూడా కలుగజేసుకుని బాధ్యతగా చేశారు. ఉదాహరణకు నా లుక్ లోని కొన్ని కాస్ట్యూమ్స్‌కు మా సినిమా ఆర్ట్ డైరెక్టర్ వర్క్ చేశారు. ఈ సినిమా విషయంలో మొదట్నుంచి ఏదో ఆధ్యాత్మిక శక్తి మమ్మల్ని ముందుకు నడిపిందని నా నమ్మకం. 'హను-మాన్' సినిమాను మేం చేయలేదు. 'హను-మాన్' సినిమా మా చేత చేయబడింది. ఈ సినిమాకు లాంగ్ రన్ ఉంటుందని మేం అనుకుంటున్నాం.
- 'హను-మాన్' సినిమాలోని హనుమంతుని విగ్రహం సినిమాకు ఆకర్షణగా నిలిచింది. గ్రాఫిక్స్ అలా చేయడానికి ఆరు నెలల సమయం పట్టింది. క్లైమాక్స్ చిత్రీకరణకు 60 రోజులకు పైగా సమయం పట్టింది. 'హను-మాన్' ప్రాజెక్ట్ గురించి చిరంజీవిగారికి తెలుసు. ఈ సినిమాలోని హనుమంతుని పాత్ర గురించి ఆయనకు తెలుసు. మా ఇంటెన్షన్ హనుమంతుని పాత్రలో చిరంజీవిగారు అనే. ఆ సంగతి అలా ఉంచితే చిరంజీవిగారు ఇంకా 'హను-మాన్' సినిమా చూడలేదు. అయితే రిలీజైన రోజున శుభాకాంక్షలు చెబుతూ మెసేజ్ పంపారు.